విలేకరులు కావలెను
కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం: 9700370499
సీనియర్ జర్నలిస్ట్. ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు

విజయ
# సారథి
తెలుగు దినపత్రిక
RNI / APTEL/2015/64956

టీవీ రిపోర్టర్లు కావలెను
A.P VISION TV
రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్న వారు వెంటనే సం॥ సెల్ నెం: 9700370499
యండి. పి.వెంకటేశ్వర్లు

చీఫ్ఎడిటర్ : పేరపోగు వెంకటేశ్వర్లు | మంగళవారం 23-09-2025 | సంపుటి : 11 | సంచిక : 224 | పేజీలు : 8 | వెల : రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.

# జీఎస్టీ సంస్కరణలు భవిష్యత్‌లో గేమ్ ఛేంజర్

**మేడిన్ ఇండియా మరింత బలోపేతం**
**స్వదేశీ వస్తువులనే వినియోగించాలి**
**జీఎస్టీ లాభాలపై కరపత్రాలతో ఇంటింటి ప్రచారం**
**అసెంబ్లీలో వెల్లడించిన సిఎం చంద్రబాబు నాయుడు**




అమరావతి,సెప్టెంబర్ 22: జీఎస్టీ సంస్కరణల తో మేడిన్ ఇండియా మరింత బలోపేతం అవుతోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. బలమైన, సమతుల్యమైన సమాజ నిర్మాణమే లక్ష్యమని ఉద్ఘాటించారు. జీఎస్టీ సంస్కరణలతో ఏపీ ప్రజలకు రూ.8వేల కోట్ల లాభం వస్తుందని తెలిపారు. స్వదేశీ, మేకిన్ ఇండియా ప్రచారం మరింత ఊపందుకోవాలని సూచించారు. సోమవారం జీఎస్టీ సంస్కరణలపై ఏపీ అసెంబ్లీలో సీఎం చంద్రబాబు మాట్లాడారు .గృహోపయోగ వస్తువుల వినియోగం బాగా పెరుగుతోందని చెప్పుకొచ్చారు. దేశీయ ఉత్పత్తులు కొనాలని.. దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని దిశానిర్దేశర చేశారు. దసరా నుంచి దీపావళి వరకు జీఎస్టీ ఉత్సవాలు నిర్వహిస్తామని తెలిపారు. నాలుగు వారాల్లో జీఎస్టీపై 65 సమావేశాలు ఏపీలో నిర్వహిస్తామని వెల్లడించారు. జీఎస్టీ సంస్కరణలు భవిష్యత్‌లో గేమ్ ఛేంజర్ అని ఉద్ఘాటించారు. జీఎస్టీ సంస్కరణలతో ప్రజల జీవితాల్లో అనేక మార్పులు వస్తాయని చెప్పుకొచ్చారు. స్వర్ణాంధ్ర దిశగా ముందుకెళ్లేందుకు జీఎస్టీ సంస్కరణలు దోహదం చేస్తాయని పేర్కొన్నారు. జీఎస్టీపై ఓ యాక్షన్ ప్లాన్ రూపొందిస్తాం. సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ అని ప్రధానమంత్రి నరేంద్ మోదీ చెప్పారు. జీఎస్టీ ఫలితాలు పేదలకు అన్నివర్గాల స్టేక్ హోల్డర్‌లకు చేర్చాలి. దీనికి 30 రోజులు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నాం. దీని అమలుకు ఒక కమిటీ- వేశాం. హెచ్ఆర్డీ మంత్రి లోకేష్ , ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, హోమంత్రి వంగలపూడి అనిత, టూరిజం మంత్రి కందుల దుర్గేష్‌లతో ఈ కమిటీ- వేశాం. జీఎస్టీ సంస్కరణలు భారత ఆర్థిక వ్యవస్థలో కొత్త దశకు నాంది పలుకుతున్నాయని ప్రధాని మోదీ అన్నారు. ఏపీకి సంబంధించి ప్రగతిశీల విధానాల ద్వారా పేదల, మధ్యతరగతి జీవితాలను మార్చాలి. దీనికి సూపర్ జీఎస్టీ, సూపర్ సిక్స్, పీ4లు ఏపీని స్వర్ణాంధ్ర వైపు నడిపిస్తాయి. ప్రతి ఒక్కరికి, ప్రతి ఇంటికి బెనిఫిట్ వస్తుంది. మన రాష్ట్రానికి రూ.8వేల కోట్ల లబ్ధి ఉంటుంది. చిన్న వ్యాపారులకు ప్రయోజనం కలుగుతుంది. ఎంఎస్ఎంఈలకు ఊపు వస్తుంది. మేక్ ఇన్ ఇండియాకు దోహదం చేస్తుంది. మన బ్రాండ్‌లు అంతర్జాతీయ బ్రాండ్‌లు అవుతాయి. సెల్ఫ్ రిలయంట్ ఎకానమీకి ఇది దోహదం చేస్తుంది. భారతీయ ఉత్పత్తులను కొంటే అది కేవలం ఒక లావాదేవి మాత్రమే కాదు అది మన సమాజ అభివృద్ధికి హమీ'అని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు.. ఇంటింటికీ జీఎస్టీ కరపత్రాలు తీసుకెళ్లి అగ్రికల్చర్, ఇతర అంశాల్లో ఎలా లబ్ధి కలుగుతుందో వివరిస్తాం. జీఎస్టీ సవరణలతో డిజిటల్ ఇండియా, డిజిటల్ ఆంధ్రప్రదేశ్ సాధ్యం. చాలా వరకూ 15వేల గ్రామ సచివాలయాల్లో మీటింగ్‌లు పెట్టి అందరిని ఇన్వాల్వ్ చేస్తాం. 10వేల రైతు సేవా కేంద్రాల్లో కార్యక్రమాలు నిర్వహిస్తాం. అక్టోబర్ 7, 8 తేదీల్లో విద్యాసంస్థల్లో జీఎస్టీ గురించి వివరిస్తాం. అక్టోబర్ 9న విలేజ్ హెల్త్ సెంటర్‌లు, వెల్ నెస్ సెంటర్‌లలో కార్యక్రమం నిర్వహిస్తాం. బిల్డింగ్ వర్కర్‌లు, అక్టోబర్ 11న 850 సెంటర్లలో కార్యక్రమం నిర్వహిస్తాం. అక్టోబర్ 16న ట్రాన్స్‌పోర్టు లాజిస్టిక్స్ , 200 ప్రాంతాల్లో సమావేశాలు నిర్వహిస్తాం. లాస్ట్ వన్ వీక్‌లో షాపింగ్ అండ్ కల్చరల్ ప్రోగ్రాంలు నిర్వహిస్తాం. విలేజ్ సెక్ర-టె-రియట్, రైతు సేవాకేంద్రాల్లో ఎక్కడికక్కడ ఒక్కోక్కరిని ఏర్పాటు-చేసి ప్రజల్లోకి తీసుకెళ్తాం. మీడియా, హోర్డింగ్స్ , ఇంటర్వ్యూలు ఇవ్వడం, పాడ్ కాస్ట్‌లు ఇంటర్వ్యూలు, సెలబ్రెటీ-లతో మాట్లాడించి అన్ని చేస్తాం. ఎమ్మెల్యేలు ఇచ్చే అంశాలను కూడా మంత్రి వర్గ ఉపసంఘం ఇక్లూడ్ చేస్తుంది. శాండ్ ఆర్ట్ ఇన్ ఏపీ బీచెస్ నిర్వహిస్తాం. ఈ సంవత్సరం బ్రహ్మాండంగా ఆనందంగా పండుగలను ప్రజలు చేసుకోవాలని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# సాంకేతికతతో ప్రజల జీవితాల్లో విప్లవాత్మక మార్పులు: సీఎం చంద్రబాబు



విశాఖపట్నం, సెప్టెంబరు 22: పాలనలో డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ అత్యంత ముఖ్యమైన అంశమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. సాంకేతికతతోనే ప్రజలకు పాలనను మరింత చేరువ చేసే అవకాశం ఉంటుందని ఉద్ఘాటించారు. కేంద్ర ఐటీ సమాచార మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించనున్న జాతీయ ఈ-గవర్ననెన్స్ సభకు సీఎం చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సివిల్ సర్వీసెస్ -డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ థీమ్‌తో జరుగుతున్న 28వ జాతీయ ఈ - గవర్ననెన్స్ సదస్సులో ప్రసంగించారు ముఖ్యమంత్రి చంద్రబాబు.

**మరింత సమర్థంగా పౌర సేవలు..** ప్రభుత్వ శాఖల ద్వారా అందే పౌర సేవలను మరింత సమర్థంగా నిర్వహించేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ లాంటి సాంకేతికత కీలకమని చెప్పుకొచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఐటీ, ఈ -గవర్ననెన్స్ అంశాలతో పాలనలో మార్పులు వచ్చాయని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. కమ్యూనికేషన్ సంస్కరణల ద్వారా ప్రజా జీవనంలోనూ విప్లవాత్మక మార్పులు చోటు చేసుకున్నాయని తెలిపారు. సాంకేతికతను అందిపుచ్చుకుని గతంలోనే ఉమ్మడి ఏపీలో ఈ-సేవ, మీ-సేవ ద్వారా ప్రభుత్వ శాఖలు అందించే పౌర సేవలను ప్రజల దగ్గరకు తీసుకెళ్లామని పేర్కొన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు.

# బంగాళాఖాతంలో అల్పపీడనం, ఏపీలో వర్షాలు




విశాఖపట్నం, సెప్టెంబర్ 22 : ఈశాన్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. దీని పైన ఒక ఉపరితల ఆవర్తనం కూడా కొనసాగుతోంది. ఫలితంగా ఏపీలోని పలు ప్రాంతాల్లో రాబోయే రెండు రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. దీనికి తోడు ఈనెల 25న తూర్పు-మధ్య, దానికి అనుకుని ఉన్న ఉత్తర బంగాళాఖాతం మీదుగా మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఇది క్రమంగా బలపడి వాయుగుండంగా కూడా మారే అవకాశం కూడా ఉందని పేర్కొంది.ఇది 27 తేదీన దక్షిణ ఒడిశా-ఉత్తర కోస్తా జిల్లాల మధ్య తీరం దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు. ప్రస్తుతం ఉపరితల ఆవర్తనాల ప్రభావం వలన ఆంధ్రప్రదేశ్ లోని పలు చోట్ల వర్షాలు కురుస్తున్నాయి. ఒకటి రెండు చోట్ల భారీ వర్షాలు కూడా పడే అవకాశం ఉందని కూడా అధికారులు చెబుతున్నారు.

# ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి

**స్కూళ్లలో నో అడ్మిషన్ బోర్డులు రావాలి**
**శాసనసభలో మంత్రి లోకేశ్ వెల్లడి**

అమరావతి,సెప్టెంబర్22: ప్రభుత్వ పాఠశాలలకు ఆదరణ పెరగాలని, ప్రజలు తమ పిల్లలను ప్రబు÷-తవ బడుల్లోనే చేర్చాలని కోరుకుంటున్నట్లు మంత్రి నారా లోకేశ్ అన్నారు. అన్ని ప్రభుత్వ బడుల్లో సీట్లు నిండి 'నో అడ్మిషన్' బోర్డులు పెట్టాలనేదే నా లక్ష్యం అని మంత్రి లోకేష్ అన్నారు. ప్రాథమిక పాఠశాలలను ప్రాథమికోన్నత పాఠశాలల్లో విలీనం అంశంపై సోమవారం శాసనసభలో ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు. 'మన బడి-మన భవిష్యత్తు' కార్యక్రమం కింద విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఉపాధ్యాయుల నియామకం, గదుల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. యువగళం పాదయాత్ర



సందర్భంగా ఉపాధ్యాయులు పలు సమస్యలను తన దృష్టికి తీసుకొచ్చారని అన్నారు. ఒక తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండాలనేది తమ లక్ష్యం అని చెప్పారు. పాఠశాల భవనాల నిర్మాణం కోసం దాతల సహకారం కోరుతున్నామన్నారు. భవనాలపై దాతల పేర్లు ఉండేలా చూస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మంచి ఫలితాలు రావాలనేది తమ ఉద్దేశం అని అన్నారు. అన్ని ప్రభుత్వ బడుల్లో సీట్లు- నిండి 'నో అడ్మిషన్' బోర్డులు పెట్టాలనేదే తన లక్ష్యం అని స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు వంద బడుల్లో అలాంటి పరిస్థితి ఉంది అని మంత్రి లోకేష్ వివరించారు.

# మూడు విడతల్లో బిహార్ అసెంబ్లీ ఎన్నికలు

పాట్నా: బిహార్ అసెంబ్లీ ఎన్నికలను మూడు విడతల్లో నిర్వహించే ఆలోచనలో ఎన్నికల కమిషన్ ఉన్నట్టు సమాచారం. ఈనెల 28న ఛట్‌పూజ ముగిసిన అనంతరం ఎన్నికలు నిర్వహించనుందని, నవంబర్ 5 నుంచి 15వ తేదీ వరకూ మూడు విడతల్లో ఎన్నికలు జరుగవచ్చని కథనాలు వెలువడుతున్నాయి.బిహార్ ప్రస్తుత అసెంబ్లీ గడువు నవంబర్ 22వ తేదీతో ముగియనుంది. దీంతో ఈ గడువుకు ముందే ఎన్నికల



ప్రక్రియ ఈసీ పూర్తి చేయాల్సి ఉంది. ఎన్నికల సన్నాహకాలు, తుది ఓటర్ల జాబితాపై సమీక్ష కోసం ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ వచ్చే వారంలో బిహార్‌లో పర్యటించనున్నారు. సెప్టెంబర్ 30న ఓటర్ల తుది జాబితాను ఈసీ ప్రచురించనుంది.కాగా, ఎన్నికల కమిషన్ ఇటీవలే పూర్తి చేసిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియపై బిహార్‌లో రాజకీయ వేడి రగిలింది. ఓటర్లను ఈసీ తొలగించింది. నిజమైన ఓటర్లను తొలగించేందుకే ఈసీ ఈ చర్య చేపట్టిందని విపక్ష 'ఇండియా' కూటమి తీవ్ర విమర్శలు గుప్పిస్తోంది. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 30న ప్రచురితమయ్యే తుది ఓటర్ల జాబితాలో ఎలాంటి అక్రమాలు జరిగినట్టు గుర్తించినా మొత్తం ప్రక్రియనే రద్దు చేస్తామని సుప్రీంకోర్టు గత వారంలో హెచ్చరించింది.

# కాలుష్యకారక పరిశ్రమలపై దృష్టి పెట్టాల్సిందే

**పారిశ్రామివేత్తలు పారిపోయేలా ఉండరాదు**
**పిసిబిని అడ్డం పెట్టుకుని వ్యక్తిగత ప్రయోజనాలు**
**అధికారులను అప్రమత్తం చేసిన డిప్యూటి సిఎం పవన్**

అమరావతి,సెప్టెంబర్22: పీసీబీని అడ్డుపెట్టుకొని వ్యక్తిగత ప్రయోజనాలు పొందాలని భావించే వారి విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలని డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ సూచించారు. పెట్టుబడులను ప్రోత్సహిస్తూనే.. కాలుష్యాన్ని నియంత్రించేలా ముందుకు వెళ్లాలని స్పష్టం చేశారు. కానీ, పారిశ్రామికవేత్తలు పారిపోయే పరిస్థితి తీసుకురాకూడదని తెలిపారు. అటవీ, పర్యావరణశాఖ ముఖ్య కార్యదర్శితో అసెంబ్లీలోని తన ఛాంబర్‌లో పవన్ సమావేశమయ్యారు. తెదేపా ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు చేసిన ఆరోపణలపై మరోసారి సమీక్షించారు. గత ప్రభుత్వంలో అలాంటి తప్పిదాలు చోటు- చేసుకున్నాయని గుర్తు చేశారు. ఎల్జీ పాలిమర్స్ లాంటి సంస్థలలో చోటు- చేసుకున్న ప్రమాదాల్లో ప్రజలు ప్రాణాలు కోల్పోయారన్నారు. విశాఖ ప్రాంతంలో ఫార్మా సంస్థలు ఉన్నాయని, వాటిలో కాలుష్య నియంత్రణ నిబంధనల అమలుపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. నిబంధనల అమలులో అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వం పాలన ప్రారంభించిన తొలి రోజుల్లోనే పీసీబీపై సమీక్షించి దిశానిర్దేశర చేశామని వ్యాఖ్యానించారు. భావితరాలకు సాధ్యమైనంత స్వచ్ఛమైన



గాలి, నీరు అందించడమే కాలుష్య నియంత్రణ మండలిని బలోపేతం చేయాలన్నారు. కాలుష్య నియంత్రణ మండలి సిబ్బంది విధులపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని ఆదేశించారు. పీసీబీని అడ్డుపెట్టు-కొని వ్యక్తిగత ప్రయోజనాలను పొందాలని భావించేవారి విషయంలో జాగరూకతతో వ్యవహరించాలని దిశానిర్దేశర చేశారు. ఏపీలో పెట్టుబడులను ప్రోత్సహిస్తూనే... కాలుష్యాన్ని నియంత్రించేలా ముందుకు వెళ్లాలని మార్గనిర్దేశర చేశారు

# మహారాష్ట్ర, యూపిలను మించాలి

**ఆదాయం వచ్చే పంటలకు ప్రోత్సాహం**
**25 లక్షల హెక్టార్లకు హార్టికల్చర్ పెంపు**
**వ్యవసాయరంగపై చర్చలోసిఎం చంద్రబాబు**
**వ్యవసాయాన్ని జగన్ నిర్లక్ష్యం చేశారన్న అచ్చన్నాయుడు**

అమరావతి,సెప్టెంబర్ 22:ఆదాయం వచ్చే పంటలు వేసేలా రైతులను ప్రోత్సహిస్తున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. అరటి, మిరప, మామిడి, పూలు, టమాటో, బత్తాయి, ఆయిల్‌పామ్, మిరియాలు, నిమ్మ సాగును ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు. వచ్చే ఐదేళ్లలో హార్టీ కల్చర్‌ను 25 లక్షల హెక్టార్లకు పెంచేలా చర్యలు చేపట్టామని చెప్పారు. మరో పదేళ్లలో మహారాష్ట్ర, యూపీని అధిగ మించి.. ఏపీ నెంబర్‌వన్ కావాలని ఆకాక్షించారు. వ్యవసాయ రంగంపై సిఎం చంద్రబాబు అసెంబ్లీలో మాటాడారు. రాష్ట్రంలో 18 లక్షల ఎకరాల్లో ఉద్యాన పంటలు సాగు చేస్తున్నారని సీఎం చెప్పుకొచ్చారు. ఏపీ అసెంబ్లీలో జీఎస్టీ సంస్కరణలపై మాట్లాడిన అనంతరం వ్యవసాయంపై సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా మాట్లాడారు. రాష్ట్రానికి 41 శాతం ఆదాయం సేవారంగం నుంచి వస్తుంది. ఆదాయం వచ్చే పంటలు వేసేలా రైతులను ప్రోత్సహిస్తున్నాం. పశుసంపదపై 19 లక్షల కుటుంబాలు ఆధారపడ్డాయి. పాలు, మాంసం, గుడ్ల ఉత్పత్తి మరింత పెరగాలి. స్వయం సహాయక సంఘాల మహిళల ఆదాయం పెంచుతున్నాం. 157 గోకులాలు వస్తున్నాయి, పశువులకు హాస్టళ్లు తెస్తున్నాం. గోకులాలకు గడ్డి కూడా సరఫరా చేస్తాం. రాష్ట్రంలో 18 లక్షల ఎకరాల్లో ఉద్యాన పంటలు సాగు చేస్తున్నారు. రాయలసీమలో హార్టీకల్చర్, మైక్రో ఇరిగేషన్ రావాలనేది నా ఆకాంక్ష. హార్టీకల్చర్‌లో 21 శాతం వృద్ధి రేటు- సాధించాం. హార్టీకల్చర్ అభివృద్ధి పై మా ప్రభుత్వ చిత్తశుద్ధికి ఇదే నిదర్శనం. అరటి, మిరప, మామిడి, పూలు, టమాటో, బత్తాయి, ఆయిల్‌పామ్, మిరియాలు, నిమ్మ సాగును ప్రోత్సహిస్తున్నాం.

వచ్చే ఐదేళ్లలో హార్టీకల్చర్‌ను 25 లక్షల హెక్టార్లకు పెంచేలా చర్యలు తీసుకున్నాం. మరో పదేళ్లలో మహారాష్ట్ర, యూపీని అధిగమించి మనం నెంబర్‌వన్ కావాలి' అని సీఎం అన్నారు. అసెంబ్లీలో వ్యవసాయ రంగంపై స్వల్పకాలిక చర్చ జరిగింది. సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సమాధానం ఇచ్చారు. ఏపీలో ఎరువులు, యూరియా సమస్యలను అధిగమించామని తెలిపారు. యూరియాపై రైతులకు ఎలాంటి ఆందోళన అవసరం లేదని చెప్పుకొచ్చారు.

# సంపాదకీయం

మంగళవారం 23-09-2025

## గేమ్ ఛేంజర్ గా జీఎస్టీ సంస్కరణ

పెద్ద నోట్ల రద్దు, కరోనా పీడ దినాలు.. ఇలా అనేక సందర్భాలలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. ఆయన అలా ప్రసంగించిన ప్రతి సందర్భంలోనూ సంచలన విషయాలను పంచుకున్నారు. ఆ విషయాలన్నీ జాతిని జాగృతం చేసే దిశగా నడిచాయి. విప్లవాత్మక మార్పులకు నాంది పలికాయి. తాజాగా నరేంద్ర మోడీ జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. ఈసారి కూడా సంచలన విషయాలను పంచుకున్నారు.అమెరికా హెచ్ వన్ బీ వీసాల మీద తీసుకున్న నిర్ణయం.. ఓట్ చోరీ.. నేపాల్ దేశంలో ఆందోళనలు.. ఇన్ని పరిణామల మధ్య నరేంద్ర మోడీ ఏదో ఒక కీలక విషయాన్ని వెల్లడిస్తారని.. సంచలన విషయాలను ప్రకటిస్తారని ప్రచారం జరిగింది. దానికి తగ్గట్టుగానే నరేంద్ర మోడీ వ్యాఖ్యానించారు. సంచలన విషయాలను వెల్లడించారు.. ఇటీవల కాలంలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ భారతదేశంలో కూడా నేపాల్ మాదిరిగానే జెడ్ జనరేషన్ ఉద్యమం వస్తుందని వ్యాఖ్యానించారు . ప్రజలు ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని.. ఏ క్షణమైనా సరే మనదేశంలో పెను ప్రకంపనలు చోటు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ మాటలు ఏ రాజకీయ నాయకుడు అన్నా పెద్దగా పట్టింపు ఉండేది కాదు. రాహుల్ గాంధీ ఈమాటలు అనడంతో సాధారణంగానే చర్చ మొదలైంది. దీనిపై బీజేపీ కూడా ఘాటుగానే స్పందించినప్పటికీ.. మోడీ మాత్రం ఒక్క మాట కూడా మాట్లాడలేదు. దేశంలో నవరాత్రి ఉత్సవాలు మొదలవుతున్నాయి. దాంతోపాటు జీఎస్టీ బచత్ ఉత్సవం కూడా మొదలవుతుంది. ఐదు శాతం, 18% జీఎస్టి స్లాబులు మాత్రమే అమల్లోకి వస్తాయి. దీంతో ప్రతి ఇంట్లో సంతోషం వెల్లి విరుస్తుంది. ఈ సంస్కరణ భారతదేశ అభివృద్ధిని పరుగులు పెట్టిస్తుంది. ఆత్మనిర్బర్ దిశగా ఇది కీలకమైన ముందడుగు. గతంలో ప్రతి చోట రకరకాల పన్నులు విధించేవారు. ప్రజలను ఇబ్బందులు పెట్టేవారు. ప్రజలను గందరగోళం నుంచి బయటపడడానికి జీఎస్టీ అమల్లోకి వచ్చింది. వన్ నేషన్ వన్ టాక్స్ స్వప్నం సాకారం అయింది. సరికొత్త చరిత్ర సృష్టించేందుకు ఈ సంస్కరణలు తోడ్పడతాయి. ఫలితంగా పెట్టుబడుల ప్రవాహం పెరుగుతుందని నెక్స్ట్ జెన్ జీఎస్టీ ఉత్సవం ప్రారంభమవుతుందని" నరేంద్ర మోడీ పేర్కొన్నారు. ఇటీవల కాలంలో రాహుల్ గాంధీ సమయం దొరికిన ప్రతి సందర్భంలోనూ జనరేషన్ జెడ్ తరాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తున్నారు. వారిలో నేపాల్ తరహాలో ఉద్రేకాలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారు. ప్రధాని మాత్రం అలాంటివి చేయకుండా ఈ జనరేషన్ కు జీఎస్టీ మార్పుల వల్ల లాభం జరుగుతుందని పేర్కొన్నారు. యువత వల్లే దేశం ఈ స్థాయిలో ఉందని.. వారి కోసం ఏమైనా చేస్తామని ప్రకటించారు. తద్వారా రాహుల్ గాంధీ ఆశలపై నీళ్లు చల్లారు నరేంద్ర మోడీ.జీఎస్టీ స్వరూపంలో కేంద్రం కీలక మార్పులు తీసుకొచ్చింది. ఇకపై స్టాండర్డ్ , మెరిట్ పేరుతో జీఎస్టీలో రెండే శ్లాబులు ఉంటాయి. వాటిలో ఒకటి 5% కాగా రెండోది 18%.గుట్కా, పొగాకు, పొగాకు ఉత్పత్తులు, సిగరెట్లపై మినహా మిగిలిన ఉత్పత్తులపై పన్ను మార్పులు అమల్లోకి వచ్చాయి. తలనూనెలు, కార్న్‌ఫ్లేక్స్, టీవీలు, వ్యక్తిగత ఆరోగ్య ఉత్పతులు వంటివాటిపై పన్ను తగ్గనుంది. రోటీ, పరోటాలపై జీఎస్టీ సున్నా. ప్రాణాధార ఔషధాలపై ఎటువంటి పన్ను లేదు. ఖరీదైన కార్లు, పొగాకు ఉత్పత్తులు-సిగరెట్లపై ప్రత్యేకంగా 40 శాతం స్లాబును ప్రతిపాదించారు. దాదాపుగా వ్యక్తిగత వస్తువులన్నింటికీ పన్ను తగ్గించడం ద్వారా దేశీయ వినిమయాన్ని పెంచి.. అమెరికా సుంకాల భారం నుంచి కొంత ఉపశమనం పొందాలని ప్రభుత్వం భావిస్తోంది. దేశీయ వాణిజ్యాన్ని పరుగు పెట్టించేందుకు, వినియోగాన్ని గణనీయంగా ప్రోత్సహించే దిశగా నిర్ణయాలు తీసుకున్న జీఎస్టీ మండలి.. పండగ సీజన్‌ను మరింత ఉత్సాహభరితంగా మార్చింది. వ్యక్తిగత, ఆరోగ్య బీమా పథకాలపై జీఎస్టీ రద్దు చేయడం.. కోట్ల మందికి బీమాను చేరువ చేసేందుకు ఉపయోగపడనుంది. అన్ని నిర్ణయాలనూ ఏకాభిప్రాయంతో తీసుకున్నామని, ఏ ఒక్క రాష్ట్రం వీటిని వ్యతిరేకించలేదని నిర్మలా సీతారామన్ తెలిపారు.సామాన్య ప్రజల జీవితాలను మెరుగుపరచడం, ఆర్థిక రంగాన్ని బలోపేతం చేయడం లక్ష్యంగా జీఎస్టీ రేట్ల హేతుబద్ధీకరణపై స్థూలంగా ఒక ప్రతిపాదనను కేంద్రం రూపొందించింది. దీనిపై జీఎస్టీ మండలి ఉమ్మడిగా నిర్ణయం తీసుకుంది. జీఎస్టీ రేట్లలో కొత్త మార్పులతో చిరు వ్యాపారులు, రైతులు, మధ్యతరగతి, మహిళలు, యువతకు మేలు జరుగుతుందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ప్రధానంగా ఇన్సూరెన్స్ రంగానికి జీఎస్టీ నుంచి మినహాయింపు ఇచ్చారు. అన్ని రకాల హెల్త్, లైఫ్, టర్మ్ ఇన్సూరెన్స్ పాలసీలపై జీఎస్టీ నుంచి మినహాయింపు ఇచ్చారు. ఈ క్రమంలో ఇన్సూరెన్స్ ప్రీమియం తగ్గుతుంది బీమా రంగ నిపుణులు అంచనా వేస్తున్నారు. అయితే ఈ తగ్గింపు పూర్తిస్థాయిలో అమలు కాకపోవచ్చనే అంచనాలూ లేకపోలేదు. రాష్ట్రాల ఆదాయాన్ని 14 శాతం పెంచి, రక్షించాలని జీఎస్టీ విధానాన్ని రూపొందించగా.. గత అయిదేళ్లలో రాష్ట్రాలు రూ.63,265 కోట్లు అదనంగా పొందాయని తెలిపింది. జీఎస్టీ ఆదాయం పెంచుకోవడం ద్వారా ప్రతి రూ.100 జీఎస్టీలో రాష్ట్రాలకు దాదాపు రూ.70.5 వస్తున్నట్లు వివరించింది. జీఎస్టీ ప్రవేశ పెట్టినప్పుడు రాష్ట్రాలకు అయిదేళ్ల వ్యవధిలో 14 శాతం వార్షిక ఆదాయ పెరుగుదలకు హామీ ఇచ్చారు. విలాస వస్తువులు, హానికర ఉత్పత్తులపై సెస్ వసూలు చేసి, ఆదాయ లోటును భర్తీ చేస్తామనీ పేర్కొన్నారు. కానీ, కరోనా మహమ్మారి కారణంగా ఆదాయలోటు పెరిగింది. కేంద్రం రూ.2.69 లక్షల కోట్ల రుణాలు తీసుకుని,ఆ మొత్తాన్నిరాష్ట్రాలకు అందించింది. మొత్తంగా రాష్ట్రాలు రూ.9.14 లక్షల కోట్ల పరిహారం పొందాయి. ఇది హామీ ఇచ్చిన మొత్తంతో పోలిస్తే రూ.63,265 కోట్లు అధికమని ఎస్బీఐ రీసెర్చ్ పేర్కొంది.2025-26 ఆర్థిక సంవత్సరంలోనూ రాష్ట్రాలు జీఎస్టీ పేరంగా నికర ఆదాయంతోనే ఉంటాయని ఎస్బీఐ రీసెర్చ్ అంచనా వేసింది.

# పాపం..మాజీ డీఎస్పీ నళిని

హైదరాబాద్ సెప్టెంబర్ 22, తెలంగాణ ఉధ్యమంలో కీలక పాత్ర పోషించిన డీఎస్పీ నళిని గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే. స్వరాష్ట్రం కసం తన ఉద్యోగాన్ని సైతం వదులుకుంది. ఉద్యమంలో పాల్గొన్నందుకు నాటి ప్రభుత్వం సస్పెన్షన్ వేటు వేసింది. తాజాగా నళిని ఆరోగ్యానికి సంబంధించిన విషయం అందరినీ షాక్ కు గురిచేసింది. చావు బతుకుల మధ్య నళిని కొట్టుమిట్టాడుతోంది. ఈ క్రమంలో తన అనారోగ్యంపై ఫేస్ బుక్ లో పోస్ట్ చేసింది. తెలుగు రాష్ట్ర ప్రజలకు డీఎస్పీ నళిని బహిరంగ లేఖ ( వీలునామా/ మరణ వాంగ్మూలం)రాసింది.ఒక అధికారిణిగా, ఉద్యమకారిణిగా, రాజకీయవేత్తగా, ఆయుర్వేద ఆరోగ్య సేవిక గా, ఆధ్యాత్మిక వేత్తగా సాగిన నా జీవితం ముగియబోతోంది. నాఆరోగ్య పరిస్థితి నెల రోజులుగా సీరియస్ గా ఉంది.ప్రస్తుతం క్రిటికల్ పొజిషన్ లో ఉన్నాను. మూడు(3)రోజుల నుండి నిద్ర లేదు. రాత్రంతా మహా మృత్యుంజయ మంత్రాన్ని జపిస్తూ గడుపుతున్నాను. ఎనిమిది (8)ఏండ్ల క్రితం సోకిన రుమాటైడ్ ఆర్థ్రటీస్ అనే విలక్షణ కీళ్ల జబ్బు(= ఃశ్రీనీనీట ఇఃజీనిఇఃవతీ+ ఃనీనివ అజీనిఇఃవతీ) రెండు నెలలుగా టైపాయిడ్ , డెంగ్యూ, చికెన్ గున్యా వైరస్ల వల్ల తీవ్ర స్థాయికి చేరింది. కనకణం పేలిపోతున్నట్లు, ఏ కీలుకా కీలు విరిచేసినట్లు నొప్పి. తట్టుకోలేక పోతున్నాను.2018 లో ఈ జబ్బు ప్రారంభం అయినప్పుడు ఇలాంటి స్థితి యే ఏర్పడ్డపుడు,మొండి పట్టుదలతో ఏదో సాధించాలనే తపనతో హరిద్వార్ వెళ్ళి రాందేవ్ బాబా పంచకర్మ సెంటర్ లో నెలల తరబడి ఉంటూ నన్ను నేను బాగుచేసుకున్నాను. కానీ ఇప్పుడు నాకు అంత దూరం పోయేంత ఓపిక లేదు. నిరామయంలో చేరేంత డబ్బు లేదు. 25 ఏండ్ల క్రితమే నా శరీరం నాన్ స్టెరాయిడల్యాంటీ ఇన్ఫ్లమేటరీ డ్రగ్స్ కు సెన్సిటివ్ గా మారిపోయింది. నేను ఫార్మసిస్టు ను కూడా. కాబట్టి అలోపతి మందులకు ఎన్ని సైడ్ ఎఫెక్ట్స్ ఉంటాయో నాకు బాగా తెలుసు. కనుక 30 లోపు ఉండాల్సిన ఖీం ఫ్యాక్టర్ అత్యధికంగా 900 కు చేరినా స్టెరాయిడ్స్ వాడకుండా ఆయుర్వేదమే వాడుతూ, యోగ,ధ్యానం, వేదాధ్యయనం, యజ్ఞముల ద్వారా మామూలు మనిషిగా మీ అందరి ముందు కనిపించాను. కానీ గత కొన్ని నెలలుగా మళ్ళీ నాలో స్ట్రెస్ పెరుగుతూ వస్తుంది. దాని ప్రభావమే రకరకాల ఆరోగ్య రుగ్మతలు చుట్టుముట్టాయి. ఇంగ్లీష్ మందులను వాడక తప్పని పరిస్థితి.వాటి సైడ్ ఎఫెక్ట్స్ నా పరిస్థితిని ప్రమాద స్థాయి కి చేర్చాయి.నా గతమంతా వ్యధ భరితం. తెలంగాణ ఉద్యమ పోరాటం వల్ల నా నిలువెల్లా గాయాలే అయ్యాయి. రాజీనామా ద్వారా నాటి ప్రభుత్వం పన్నిన పద్మవ్యూహం లోంచి బయట పడితే, డిపార్ట్మెంట్ నా వెన్నులో సస్పెన్షన్ అనే బల్లాన్ని కసితీరా దింపింది. సహాయం చేసేవాడు కనిపించక, నొప్పిని భరిస్తూనే 12 ఏళ్ల అజ్ఞాతవాసాన్ని అనుభవించాను. మహర్షి దయానందుని దయవల్ల ఒక చక్కని ఆధ్యాత్మిక మార్గాన్ని కనుగొని, అందులో విశేషమైన కృషి చేస్తూ, యజ్ఞ బ్రహ్మగా వివైపిఎస్ ( వేద యజ్ఞ పరిరక్షణ సమితి)సంస్థాపకురాలుగా ఎదిగి, హిందీ అభిమానులను కూడా సంపాదించుకొని,నా దారిని రహదారిగా పూల బాటగా మలచుకున్నాను. నళిని మళ్ళీ వికసించింది.ఇలాంటి తరుణంలో నేటి అఓ అధికారంలోకి రాగానే నా ఫైల్ ను ఎందుకో తెరిచారు. నాకేదో సహాయం చేస్తానని ప్రకటన చేశారు. వారిని కలిసి నా మనసులో మాట చెప్పాను. సస్పెన్షన్ పై విచారణ చేయించి ఇన్నేండ్లు ఇవ్వకుండా ఎగ్గొట్టిన సబ్సిస్టెన్స్ అల్లోవెన్స్ లెక్కకట్టి( సుమారు 2 కోట్లు) ఇవ్వండి అని అడుగుతూ 16 పేజీల స్వీయ లిఖిత రిపోర్ట్ ను ఇచ్చాను. వీలైతే వేద విద్యా కేంద్ర స్థాపనకు గ్రాంట్ కూడా ఇమ్మని అడిగాను.( రెండోది వారి పార్టీ పాలసీ కి విరుద్ధం. నేను హిందూ కాకపోయి ఉంటే వెంటనే గ్రాంట్ శాంక్షన్ అయి ఉండేది). 6 నెలల తర్వాత నా పిటిషన్ పొజిషన్ కనుక్కుంటే చెత్త బుట్ట పాలైంది అని తెలిసింది. నా ఆఫీస్ కాపీ ని మళ్ళీ స్కాన్ చేసి పంపాను. దానిపై ఇప్పటి వరకు స్పందన లేదు.మీడియా మిత్రులకు విజ్ఞప్తి. నేను చస్తే ఎవరూ సస్పెండెడ్ ఆఫీసర్ అని రాయకండి.రిజైన్డ్ ఆఫీసర్,కవయిత్రి ,యజ్ఞ బ్రహ్మ అని నన్ను సంభోదించండి. నా శరీరానికి జరగాల్సిన అంతిమ సంస్కారం వైదికంగా జరగాలి . బ్రతుకుండగా నన్ను తెలంగాణ పోరాట విషయంలో ఏ నాయకుడు సన్మానించలేదు. నేను చనిపోయాక అంటే పోస్టుమస్ అవార్డులు, రివార్డులు ఇవ్వడానికి బయలుదేరే రాష్ట్ర నాయకులకు ఒక వినతి.బ్రతుకుండగా నన్ను పట్టించుకొని

మీరు రాజకీయ లబ్ధి కోసం నా పేరును వాడుకోవద్దు.ఒకవేళ నా ఈ ప్రస్తుత దయనీయ స్థితి మీలో ఎవరో ఒకరి ద్వారా కేంద్ర ప్రభుత్వ దృష్టికి చేరితే ,నాకు సరైన , ఖరీదైన వైద్యం అందితే నేను ప్రాణాపాయ స్థితి నుండి బయట పడతాను. లేదంటే . ..ఇంకా 3,4 పుస్తకాలు రచించాలని ,100 వీఐపీ యజ్ఞాలు పూర్తి చేయాలని, ఆధ్యాత్మిక కేంద్రం స్థాపించి విద్యార్థులకు శిబిరాలు నిర్వహించి సనాతన ధర్మాన్ని బోధించి వారిని ధర్మ పరిరక్షకులుగా తీర్చిదిద్దాలని, మోక్ష సాధన తీవ్రతరం చేయాలని ? ఇలాంటి నా కోరికలు ఈ జన్మలో తీరేలా లేవు. నా పేరు పై ఉన్న ఒక్కగానొక్క ఇంటి స్థలం వివైపిఎస్ కు చెందుతుంది. బ్రతుకుండగా దేశ ప్రధాని ని కలవలేక పోయాను. వారు కరుణామయులు. నా మరణానంతరం వారు నా లక్ష్య సాధన కోసం ఏమైనా ఇవ్వాలి అనుకుంటే మా వేదామృతం ట్రస్ట్ కు ఇవ్వవలసిందిగా మనవి. నా జీవితపు అంతిమ లక్ష్యమైన మోక్ష సాధనను మళ్ళీ జన్మలో కొనసాగిస్తాను అని పేర్కొంది.

# హాట్ టాపిక్ గా కవిత వ్యాఖ్యలు

హైదరాబాద్ సెప్టెంబర్ 22, తెలంగాణ రాజకీయాల్లో కల్వకుంట్ల కవిత చేసిన వ్యాఖ్యలు.. మళ్లీ హాట్ టాపిక్‌గా మారాయి. ముఖ్యంగా మాజీ మంత్రి హరీష్ రావు గురించి ఆమె చేసిన ఆరోపణలు, అలాగే తన భవిష్యత్ రాజకీయ ప్రణాళికలపై వెల్లడించిన అంశాలు చర్చనీయాంశమయ్యాయి. హరీష్ రావుపై ఆరోపణలు. శనివారం మీడియాతో మాట్లాడిన కవిత, హరీష్ రావుపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. హరీష్ రావు నీటిపారుదల శాఖ మంత్రిగా ఉన్నప్పుడు భారీ అవినీతి చోటుచేసుకుందని ఆమె నేరుగా ఆరోపించారు. ఇదే



సమయంలో కాళేశ్వరం ప్రాజెక్టు విషయాన్ని ప్రస్తావిస్తూ.. 2016లోనే నేను కేటీఆర్‌ను ఈ విషయంలో అలర్ట్ చేశాను, అని గుర్తు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో తాను అప్పుడే సమస్యలను చూపించినా, నిర్ణయాలు మాత్రం పూర్తిగా కేసీఆర్ పరిధిలోనే జరిగాయని అన్నారు. ప్రతి నిర్ణయం కేసీఆర్ దేనని హరీష్ రావు పీసీ ఘోష్ కమిషన్‌కు చెప్పారనే విషయాన్ని కూడా గుర్తుచేశారు. హరీష్ రావుపై వ్యక్తిగతంగా తనకు ఎలాంటి విభేదాలు లేవని. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో తప్ప మరే విషయంలోనూ నాకు ఆయనపై కోపం లేదు అని చెప్పి, తన విమర్శలు పూర్తిగా పరిపాలనా విధానాలకే సంబంధించినవని వివరించారు. కొత్త పార్టీపై కవిత వ్యాఖ్యలు. ఇటీవలి కాలంలో కవిత కొత్త పార్టీ స్థాపనపై చర్చలు ఎక్కువయ్యాయి. దీనిపై ఆమె క్లారిటీ ఇస్తూ కొత్త పార్టీ పెట్టాలా లేదా అనే అంశంపై నేను ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు అని చెప్పారు. రాజకీయంగా తన తదుపరి అడుగులపై అన్ని వర్గాల వారితో చర్చలు జరుపుతున్నానని వివరించారు. ఒక వర్గం కోసం కాదు.. ప్రజలందరి కోసం పని చేయాలనుకుంటున్నాను.. బీసీ సమస్య నా మనసుకు దగ్గరైంది.. ప్రస్తుతం ఫ్రీ బర్డ్?ని.. నా ద్వారాలు తెరిచె ఉన్నాయి.. చాలా మంది వచ్చి నన్ను కలుస్తున్నారు.. నాతో టచ్?లో ఉన్న బీఆర్ఎస్ నేతల లిస్ట్ చాలా పెద్దిది అని అన్నారు. ఈ సందర్భంగా ఆమె తన తండ్రి కేసీఆర్ విధానాన్ని గుర్తు చేశారు. పార్టీ పెట్టేముందు కేసీఆర్ వందల మందితో చర్చలు జరిపారు. ప్రస్తుతం నేనూ అదే చేస్తున్నాను అని చెప్పారు. అంటే త్వరితగతిన నిర్ణయం తీసుకోవడం కంటే, పరిస్థితులను సమీక్షించి తర్వాతే నిర్ణయం తీసుకుంటానని ఆమె అర్థం చేశారు. కాంగ్రెస్‌లో చేరే ఆలోచనలేదని స్పష్టం. కవిత మరోసారి కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశాన్ని పూర్తిగా ఖండించారు. కాంగ్రెస్ పార్టీలో చేరే ఆలోచన నాకు అస్సలు లేదు. కాంగ్రెస్ పెద్దలు ఎవరూ నాకు ఫోన్ చేయలేదు. నేనూ కాంగ్రెస్‌లో ఎవరినీ అప్రోచ్ కాలేదు అని ఆమె స్పష్టంగా చెప్పారు. సస్పెన్షన్ అంశంపై వ్యాఖ్య. తండ్రి పార్టీ నుండి సస్పెండ్ అయిన తన పరిస్థితిని గుర్తుచేసుకుంటూ, తండ్రి పార్టీ నుంచి సస్పెండ్ అయిన మొదటి కూతుర్ని నేనే అని అన్నారు. ఈ వ్యాఖ్య ద్వారా కుటుంబ రాజకీయ పరిణామాల్లో తనకు ఎదురైన కష్టాలను గుర్తు చేస్తూనే, ఆ అనుభవం తనను మరింత బలపరిచిందని సూచించారు. రాజకీయ పరిశీలన. కవిత తాజా వ్యాఖ్యలు రాజకీయ రంగంలో.. అనేక ప్రశ్నలను తెచ్చాయి. హరీష్ రావుపై అవినీతి ఆరోపణలు చేయడం ఒకవైపు బీఆర్ఎస్‌లో ఉన్న పాత విభేదాలను మళ్లీ తెరమీదకు తెచ్చింది. మరోవైపు కొత్త పార్టీ అంశంపై స్పష్టత ఇవ్వకుండా ఉంచడం, ప్రజలతో, మీడియాతో చర్చల్లో తన ప్రాధాన్యతను నిలుపుకోవడానికి ఒక వ్యూహంగా కనిపిస్తోంది. మొత్తానికి, కవిత వ్యాఖ్యలు ఒక వైపు బీఆర్ఎస్‌లోని అంతర్గత రాజకీయాలను కదిలిస్తే, మరోవైపు తెలంగాణ రాజకీయాల్లో తన స్వంత స్థానం ఏర్పరచుకోవడానికి ప్రయత్నిస్తున్న సంకేతాలుగా విశ్లేషకులు చెబుతున్నారు. వచ్చే నెలల్లో ఆమె తీసుకునే నిర్ణయాలు రాజకీయ సమీకరణాలను గణనీయంగా ప్రభావితం చేసే అవకాశం ఉంది.

# కోఠి ఈఎన్టీ లోభాగీగా మురుగునీరు....

## ఒకవైపు మురుగు.... మరోవైపు దుర్గంధం
## దుర్వాసనలతో కంపుకొడుతున్న ఆసుపత్రి
## తీవ్ర ఇబ్బందులు పడుతున్న రోగులు, వైద్యసిబ్బంది

హైదరాబాద్,రోగులకు వైద్యసేవలు అందించాల్సిన ఈఎన్టీ ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో మురుగు పరుగులు పెడుతుంది. దీంతో మురుగునీటి ద్వారా దుర్వాసనలు ఆసుపత్రి వార్డులకు వ్యాపిస్తుండటంతో రోగులు ముక్కు మూసుకుని చికిత్సలు పొంద ల్సిన దుస్థితి నెలకొంది. ఇక వార్డుల్లో చికిత్సలు పొందుతున్న రోగులకు వైద్యం అందించే వైద్యులు, సిబ్బంది పరిస్థితి సైతం మరింత దారుణంగా మారింది. ముక్కుకు మాస్కులు పెట్టుకుని, దుర్వాసనలు పీలుస్తూనే వైద్యసేవలు అందించాల్సి వస్తుంది. ఇక అత్యవసరంగా ఈఎన్టీ ఆసుపత్రి క్యాజువాల్టీకి వచ్చే రోగుల పరిస్థితి మరీ దారుణం. మురుగు నీటిలోంచి నడుచుకుంటూ వెళ్లాల్సిరావడంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో అవస్థలు పడుతూనే చికిత్సలు చేయించుకుంటున్నారు. అసలే వైద్య నిపుణుల కొరత కారణంగా సకాలంలో వైద్యం అందక ఒకవైపు రోగులు అవస్థలు పడుతుంటే... అగ్నికి ఆజ్యం పోసినట్లుగా ఆరోగ్యాన్ని ప్రసాదించాల్సిన ఈఎన్టీ ఆసుపత్రి మురుగుతో దుర్గంధంగా మారి, తమ వారికి ఎక్కడ కొత్త రోగాలను అంటగడుతుందోనని రోగి సహాయకులు భయాందోళనలకు గురవుతున్నారు.ఈఎన్టి ఆసుపత్రి ప్రాంగణంలో నాలా డ్రైనేజీ పొంగిపొర్లుతూ ,ఏరులై ప్రవహిస్తున్నా జిహెచ్ఎంసి అధికారులు తమకేమీ పట్టనట్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ఆసుపత్రి ప్రాంగణమంతా దుర్వాసనలు వెదజల్లుతూ రోగులు, వారి సహాయకులు పడుతున్న అవస్థలు వర్ణనాతీతంగా మారాయని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆనంద్ ఆచర్య తెలిపారు. ఆసుపత్రి దుర్గంధంగా మారినప్పటికీ పాలక వర్గం పట్టించుకోకుండా ఉదాసీనంగా వ్యవహరిస్తుందన్నరూ. ఆసియా ఖండంలోనే అతి పెద్ద ఆసుపత్రిగా ఖ్యాతిగాంచిన కోఠిలోని ప్రభుత్వ చెవి, గొంతు, ముక్కు (ఈఎన్టీ) ఆసుపత్రిలో వైద్యం కోసం ముక్కు మూసుకుని చికిత్సలు చేయించుకోవాల్సిన దయనీయ పరిస్థితి నెలకొందని చెప్పారు. రెండు వరాల నుండి ఈఎన్టీ ఆసుపత్రి ప్రాంగణంలో డ్రైనేజీ పొంగి పొర్లుతూ ఆసుపత్రి క్యాంటీన్ నుంచి మెయిన్ గేటు మీదుగా క్యాజువాల్టీ వరకు మురుగునీరు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో ఆసుపత్రి ప్రాంగణమంతా దుర్గంధ పూరితంగా మారి, కంపు కొడుతుందన్నారు. నెల రోజుల నుంచి సంబంధిత అధికారులకు ఎన్ని ఫిర్యాదులు చేసిన పట్టించుకోవడంలేదని సూపరింటెండెంట్ ఆవేదన వ్యక్తం చేశారు. జిహెచ్ఎంసి కమిషనర్ కు హైడ్రా కమిషనర్ కు డిఎంఈకి పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ ఎవరూ పట్టించుకోవడంలేదని వాపోయారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే మురుగు సమస్య పరిష్కరించాలని కోరారు. వార్డుల్లోకి దుర్వాసన వ్యాపిస్తుండటంతో భోజనం కూడా చేయాలని అనిపించడం లేదని రోగి సహాయకులు వాపోతు న్నారు. దుర్వాసనలు భరించలేక పోతున్నామని, ఇంత జరుగుతున్నా ఆసుపత్రి పాలకవర్గం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని పలువురు రోగులు, రోగి సహాయకులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

# సీబీఐకి ఫోన్ ట్యాపింగ్ కేసు

హైదరాబాద్ సెప్టెంబర్ 22, తెలంగాణ రాజకీయాల్లో ఏం జరగబోతోంది? ఫోన్ ట్యాపింగ్ కేసు ఎంతవరకు వచ్చింది? మూడు అడుగులు ముందుకు నాలుగు అడుగులు వెనక్కి అన్నచందంగా మారిందా? ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చెయ్యబోతోంది? ఈ కేసును సీబీఐకి ఇవ్వనుందా? అవుననే సంకేతాలు బలంగా వినిపిస్తున్నాయి. తెలంగాణ నుంచి సీబీఐకి మరో కేసు బదిలీ కానుందా? ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐకి అప్పగించే యోచనలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ కేసుపై ఇప్పటికే విచారణ చేపట్టి కీలక ఆధారాలు సేకరించింది సిట్. సీబీఐ రంగంలోకి దిగితే వేగంగా దర్యాప్తు జరగడం ఖాయమని అధికారులు అంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం సిట్ విచారణ చేయడంతో అధికారులు సహకరించలేదని, అదే సీబీఐ అయితే కచ్చితంగా ఈ కేసు కొలిక్కి వస్తుందని అంటున్నారు. దీనిపై ఈ వారం లేకుంటే వచ్చేవారంలో ప్రభుత్వ నిర్ణయం తీసుకునే అవకాశమున్నట్లు సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. అదే జరిగితే అప్పటి ప్రభుత్వ పెద్దలకు కష్టాలు తప్పవని అంటున్నారు. ఇందుకు కారణాలు లేకపోలేదు. ఈ వ్యవహారంలో జడ్జిలు, రాజకీయ నేతలు, జర్నలిస్టులు, వ్యాపారవేత్తల ఫోన్లు ట్యాప్ అయ్యాయి. చాలామంది సిట్ ముందుకు వచ్చి చెప్పాల్సినవన్నీ చెప్పారు. ఇప్పుడు ఏం చేసినా రాష్ట్ర ప్రభుత్వం కావాలని చేస్తోందని బీఆర్ఎస్ నేతలు ఓపెన్ గా చెబుతున్నారు. అదే సీబీఐకి అప్పగిస్తే ఏ సమస్యా ఉందని కొందరు అధికారుల మాట.. ఈ నేపథ్యంలో ప్రభుత్వం కాళేశ్వరం మాదిరిగానే ఫోన్ ట్యాపింగ్ కేసుని సీబీఐకి అప్పగించవచ్చని అంటున్నారు. అదే జరిగితే తెలంగాణ రాజకీయాల్లో పెను ప్రకంపనలు చోటు చేసుకోవడం ఖాయం. ఫోన్ ట్యాపింగ్ కేసు సీబీఐకి ఇస్తారనే విషయం తెలియగానే బీఆర్ఎస్ నేతలు అలర్ట్ అయ్యారు. దీనిపై నేతలు అంతర్గతంగా చర్చించుకోవడం మొదలైంది. ఈ కేసులో సీబీఐ దిగితే పార్టీ పనైపోయినట్టేనని అంటున్నారు. రానున్నరోజుల్లో ఫోన్ ట్యాపింగ్ కేసుపై ప్రభుత్వం ఎలా అడుగులు వేస్తుందో చూడాలి. తెలంగాణ రాష్ట్రం నుంచి సీబీఐకి మరో కేసు! ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐకి అప్పగించే యోచనలో తెలంగాణ ప్రభుత్వం. ఈ కేసుపై ఇప్పటికే విచారణ చేపట్టి కీలక ఆధారాలు సేకరించిన సిట్. కేసుకు సంబంధించి పలువురిని విచారించిన సిట్. ఇప్పటికే కాళేశ్వరం కేసుని సీబీఐకి ప్రభుత్వం అప్పగించింది.

# తాండూరు ఆసుపత్రిలో గర్భిణీ మృతి

## బంధువుల ఆందోలన

వికారాబాద్ ,తాండూరు మాతా శిశు ఆసుపత్రిలో గర్భిణీ మృతి చెందింది. దాంతో ఆస్పత్రి ముందు మృతురాలి బంధువులు ఆందోళన కు దిగారు. అఖిల (23)అనే గర్భిణి వైద్యుల నిర్లక్ష్యంతో మృతి చెందినట్లు బంధువులు ఆరోపిస్తున్నారు. కొడంగల్ నియోజకవర్గం రావులపల్లి గ్రామానికి చెందిన అఖిల రెండవ ప్రసవం కోసం ఆదివారం అర్ధరాత్రి తాండూర్ లోని మాతా శిశు ఆసుపత్రికి వచ్చారు. అయితే అఖిలను పరీక్షించిన డ్యూటీ డాక్టర్ మంజుల నిర్లక్ష్యం కారణంగా ఒక్కసారిగా బీపీ పెరిగి సోమవారం తెల్లవారుజామున కన్ను మూసింది. ప్రసవం కోసం రాత్రి ఒంటిగంట ప్రాంతంలో ఆసుపత్రికి రాగా వైద్యులు పట్టించుకోకపోవడంతో అఖిల మృతి చెందినట్లు , వైద్యుల నిర్లక్ష్యం పై బాధితులు శవం తో ఆస్పత్రి ముందు ఆందోళనకు దిగారు. బాధితుల ఆందోళనతో దిగివచ్చిన ఆస్పత్రి ఆర్ఎంఓ అనిల్ కుమార్ రెడ్డి బాధితుల ఫిర్యాదు మేరకు డ్యూటీ డాక్టర్ మంజులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో బాధితులు ఆందోళన విరమించారు.

# మున్నూరు కాపులు ఐక్యంగా ముందుకు సాగాలి

**గంగుల కమలకర్‌మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు**

కరీంనగర్ ,,సెప్టెంబర్ 22, తెలంగాణలో మున్నూరు కాపులు ఐక్యంగా ముందుకు సాగి గ్రామ స్థాయి నుండి మున్నూరు కాపులను సంఘటితం చేసి ఏకతాటిపై నడిపించేందుకు కృషి చేయాలని మాజీ మంత్రివర్యులు స్థానిక శాసనసభ్యులు గంగుల కమలాకర్ అన్నారు. సోమవారం కరీంనగర్ లోని క్యాంపు కార్యాలయంలో మున్నూరు కాపు సంఘనీ తెలంగాణ రాష్ట్ర సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గంగుల కమలాకర్ సభ్యత్వం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం స్థానిక శాసనసభ్యులు గంగుల కమలకర్ మాట్లాడుతూ తెలంగాణలో మున్నూరు కాపు లు ఐక్యంగా ముందుకు సాగి రాజకీయాలకతీతంగా సదస్సులు సమావేశాలు నిర్వహించి మున్నూరు కాపులను చైతన్య పరచాలని అన్నారు. మారుమూల గ్రామంలో కూడా మున్నూరు కాపు సంఘాలను ఏర్పాటు చేసి మున్నూరు కాపు కులాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుక వెళ్లే దిశగా ముందుకు సాగ లన్నారు. మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల హరి శంకర్ మాట్లాడుతూ మున్నూరు కాపుల అందరిని సంఘటిత పరిచే ఒక తాటిపైకి తీసుకువెళ్లేందుకు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని మున్నూరు కాపు లందరు సభ్యత్వ నమోదును వినియోగించుకోవాలని కోరారు. రాష్ట్రంలోనే కరీంనగర్ జిల్లా మున్నూరు కాపు సభ్యత్వ నమోదులో ప్రథమ స్థానం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కనకం అమర్ బాబు, ఆర్గనైజింగ్ కార్యదర్శి బొల్లం లింగమూర్తి, రాష్ట్ర కార్యదర్శి మరియు కరీంనగర్ అసెంబ్లీ మెంబర్షిప్ ఇంచార్జి పూదరి తిరుపతి, సంయుక్త కార్యదర్శి వాసాల హరీష్, రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి సత్తినేని శ్రీనివాస్, మిడి దొడ్డి నవీన్ కుల బాంధవులు పాల్గొన్నారు.

# సామాజిక అవగాహన కార్యక్రమంలో పారమిత హెరిటేజ్ పాఠశాల విద్యార్థులు

కరీంనగర్ సెప్టెంబర్ 22స్థానిక కరీంనగర్‌లోని పారమిత హెరిటేజ్ పాఠశాల విద్యార్థులు గత శనివారం నిర్వహించిన వ్యర్థాలపై అవగాహన కార్యక్రమాలను ఎంతో ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలుష్యాన్ని నివారించడం, సహజ వనరులను పరిరక్షించడం నగరంలో వాతావరణ మార్పులను తగ్గించడం ద్వారా ప్రజారోగ్యాన్ని పర్యావరణాన్ని కాపాడటానికి వ్యర్థాల నిర్వహణ యొక్క ప్రాముఖ్యతపై అవగాహన తీసుకురావడం ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం యొక్క ప్రధాన లక్ష్యాలు. పాఠశాలలో జరిగిన అవగాహన కార్యక్రమం ద్వారా వ్యర్థాల నిర్వహణ లో ఆరు భాగాలుగా అంటే చెత్తను తగ్గించడం, మరమ్మతు చేయడం, పునర్వినియోగం చేయడం, రీసైకిల్ చేయడం కుళ్ళిపోవడంపై కూడా దృష్టి సారించారు. ఈవ్యర్థాలు, పొడి వ్యర్థాలు, తడి వ్యర్థాలు, బయోమెడికల్ వ్యర్థాలు, నిర్మాణ వ్యర్థాలు రసాయన వ్యర్థాలు వంటి వివిధ రకాల వ్యర్థాలను గుర్తించడం వర్గీకరించడం వాటిలోని పారవేసే వ్యవస్థ. లలిత్ మోహన్ సాహు మార్గదర్శకత్వంలో, 9వ తరగతి విద్యార్థులు జి. అదితి, ఎస్. సాన్విక, మిహా ముబారక్, వి. అమోగ్ సాయి ఎస్. జయకృష్ణ వ్యర్థాల నిర్వహణ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి సామాజిక అవగాహనను తీసుకువచ్చారు. నగరంలో రైల్వేస్టేషన్ , బస్ స్టేషన్ , ఆసుపత్రి వంటి వివిద ప్రదేశాలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డాక్టర్ ఇ. ప్రసాద్ రావు, విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ రశ్మిత, హనుమంతరావు, ప్రిన్సిపాల్ గోపీకృష్ణ, సమన్వయకర్తలు రవీంద్ర పాత్రో, భవాని, నిఖిత లు పాల్గొన్నారు.

# సంఘవికాసంతోనే దేశాభివృద్ధి

**విశ్వ శాంతికి భారతీయ విలువలే ఆధారం**

**ఆర్ ఎస్ ఎస్ విభాగ్ సహసంఘచాలక్ డాక్టర్ రమణాచారి.**

కరీంనగర్ సంఘవికాసంతోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని ఆర్‌ఎస్‌ఎస్ విభాగ్ సహసంఘచాలక్ డాక్టర్ చక్రవర్తుల రమణాచారి అన్నారు. కరీంనగర్లోని స్థానిక శిశు మందిర్ లో వారం రోజులపాటు జరుగుతున్న శిక్షావర్గ ప్రారంభ ఉపన్యాస కార్యక్రమంలో డాక్టర్ రమణాచారి మాట్లాడారు. దేశాన్ని మాతృభూమిగా ప్రేమించే స్వయంసేవకులలో అనుశాసనం, దేశభక్తి, సేవాభావం వంటి గుణాల నిర్మాణం ఆర్‌ఎస్‌ఎస్ శాఖలో నిర్మాణం జరుగుతుందని వివరించారు. 1925 నుండి సంఘ శాఖల ద్వారా వ్యక్తి నిర్మాణము జరుగుతుందని ఆయన తెలిపారు. శరీరంలోని ప్రతి కణం శరీర ధారుఢ్యానికి ఏ విధంగా పనిచేస్తాయో, దేశంలోని సామాన్య వ్యక్తులు కూడా దేశ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని అన్నారు. భారతదేశ పరమ వైభవం ద్వారానే విశ్వ కళ్యాణం, విశ్వశాంతి సాధ్యపడుతుందని చెప్పారు. శిక్షణకు వచ్చిన స్వయంసేవకులు గ్రామీణ క్షేత్రాలలో సంఘ శాఖల నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఎస్‌ఎస్ విభాగ్ కార్యవాహ సత్యనారాయణ , మల్లోజుల కిషన్ రావు, శిక్షణకు వచ్చిన స్వయం సేవకులు, తదితరులు పాల్గొన్నారు.

# మేడిపల్లి పీఎస్ ముందు సాయి తేజ కుటుంబికుల అందోళన

మేడ్చల్,మేడిపల్లి పోలీస్ స్టేషన్ ముందు సాయి తేజ కుటుంబ సభ్యులు అందోళనకు దిగారు. సాయి తేజ ది ఆత్మహత్య కాదు హత్య అంటూ కుటుంబ సభ్యుల ఆరోపణ. ఘటనపై పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటూ సాయి తేజ కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అదిలాబాద్ నుండి ఇంజనీరింగ్ విద్య కోసం హైదరాబాద్ కి కొడుకుని కుటుంబ సభ్యులు పంపించారు. సాయి తేజ కుటుంబానికి న్యాయం చేయాలని బంధువులు డిమాండ్ చేస్తున్నారు. విద్యార్థులు ఘర్షణ పడుతుంటే కాలేజీ యాజమాన్యం ఏం చేస్తుందంటూ మండిపడ్డారు. కాలేజీ యజమానియం పై చర్యలు తీసుకోవాలని సాయి తేజ కుటుంబ సభ్యుల డిమాండ్. సాయి తేజ మృతి పై మేడిపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నలుగురు విద్యార్థులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

# తాళం వేసి పండక్కి ఊరికి వెళ్తున్నారా ఇల్లు జర భద్రం

**పోలీసుల సూచనలను పాటించి మీ ఇల్లును భద్రంగా ఉంచుకోండి**

**తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్**

తాండూర్ ,సెప్టెంబర్ 22, తాళం వేసి పండక్కిఊరికి వెళ్తున్నారా ఇల్లును జర భద్రంగా కాపాడుకోవాలని తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్ పేర్కొన్నారు.దసరా పండుగను పురస్కరించుకొని ఎస్సై కిరణ్ కుమార్ ప్రజాక్రాంతితో మాట్లాడుతూ స్వగ్రామాన్ని వదిలి, జీవనోపాధి కోసం గ్రామాలల్లో వుండేవారు దసరా పండగను కుటుంబ సభ్యులు బంధువుల సమక్షంలో పండగ జరుపుకోవడానికి, ఇంటికి తాళం వేసి తమ స్వగ్రామాలకు వెలతుంటారని, పండగ జరుపుకుని తిరిగి ఆనందం గా ఇంటికి వచ్చే సరికి ఇంటి తాళం పగుల గొట్టి, ఇంట్లో దొంగలు పడి, ఇంట్లో దాచుకున్న సొమ్ములు, బంగారునగలుదోచుకుని పోవడం.ఆనందం ఆవిరై పోయి ఇంటి యజమానులు తీవ్ర ఆందళనకు గురి కావడం జరుగుతుంటుందన్నారు. పండక్కి తమ ఊర్లకు వెళ్ళే ప్రతి ఒక్కరు అన్ని జాగ్రత్తలు పాటించాలని పోలీస్ శాఖ తరపున సూచిస్తున్నామన్నారు.పండుగకి ఊరికి వెళ్లాలనుకునేవారు సాధ్యమైనంతవరకు ఇల్లు ఖాళీ చేసి వెళ్ళకుండా, ఇంటి వద్ద ఎవరో ఒకరు ఉండేలా చూసుకోవాలని, ఒకవేళ ఇంటివద్ద ఎవరిని ఉంచే పరిస్థితి లేకపోతే, పక్క ఇంటివారినైనా తమ ఇంటి వైపు ఒక కన్ను వేసి ఉంచమని చెప్పాలన్నారు. ఊరికి వెళ్లేముందు ఇంటిలో ఎక్కువ మొత్తంలో నగదు, రూపాయలు, బంగారు ఆభరణములు ఉంచకుండా జాగ్రత్త వహించాలని ఆయన తెలిపారు. వీలైతే బ్యాంకు లాకర్ లో నగదును, బంగారు ఆభరణములను దాచుకుని వెళ్లాలని సూచించారు. బ్యాంక్ లాకర్ లేని వారు నమ్మకం ఉన్న బంధువులు లేదా స్నేహితుల వద్ద దాచుకోవాలన్నారు. పండుగల వేళ బస్ స్టేషన్లు కిక్కిరిసి ఉండటం సహజమని, ఆ సమయంలో బస్సు ఎక్కే క్రమంలో దొంగలు మీ పక్కన తోసుకుంటూ వెళ్లి మీ పాకెట్ లో ఉన్న డబ్బులు, మొబైల్ ఫోన్లు కొట్టివేయడం, మహిళల మెడలో నుండి బంగారు గొలుసులు తెంపుకొని పారిపోవడం చేస్తుంటారని కావున బస్సు ఎక్కే సమయంలో మిమ్మల్ని తోసుకుంటూ వెళ్లే వారి పై దృష్టి పెట్టాలన్నారు. కొంతమంది తమ విలువైన బంగారు ఆభరణాలు, నగదు ఉన్న బ్యాగ్, పర్సును, సంచులు, సూట్ కేస్ లను బస్సు సీట్ లో ఉంచి, నీళ్ల బాటిల్ కొనుక్కోవడానికి, వాష్ రూమ్ కి వెళ్లడానికి లేదా టీ తాగి రావడానికి బస్సు సీట్ లో బ్యాగును వదిలి వెళ్తుంటారని, బస్సు సీటు బ్యాంకు లాకర్ కాదనే విషయం గుర్తుంచుకోవాలని అన్నారు. సీటుపై ఆశ మొదటికే మోసం తెచ్చే అవకాశము ఉంటుందని కావున అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి పండుగకు పోలీస్ లు పలు సూచనలు ఇచ్చినప్పటికీనీ, కొంతమంది నిమ్మకు నీరెత్తినట్లు నిర్లక్ష్యం వహించి ఎటువంటి జాగ్రత్తలు తీసుకోక పోవడం వల్ల పలుమార్లు దొంగతనాలు జరుగుతున్నాయన్నారు. పోలీసుల సూచనలను పాటించి మీ ఇల్లును భద్రంగాఉంచుకోవాలని ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు.

# కవితకు కేసీఆర్ పిలుపు..?

హైదరాబాద్ ,సెప్టెంబర్ 22, తెలంగాణ రాజకీయాల్లో గత కొన్ని రోజులుగా కల్వకుంట్ల కవిత వ్యవహారం హాట్ టాపిక్ అయింది. భారత రాష్ట్ర సమితి అధికారం కోల్పోయిన తర్వాత, చోటు చేసుకున్న పరిణామాలు ఆ పార్టీ అధినేత కేసిఆర్ ను మరింత ఇబ్బంది పెడుతున్నాయి. అధికారంలో ఉన్న సమయంలో విపక్షాలను నానా ఇబ్బందులు పెట్టిన బిఆర్ఎస్, ఇప్పుడు కుటుంబ సమస్యలతో నానా ఇబ్బందులు ఎదుర్కొంటుంది. కవితను శాంతింప చేయాలని కేసిఆర్ ఎన్నిసార్లు ప్రయత్నాలు చేసినా సరే లాభం లేకుండా పోయింది.నేరుగా మాజీ మంత్రి హరీష్ రావు ను లక్ష్యంగా చేసుకుని కవిత విమర్శలు చేశారు. దీనితో కవితను కేసీఆర్ సస్పెండ్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇక ఇప్పుడు కవిత జూబ్లీహిల్స్ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఉందంటూ కూడా ప్రచారం జరుగుతుంది. ఈ నేపథ్యంలో భారత రాష్ట్ర సమితి అప్రమత్తమైంది. కవిత పోటీ చేస్తే ఖచ్చితంగా తమ పార్టీ ఓట్లు చీలుతాయి అనే భావనలో ఆ పార్టీ అధిష్టానం ఉంది. తెలంగాణ జాగృతి నుంచి కవిత మాజీ ఎమ్మెల్సీ అలీ ఖాన్ ను పోటీలో నిలబెట్టే అవకాశం ఉందంటూ వార్తలు వస్తున్నాయి.దీనితో మాజీ సీఎం కేసీఆర్ కవితను ఎర్రవల్లి



ఫామ్ హౌస్ కు పిలిచినట్లు సమాచారం. ఆమెతో చర్చలు జరపాలని పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకుంది. కవితను పోటీ నుంచి తప్పిస్తే తమకు ఎటువంటి ఇబ్బంది ఉండదు అనే భావనలో కూడా బీఆర్ఎస్ నాయకత్వం ఉంది. ఒకవేళ కవిత పోటీ చేస్తే పార్టీ ఓట్లు చీలడమే కాకుండా అది అధికార పార్టీకి లాభం చేసే అవకాశం ఉండవచ్చు అంటూ రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ప్రభుత్వ వ్యతిరేక ఓటు కవితకు పడటం సంగతి పక్కనపెడితే, బీఆర్ఎస్ ఓట్లు మాత్రం కవితకు కొంత పడే అవకాశాలు జూబ్లీహిల్స్ లో ఉన్నాయి.రెండు మూడు రోజుల్లో కవితతో కేసీఆర్ చర్చలు జరిపి, ఆమెను శాంతింప చేస్తారంటూ కూడా ప్రచారం జరుగుతోంది. కవితతో కేటీఆర్ మాట్లాడే ప్రయత్నం చేసిన లాభం లేకుండా పోయిందని, అందుకే కేసిఆర్ నేరుగా రంగంలోకి దిగారు అంటున్నాయి ఆ పార్టీ వర్గాలు. ఇక బీహార్ అసెంబ్లీ ఎన్నికల తో పాటుగా ఉప ఎన్నికలు జరిగే అవకాశం కనబడుతోంది. నవంబర్ లేదా డిసెంబర్ లో ఎన్నికలను నిర్వహించనుంది కేంద్ర ఎన్నికల సంఘం.

# క్యూఆర్ కోడ్ ఫీడ్ బ్యాక్ విధానం ద్వారా సమస్యలను తెలుసుకుంటున్నాం

**- యుద్ధ ప్రాతిపదికన సమస్యలను పరిష్కరిస్తున్నాం**

**- ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా అధికార యంత్రాంగం విధులు నిర్వర్తిస్తోంది**

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ఇంద్రకీలాద్రి పై భక్తుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకోవడం కోసం ఏర్పాటుచేసిన క్యూఆర్ కోడ్ ద్వారా ఫీడ్ బ్యాక్ విధానం ద్వారా వచ్చే భక్తుల అభిప్రాయాలను... సమస్యలను తెలుసుకుని ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ అన్నారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో తొలిరోజు అయిన సోమవారం ఆయన వినాయకుని గుడి ప్రారంభం నుంచి చిన్న రాజగోపురం వరకు కాలినడకన సామాన్య భక్తుల క్యూలైన్ ద్వారా నడిచి వచ్చి భక్తుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పసి పిల్లలకు పాల లభ్యత, మంచినీరు, పారిశుధ్య ఏర్పాట్లు వంటి అంశాలను పరిశీలించారు. 15 నిమిషాలలో తాను నడక దారిన చిన రాజగోపురం చేరుకున్నానన్నారు. సాధారణ భక్తుల సంతృప్తికర దర్శనం కోసం జిల్లా యంత్రాంగం చేసిన ఏర్పాట్లు బాగున్నాయని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. ఉదయం ఏడున్నర గంటలకు ప్రారంభమైన దర్శనం మధ్యాహ్నానికి 20,000 మంది పైగా దర్శనం చేసుకున్నారని తెలిపారు. భక్తులు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు పడకుండా చాలా ఆహ్లాదకర వాతావరణంలో, ఆధ్యాత్మిక వాతావరణంలో దర్శనం చేసుకుంటున్నారన్నారు. అదే సమయంలో విఐపి దర్శనాల కోసం ప్రత్యేకంగా కేటాయించిన సమయంలో మాత్రమే ప్రముఖులు కూడా వస్తూ సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తున్నారని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ఇదే రీతిన సామాన్య భక్తుల సంతృప్తికర దర్శనమే లక్ష్యంగా జిల్లా యంత్రాంగం సేవలందించాలని ఆదేశించారు.కలెక్టర్ విస్తృత తనిఖీలుజిల్లా కలెక్టర్ డాక్టర్ జి లక్ష్మీ షా సోమవారం తొలిరోజు వివిధ ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు భక్తులకు చేసిన ఏర్పాట్లు ఎలా ఉన్నాయో వారి నుంచే అడిగి తెలుసుకున్నారు. వినాయక టెంపుల్, వీఎంసి పాయింట్, కేశఖండనశాల, సీతమ్మ వారి పాదాలు, పున్నమి ఘాట్ తదితర ప్రాంతాల్లో పర్యటించారు. వైద్య శిబిరాలలో చేసిన ఏర్పాట్లు కూడా తనిఖీ చేశారు.

# క్యాటరింగ్ బిల్లులు ప్రభుత్వం వెంటనే చెల్లించాలి : బొడ్డు నాగరాజు గౌడ్

మునుగోడు, సెప్టెంబర్ 22 : గురుకుల పాఠశాలలో విద్యార్థులకు సరైన సమయంలో క్యాటరింగ్ సేవలు అందిస్తున్నామని, క్యాటరింగ్ బిల్లులు మాత్రం ఆరు నెలలుగా చెల్లించకుండా ప్రభుత్వం ఇబ్బందుల గురి చేస్తుందని క్యాటరింగ్ అసోసియేషన్ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షుడు బొడ్డు నాగరాజు గౌడ్ విమర్శించారు. సోమవారం మునుగోడు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత ఆగస్టు నెలలో కామన్



టైం టేబుల్ తీసుకొచ్చి విద్యార్థులకు ఉదయం 7 గంటలకే టిఫిన్ అందించే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు అనుగుణంగా క్యాటరింగ్ వాళ్లందరం తెల్లవారుజామున 3 గంటలకే ఎంతో కష్టపడి విద్యార్థులకు ఉదయం 7 గంటలకే టిఫిన్ అందిస్తున్నట్లు తెలిపారు.అదేవిధంగా ప్రస్తుత ప్రభుత్వం నవంబర్‌లో విద్యార్థులకు 40 శాతం డైట్ చార్జీలు మాత్రం పెంచింది. దానికి అనుగుణంగా క్యాటరింగ్ వాళ్లకు మాత్రం అదనపు చార్జీలు పెంచకపోవడంతో నానా అవస్థలకు గురవుతున్నట్లు వెల్లడించారు. ఇలాగే మరి కొంతకాలం క్యాటరింగ్ వాళ్లని ఇబ్బందులకు గురిచేస్తే ఆత్మహత్యలు శరణ్యమని ఆవేదన వ్యక్తం చేశాడు. 2025-2026 విద్యా సంవత్సరంకు ప్రతి విద్యార్థికి రూ.12 మినిమం చార్జీలు క్యాటరింగ్ వాళ్లకు చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న ఆరు నెలల బిల్లును వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

# సిద్దిపేటలో ఈ పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ అనేది ఒక భాగోద్వేగం

**మాజీమంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు**



సిద్దిపేట ,సెప్టెంబర్ 22, రైతుల జీవితాల్లో గుణాత్మకమైన మార్పు వస్తుంది. ఈ ఫ్యాక్టరీ రావడానికి కష్టపడింది, చెమట చిందించింది బీఆర్ఎస్ పార్టీ. విత్తనం నాటింది బిఆర్ఎస్ కానీ ఆ పండ్లను తినడానికి బయలుదేరింది కాంగ్రెస్. రేవంత్ రెడ్డి రిబ్బన్ కత్తిరించడానికి కత్తెర జేబులో పెట్టుకొని బయలుదేరిండు. గాలిలో తేమశాతం లేదని 2018లో పామాయిల్ సాగు జరగదని తేల్చి చెప్పిన కేంద్రం.2021లో ఇదే ప్రాంతం గాలిలో తేమశాతం పెరిగి పామాయిల్ సాగుకు అనువైన ప్రాంతం అయింది.ఒకనాడు కరువు ప్రాంతం నేడు పామాయిల్ సాగుబడికి అనుకూలంగా మారింది.మళ్లీ కెసిఆర్ ప్రభుత్వం వస్తుంది. ప్రతి జిల్లాకు పామాయిల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తారు.సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట్ట గ్రామంలో నూతనంగా నిర్మించిన పామాయిల్ ఫ్యాక్టరీ ప్రారంభమైన నేపథ్యంలో ఫ్యాక్టరీని సందర్శించిన మాజీ మంత్రి హరీష్ రావు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే లు కొత్త ప్రభాకర్ రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ లు యాదవ రెడ్డి, దేశపతి శ్రీనివాస్ బి ఆర్ ఎస్ పార్టీ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ.నాకైతే చాలా ఆనందంగా ఉంది. ఈ ప్లాంట్ కల సాకారం అవడం అనేది గొప్ప విజయం.అందరి దృష్టిలో ఇది ఫ్యాక్టరీ కావచ్చు కానీ మన దృష్టిలో ఇది ఒక ఎమోషన్.వేలాదిమంది రైతుల జీవితంలో ఒక గుణాత్మకమైన మార్పు తీసుకువచ్చే, దశ దిశను మార్చే ఫ్యాక్టరీ ఇది.2004లో నేను కొత్తగా ఎమ్మెల్యే అయినప్పుడు ఇదే నంగునూరు నర్మెట్ట నుండి ఒక ఫోన్ వచ్చింది.నా పక్క పొంటి పొలమోడు బోరేస్తున్నడు. ఆ బోరు వేయకుండా ఆపండి అని ఫోన్ వచ్చింది.ఈ ప్రాంతము కరువు ప్రాంతంగా ఉండేది. నంగునూరును కూడా కరువు మండలంగా ప్రకటించారుఎక్కడైతే కరువు ప్రాంతాలుగా ప్రకటిస్తారో అక్కడ తాహసీల్దార్ అనుమతి తీసుకొని బోర్ వెయ్యాలి. ఎవరైనా బోర్ ఏస్తే కలెక్టర్ కు చెప్పి బోర్ బండిని ఆపించిన రోజులు ఉండేవి. తెలంగాణలో, సిద్దిపేటలో, నంగునూరులో బోరు బండ్లు మాయమై పోయాయి. కెసిఆర్ చేపట్టిన సాగునీటి పనులు, కాళేశ్వరం అయితేనేమి పాలమూరు రంగారెడ్డి, సీతారామ, దిండి ఎత్తిపోతల పథకమైతేనేమి, చెరువులు ఆయితేనేమి, చెక్ డ్యాములు ఆతేనేమి ఈ రాష్ట్రం సస్య శ్యామలమై భూగర్భ జలాలు 6 మీటర్లు పెరిగినాయి.అశ్వరావుపేట, సత్తుపల్లి సముద్రతీరానికి 100 కిలోమీటర్ల దూరంలో ఉంటాయి కాబట్టి గాలిలో తేమశాతం ఉంటుంది. కాబట్టి అక్కడ మాత్రమే పామాయిల్ పండేది. కేసీఆర్ చేపట్టిన ప్రాజెక్టుల వల్ల పాలమూరు గాని, కాళేశ్వరం గాని, సీతారామ గాని వాటి ఫలితంగా తెలంగాణ ప్రాంతమంతా పామాయిల్ పంట సాగుకు అనుకూలంగా మారింది. ఖమ్మం జిల్లా పర్యటనకు పోయినప్పుడు ఆశ్చర్యపోయాను. అక్కడ ఉండే రైతులు సంపూర్ణమైన రైతులుగా ఉన్నారు. కోతుల బాధ లేదు. చీడ పట్టే బాధ లేదు. ఒక్కసారి పెడితే 30 ఏళ్ల వరకు నెలనెల జీతం పడినట్టు ఆదాయం వస్తుంది. చిన్నకోడూరు మండలంలో కంప్యూటర్ సైన్స్ చదివిన వ్యక్తి నెలకు 60,000 ఐటీ ఉద్యోగం వదిలి పామ్ ఆయిల్ సాగు చేస్తున్నారు. మంచి ఆదాయం ఉంది అని సంతోషం వ్యక్తం చేశాడు. ఐఐఓఆర్, ఇండియన్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆయిల్ రీసెర్చ్ వారు చెప్పితే తప్ప ఇక్కడ పామాయిల్ సాగు చేయలేమని నాకు చెప్పారు. సిద్దిపేటకు పామాయిల్ పంట తీసుకొద్దాం అని ప్రయత్నం చేసిన తొలినాళ్లలో 2018లో ఇక్కడ ఆయిల్ ఫామ్ సాగు ఉండదు అని చెప్పి వెళ్ళిపోయారు. గాలిలో తేమశాతం తక్కువ ఉంది ఇక్కడ పామాయిల్ సాగు జరగదు అని తేల్చి చెప్పారు. ఆ తర్వాత 2019లో అనంతగిరి రంగనాయక సాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగరుతోపాటు చెరువులు, చెక్ డ్యాముల్లో నీళ్లు నింపుకున్నాం. 2021లో పరిశోధన చేసిన తర్వాత మళ్లీ గాలిలో తేమ శాతం పెరిగింది ఇక్కడ పామాయిల్ సాగు చేసుకోవచ్చు అని ప్రకటించారు. కేసీఆర్ కలల ప్రాజెక్టు కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల ఈ ప్రాంతంలో ఆయిల్ ఫాం సాగు అవుతున్నది. రైతుల జీవితాల్లో వెలుగులు వచ్చిందంటే కారణం కాళేశ్వరం. బోరు బండ్లు మాయమైనాయి అంటే కారణం కాళేశ్వరం.వరి పండుతుంది కానీ ఎకరానికి 30,000 కంటే ఎక్కువ మిగలదు. ఇప్పుడు రేవంత్ రెడ్డి పుణ్యమాని ఎరువులు దొరకక వరి కష్టమైంది. కానీ ఆయిల్ ఫామ్ సాగు లాభసాటిగా ప్రతినెల జీతం పడ్డట్టు రైతుకు ఆదాయం వస్తుంది. 2022లో జూన్ 5 నాడు నంగునూరు మండల్ రామచంద్రాపూర్ గ్రామంలో మడుగు ఎల్లారెడ్డి అనే రైతు పొలంలో మొదటి పామాయిల్ మొక్క నాటాను.ఒక్కొక్క రైతును గుర్తించి ఒక్కొక్క ఎకరం పెట్టించి ఇక్కడ వరకు వచ్చాను. అందుకే ఏదో భాగోద్వేగం.. అందుకే ఇది మా కల.చుట్టుపక్కల ఐదు జిల్లాల రైతులకు ఈ ఫ్యాక్టరీ వరప్రదాయిని కాబోతున్నది. విత్తనం నాటింది బీఆర్ఎస్ కానీ పండ్లు తినడానికి మాత్రం బయలుదేరింది కాంగ్రెస్ వాళ్లు.ఈ ఫ్యాక్టరీ రావడానికి వెనుక కష్టం ఎవరిది? తంట ఎవరిది? చెమట చుక్కలు చిందించింది ఎవరు అనేది ప్రజలకు తెలుసు. 2022 ఏప్రిల్ నాడు ఆనాటి మలేషియా. అక్కడ టెక్నాలజీ బాగుందని ఇక్కడికి తీసుకువచ్చి ఇక్కడ పెట్టాము. భారతదేశంలో ఏ పామ్ ఆయిల్ ఫ్యాక్టరీకి అయినా వంద టన్నుల గెలలు పంపితే 19 టన్నుల ఆయిల్ మాత్రమే వస్తది.కానీ ఈ ఫ్యాక్టరీలో 100 టన్నుల గెలలకు 20 టన్నుల పామాయిల్ వస్తుంది.

# మండలి ఛైర్మన్ పై అవిశ్వాసం ,,?

అమరావతి సెప్టెంబర్ 22, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అతిపెద్ద షాక్ తప్పదా? శాసనమండలి కూటమి హస్తగతం కానుందా? మండలి ఛైర్మన్ పై వేటు తప్పదా? కోర్టులో ప్రతికూల తీర్పు రాబోతుందా? ఛైర్మన్ పై కూటమి అవిశ్వాస తీర్మానం పెట్టనుందా? అదే జరిగితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి పెద్ద నష్టం తప్పదా? ఇప్పుడు పొలిటికల్ సర్కిల్లో ఇదే చర్చ నడుస్తోంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి శాసనమండలిలో స్పష్టమైన బలం ఉంది. అయితే చాలామంది ఎమ్మెల్సీలు పార్టీ మారేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. కానీ ఇప్పటికే రాజీనామా చేసిన వారికి ఆమోదం లభించలేదు. ఛైర్మన్ మోసేన్ రాజు పెండింగ్లో పెట్టారు. వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేస్తున్నట్లు.. ఛైర్మన్ ఫార్మేట్లో రాజీనామా లేఖలు పంపించినా ఆమోదానికి మాత్రం నోచుకోలేదు. ఛైర్మన్ మోసేన్ రాజు ఉద్దేశపూర్వకంగానే వాటిని తొక్కి పెట్టినట్లు ప్రచారం సాగుతోంది. అందుకే ఎమ్మెల్సీల రాజీనామా విషయంలో కూటమి వ్యూహం మార్చినట్లు తెలుస్తోంది.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దారుణ పరాజయం చవిచూసింది. దీంతో ఆ పార్టీకి చెందిన ఎమ్మెల్సీలుపోతుల సునీత, కర్రి పద్మశ్రీ, బల్లి కళ్యాణ్ చక్రవర్తి, జయ మంగళం వెంకటరమణ, మర్రి రాజశేఖర్, జూకీయ ఖానం తదితర ఎమ్మెల్సీలు రాజీనామా చేశారు. మరికొందరు రాజీనామా చేసేందుకు సిద్ధంగా ఉన్నారు. కానీ మండలి ఛైర్మన్ మోసేన్ రాజు రాజీనామాలకు ఆమోదం తెలపడం లేదు. అలా ఆమోదం తెలిపిన మరుక్షణం వారి రాజీనామాలు అమల్లోకి వస్తాయి. మళ్లీ ఎన్నికలు జరిగి ఆ ఎమ్మెల్సీ స్థానాలు కూటమి ఖాతాల్లో పడతాయి. అదే జరిగితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలం తగ్గి కూటమి బలం పెరుగుతుంది. అందుకే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హై కమాండ్ ఆదేశాలతోనే ఛైర్మన్ మోసేన్ రాజు అలా వ్యవహరిస్తున్నట్లు ప్రచారంలో ఉంది.అయితే ఇటీవల జనసేనలో చేరిన ఎమ్మెల్సీ జయ మంగళం వెంకటరమణకోర్టును ఆశ్రయించారు. తన రాజీనామా వ్యవహారంలో కోర్టు ఆదేశాలు పాటించడం లేదని.. వాయిదాల మీద వాయిదాలు కోరుతున్నారని.. తనకు అనవసరంగా ఖర్చు అవుతుందని ఆయన పిటిషన్ దాఖలు చేశారు. అయితే ఈ పిటిషన్ విషయంలో ఉద్దేశపూర్వకంగానే జాప్యం చేస్తున్నారని ఆగ్రహించిన కోర్టు పదివేల రూపాయల జరిమానా విధించడం సంచలనంగా మారింది. దీంతో ఎమ్మెల్సీల రాజీనామా వ్యవహారంలో కోర్టు కీలక ఆదేశాలు ఇచ్చే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. సరిగ్గా ఇదే సమయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన ఎమ్మెల్సీలు కూటమి పార్టీలో చేరారు. ఇదివరకే జయ మంగళం వెంకటరమణ జనసేనలో చేరారు. జాకీయా ఖానం, పోతుల సునీత బిజెపిలో చేరారు. తాజాగా మర్రి రాజశేఖర్, బల్లి కళ్యాణ చక్రవర్తి, కర్రీ పద్మశ్రీ టిడిపిలో చేరారు. దీంతో కోర్టు ఏదో ఒక తీర్పు ఇస్తుందన్న నేపథ్యంలోనే వీరంతా ఒక నిర్ణయానికి వచ్చినట్లు ప్రచారం సాగుతోంది.ఒకవేళ వీరి రాజీనామాలు ఆమోదం పొందితే మాత్రం వెనువెంటనే కూటమి మండలి ఛైర్మన్ మూసేన్ రాజు పై అవిశ్వాసం పెట్టే అవకాశం ఉంది. ఇప్పటికే వైసీపీ ఎమ్మెల్సీలు చాలామంది కూటమికి అనుకూలంగా ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది. వాస్తవానికి 2028 వరకు మోసేన్ రాజు ఎమ్మెల్సీ పదవి ఉంది. అప్పటివరకు ఆయన ఛైర్మన్గా కొనసాగే పరిస్థితి ఉండేది. కానీ కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత కూడా మోసేన్ రాజు దూకుడుగా వ్యవహరిస్తున్నారు. అందుకే ఆయనపై అవిశ్వాసం పెట్టి తొలగించేందుకు సిద్ధపడుతున్నట్లు ప్రచారం సాగుతోంది. మరి అందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి.

# జగన్ కు మాస్ ర్యాగింగ్

విజయవాడ, సెప్టెంబర్ 22, అసెంబ్లీ సమావేశాలకు రాను, రాబోను అని జగన్ ఖరాఖండిగా చెప్పేశారు. ప్రతిపక్ష నేత హోదా అనేది కేవలం ఒక సాకు మాత్రమే. అసెంబ్లీకి వస్తే 164మంది ఎమ్మెల్యేల మధ్య 11మందితో తాను నెగ్గుకు రాలేనని జగన్ కి తెలుసు. అందుకే జగన్ అసెంబ్లీకి మొహం చాటేశారు. మరి కూటమి ఊరుకుంటుందా. సామ, దాన, భేద, దండోపాయాలు ప్రయోగిస్తోంది. తొలి సమావేశాల్లో రఘురామకృష్ణంరాజు, జగన్ చెవిలో అసెంబ్లీకి రావాలని ప్రేమగా చెప్పారు. జగన్ కుదరదన్నారు. ఇప్పుడు అనర్హత వేటు అంటున్నారు. దీనికి కూడా జగన్ ఒక లాజిక్ రెడీగా పెట్టుకున్నారు. అయితే కూటమి నేతలు ఓ పట్టాన ఈ విషయాన్ని వదిలిపెట్టడం లేదు. పదే పదే జగన్ అసెంబ్లీకి రావాల్సిందేనంటూ రోజుకొకరు మీడియా ముందుకొచ్చి విమర్శిస్తున్నారు. ఈ మాస్ ర్యాగింగ్ ని జగన్ తట్టుకోగలరా? జగన్ చిన్నపిల్లాడా? అసెంబ్లీకి వెళ్లి అధ్యక్షా అని అనాలనేది చాలామంది కల అని, అయితే జగన్ పుణ్యమా అని ఆ కల వైసీపీ నుంచి గెలిచిన ఎమ్మెల్యేలకు లేదని ఎద్దేవా చేశారు మంత్రి వంగలపూడి అనిత. ప్రజా సమస్యలపై చర్చించడానికి అసెంబ్లీ ఒక మంచి వేదిక అని, ఆ వేదికను వాడుకోకపోవడం, తనతోటి గెలిచిన ఎమ్మెల్యేలను కూడా ఆవైపు వెళ్లొద్దని చెప్పడం సరికాదన్నారు. ఇక ప్రతిపక్ష నేత హోదాపై కూడా మంత్రి సెటైర్లు పేల్చారు. ప్రతిపక్ష హోదా కావాలని చిన్న పిల్లాడిలా జగన్ మారం చేస్తున్నారని, అదేమైనా చాక్లెట్టా, బిస్కెట్టా అని ప్రశ్నించారు. అది కూడా కరెక్టేకదా.. గత అసెంబ్లీ నుంచి చంద్రబాబు వెళ్లిపోయిన సందర్భాన్ని ఇటీవల వైసీపీ నేతలు గుర్తు చేస్తున్నారు. అయితే చంద్రబాబు తానొక్కరే అసెంబ్లీనుంచి వెళ్లిపోయారని తన ఎమ్మెల్యేలను మాత్రం అసెంబ్లీకి వెళ్లాలనే చెప్పారన్నారు అనిత. మరిప్పుడు జగన్ చేస్తున్నదేంటని ఆమె ప్రశ్నించారు. జగన్ తనతోపాటు గెలిచిన మిగతా ఎమ్మెల్యేలను కూడా అసెంబ్లీకి వెళ్లొద్దని చెబుతున్నారని, ఇదెక్కడి లాజిక్ అని నిలదీశారు. జగన్ రాకపోతే అసెంబ్లీ ఆగదని, వైసీపీ బ్యాచ్ అంతా రాజీనామా చేసి వెళ్లినా నష్టమేమీ లేదన్నారు అనిత. ఉప ఎన్నికలు జరిగితే వారు కూడా ఓడిపోతారని కౌంటర్ ఇచ్చారు. అనర్హత వేటు? అనర్హత వేటు నిబంధనపై జగన్ అమాయకంగా మాట్లాడటం హాస్యాస్పదం అని అన్నారు మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 188, 190(4) చదివితే అనర్హత వేటు గురించి ఏం రాసి ఉందో అర్థమవుతుందని జగన్ కి ఆయన సూచించారు. ఒకవేళ అది జగన్ కు అర్థం కాకపోతే న్యాయవాదులను అడిగి తెలుసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యేలు వరుసగా 60 రోజులు సభకు రాకపోతే అనర్హత వేటు వేయొచ్చని అన్నారు యనమల.

# వ్యూహం మారుస్తున్న చంద్రబాబు

గుంటూరు, సెప్టెంబర్ 22, శాసనమండలి సభ్యుల విషయంలో టీడీపీ ఇక ఎక్కువ కాలం వెయిట్ చేసే అవకాశం కనిపించడం లేదు. 2024లో జరిగిన ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పది మందికి పైగానే వైసీపీ ఎమ్మెల్సీలు పార్టీకి రాజీనామా చేశారు. అయితే శాసనమండలి ఛైర్మన్ వారి రాజీనామాలను ఆమోదించలేదు. దీంతో శాసనమండలిలో కూటమి కంటే వైసీపీ బలం ఎక్కువగా ఉండటంతో వాయిస్ రెయిజ్ చేస్తుంది. శాసనమండలిని స్థంభింప చేస్తుంది. శాసనసభకు గైర్హాజరవుతున్న వైసీపీ ఎమ్మెల్యేలు, శాసనమండలి విషయానికి వచ్చే సరికి సభకు హాజరై అధికార పార్టీని ఇరుకున పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. రాజీనామాలు ఆమోదం పొందితే తిరిగి ఎన్నికయ్యేది కూటమి పార్టీలకు చెందిన వారే. దాదాపు పదిహేను నెలల పాటు శాసనమండలి ఛైర్మన్ ఎమ్మెల్సీల రాజీనామాలను ఆమోదిస్తారని కూటమి పార్టీలు భావించాయి. కానీ ఛైర్మన్ నిర్ణయం కావడంతో రాజీనామాలపై ఏం చేయలేని పరిస్థితి. ఇప్పటికి మండలిలో వైసీపీకి సభ్యుల బలం ఎక్కువగా ఉంది. బిల్లుల విషయంలో ఇప్పటి వరకూ ఇబ్బందులు కలగకపోయినా.. వాదనలు, విమర్శల విషయంలో వారిదే పై చేయి అవుతుంది. మండలి సమావేశాలు వాయిదా పడుతున్నాయి. దీంతో కూటమి పార్టీలు ఇక లాభం లేదని ఒక నిర్ణయానికి వచ్చినట్లు కనపడుతుంది. అందుకే పార్టీ మారిన ఎమ్మెల్సీలను అధికారికంగా తమ పార్టీలో చేర్చుకుని మండలిలో కొంత బలం పెంచుకునే ప్రయత్నం మొదలు పెట్టింది.. పోతుల సునీత, జకియా ఖానమ్ లు బీజేలో చేరారు. తాజాగా మర్రి రాజశేఖర్, కర్రి పద్మశ్రీ, కల్యాణ చక్రవర్తి టీడీపీలో అధికారికంగా చేరారు. పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు స్వయంగా కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వారు నేటి నుంచి సభలో టీడీపీ సభ్యులుగానే తమ గళం విప్పనున్నారు. అప్పుడు ఇరుకున పడేది వైసీపీ మాత్రమే. ఇదే వ్యూహాన్ని మిగిలిన రాజీనామాలు చేసిన ఎమ్మెల్సీల విషయంలోనూ అనుసరించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే ఐదుగురు ఎమ్మెల్సీలు కూటమి పార్టీల కండువాలు అధికారికంగా కప్పుకోవడంతో మిగిలిన వారు కూడా త్వరలోనే టీడీపీ, జనసేన, బీజేపీలలో అఫిషియల్ గా చేరేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిసింది. మండలి ఛైర్మన్ రాజీనామాలు ఆమోదించకపోవడంతో చంద్రబాబు వ్యూహం మార్చి ఇలా తన బలం పెంచుకుంటున్నారన్న కామెంట్స్ వినపడుతున్నాయి.

# బొండాకు ఫ్రస్టేషన్ ఎందుకు



విజయవాడ, సెప్టెంబర్ 22,టీడీపీ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు జనసేన అంటే పడటం లేదా? ఆయన అసెంబ్లీ సమావేశాల్లో జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ను ఇరుకున పెట్టే ప్రయత్నం చేయడాన్ని అనేక కోణాల్లో విశ్లేషణలు వెలువడుతున్నాయి. బొండా ఉమామహేశ్వరరావు విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం నుంచి రెండో సారి ఎమ్మెల్యేగా గెలిచారు. అయితే ఆయన ఈసారి మంత్రి పదవిని ఆశించారు. కానీ జనసేనతో పాటు టీడీపీలో ఉన్న కాపు సామాజికవర్గం నేతలకు ఎక్కువ మంత్రి పదవులు ఇవ్వాల్సి రావడంతో బొండా ఉమామహేశ్వరరావుకు తాను ఆశించినట్లు మంత్రి పదవి దక్కలేదు. భవిష్యత్ లోనూ దక్కుతుందన్న గ్యారంటీ మాత్రం కనిపించడం లేదు సామాజికవర్గం.. జిల్లా కోటాలో... ఎందుకంటే బొండా ఉమామహేశ్వరరావు కాపు సామాజికవర్గం కావడంతో పాటు కృష్ణా జిల్లా కావడంతో జిల్లా కోటాలో, సామాజికవర్గం కోటాలో ఆయనకు మంత్రి పదవి దక్కే అవకాశాలు భవిష్యత్ లో లేవన్నది అంచనా. ఎందుకంటే పొంగూరు నారాయణకు ఖచ్చితంగా కేబినెట్ లో కీలకంగా ఉంటారు. అదే సమయంలో కృష్ణా జిల్లా నుంచి ఇతర సామాజికవర్గానికి చెందిన నేతలకు మాత్రమే మంత్రి పదవి ఇవ్వాల్సి ఉంటుంది. అయితే జనసేన వల్లనే తనకు మంత్రి పదవి దక్కలేదన్న అక్కసు ఆయనలో స్పష్టంగా కనిపిస్తుంది. టీడీపీలో ఒక సంప్రదాయం ఉంది. ఏ సామాజికవర్గం వారిని ఆ సామాజికవర్గం వారి చేతనే విమర్శలు చేయిస్తారు. అలాడే టీడీపీ అధినాయకత్వం ఆదేశాల మేరకు అసెంబ్లీ సమావేశాల్లో మాట్లాడారా? లేక ఆయన సొంతంగా తీసుకున్న నిర్ణయమా? అన్నది తేలాల్సి ఉంది. కాలుష్య నియంత్రణ మండలి విభాగానని కూడా చూస్తున్న పవన్ కల్యాణ్ ను నేరుగా విమర్శించకపో?యినా ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రిత్వ శాఖపై విమర్శలు చేయడంతో జనసైనికులు మండిపడుతున్నారు. గతంలో అంటే 2019 లో కాపు సామాజికవర్గం టీడీపీ నేతగా బొండా ఉమామహేశ్వరరావు పవన్ కల్యాణ్ పై చేసిన విమర్శలను ఈ సందర్భంగా జనసైనికులు గుర్తు చేస్తున్నారు. అయితే దీనిపై పవన్ కల్యాణ్ కూడా ఒకింత సీరియస్ గానే ఉన్నట్లు కనపడుతుంది. ఈ విషయంలో ఆయన పర్యావరణ శాఖ అధికారుల నుంచి పూర్తి వివరాలను ఇప్పటికే తీసుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు దీనిపై ఒక రిపోర్టు ఇవ్వడానికి ఆయన సిద్ధమవుతున్నట్లు కనపడుతున్నారని అంటున్నారు. . బొండా ఉమామహేశ్వరరావు తన నియోజకవర్గం పరిధిలో ఒక కంపెనీపై కాలుష్య నియంత్రణ మండలికి ఫిర్యాదు చేయడమే కాకుండా, న్యాయస్థానాన్ని కూడా ఆశ్రయించారని చెబుతున్నారు. కాలుష్యం వెదజల్లుతున్న ఆ పరిశ్రమపై చర్యలు తీసుకోవాలని కాలుష్య నియంత్రణ మండలిని బొండా ఉమామహేశ్వరరావు కోరారంటున్నారు. వెంటనే అధికారులు ఆ కంపెనీకి నోటీసులు ఇవ్వడమే కాకుండా చర్యలకు కూడా సిద్ధమవుతున్న సమయంలో తిరిగి ఫిర్యాదు చేసిన బొండా ఉమామహేశ్వరరావు చర్యలు తీసుకోవద్దని కోరినట్లు పవన్ కల్యాణ్ కు ఇచ్చిన నివేదికలో అధికారులు తెలిపినట్లు సమాచారం. అంటే ఇక్కడ ఏదో జరిగిందని పవన్ కల్యాణ్ కూడా అనుమానిస్తూ దీనిపై చంద్రబాబు వద్ద పంచాయతీ పెట్టాలని నిర్ణయించుకున్నారని సమాచారం. అయితే టీడీపీ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు తాను లేవనెత్తిన ప్రశ్నలకు వెంటనే రియాక్ట్ అయ్యారని, వేగంగా స్పందించారని ట్వీట్ చేయడం చూస్తుంటే .. నాయకత్వం తలంటినట్లే కనిపిస్తుంది.ఏపీ అసెంబ్లీలో టీడీపీ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు ప్రశ్నోత్తరాల సమయంలో చేసిన వ్యాఖ్యలపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ విచారణకు ఆదేశించారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులపై బొండా ఉమా తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దీంతో పాటు పవన్ పై తీవ్రంగా స్పందించారు. ఈ వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. అసలు బొండా ఉమా ఏ ఉద్దేశంతో ఈ వ్యాఖ్యలు చేయవలసి వచ్చిందో పూర్తి స్థాయి విచారణకు పవన్ సిద్ధమయ్యారనే ప్రచారం సాగింది. ఈ ఎపిసోడ్ ను సీఎం చంద్రబాబు దృష్టికి కూడా తీసుకెళ్లాలని పవన్ అధికారులకు సూచించారని ప్రచారం జరిగింది. ఈ తరుణంలో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. పవన్ కల్యాణ్ నాయకత్వాన్ని పొగుడుతూ బొండా ఉమా ఎక్స్ వేదికగా వరుస ట్వీట్లు పెట్టారు. 'అసెంబ్లీలో ప్రస్తావించిన సమస్యను విని తక్షణమే స్పందించి పరిష్కరించిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు నా ధన్యవాదాలు. ప్రజా సమస్యలపై ఇంత వేగంగా, నిష్పక్షపాతంగా చర్యలు తీసుకోవడం మీలో ఉన్న సేవా తపనకు నిదర్శనం. ఇలాంటి నాయకత్వం వల్లే ప్రజల్లో మీపై మరింత గౌరవం, విశ్వాసం, మంచి పేరు పెరుగుతోంది' అని బొండా ఉమా ట్వీట్ పెట్టారు. వివాదం ముగిసినట్లేనా? బొండా ఉమా కాలుష్య నియంత్రణ మండలి పనితీరుపై లేవనెత్తిన ప్రశ్నలకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సభలో సమాధానం ఇచ్చారు. ఈ వీడియోను డిప్యూటీ సీఎం అధికారిక ఖాతాలో పోస్టు చేశారు. వీడియోపై స్పందిస్తూ?అసెంబ్లీలో తాను ప్రస్తావించిన సమస్యపై తక్షణమే స్పందించి పరిష్కరించిన డిప్యూటీ సీఎంకు ధన్యవాదాలు అని బొండా ఉమా ట్వీట్ చేశారు. దీంతో వివాదం ముగిసినట్లేనని పలువురు నెటిజన్లు ట్వీట్లు చేస్తు?న్నారు. బొండా ఉమాపై జనసైనికులు ఫైర్. విజయవాడలోని ఓ పరిశ్రమ వల్ల కాలుష్యం జరుగుతోందని, దానిని పొల్యూషన్ కంట్రోల్ బోర్డు దృష్టికి తీసుకెళ్తే స్పందించలేదని ఎమ్మెల్యే బొండా ఉమా శుక్రవారం ప్రశ్నోత్తరాల సమయంలో తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పవన్ కల్యాణ్ కూడా అందుబాటులో ఉండడంలేదని అన్నారు. దీంతో జనసైనికులు హర్ట్ అయ్యారు. ఉదయం నుంచి బొండా ఉమాపై ఎక్స్ వేదికగా సెటైర్లు మారుమోగాయి. దీంతో డ్యామేజ్ కంట్రోల్ కు దిగిన బోండా ఉమా.. పవన్ పై పొగడ్తలు కురిపించారు

# వైసీపీలో ఫ్యూచర్ లేదా

విశాఖపట్టణం, సెప్టెంబర్ 22,వైసీపీ ఎమ్మెల్యే పార్టీ మారతారన్న చర్చజరుగుతుంది. గత 2024లో జరిగిన ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా వైసీపీ గెలిచిన పదకొండు స్థానాల్లో అరకు నియోజకవర్గం ఒకటి. అయితే అరకు నియోజకవర్గం ప్రస్తుత ఎమ్మెల్యే మత్స్యలింగం పార్టీని వీడతారన్న ప్రచారం జరుగుతుంది. కానీ ఆ ప్రచారం ఎంత మేరకు నిజం అన్నది మాత్రం తెలియడం లేదు. ఇంకా శాసనసభ ఎన్నికలకు మూడున్నరేళ్ల సమయం ఉంది. అయితే ఇప్పుడు పార్టీ మారితే తన రాజకీయ భవిష్యత్ ఏంటన్న దానిపై కూడా ఆయన సమాచాలోచనలు జరుపుతున్నారని తెలిసింది. అరకు నియోజకవర్గం ట్రాక్ రికార్డు చూస్తే పార్టీ మారి పొలిటికల్ ఫ్యూచర్ ను తనకు తానే ఇబ్బందుల్లోకి నెట్టేసుకోవడం ఎందుకన్న ఊగిసలాటలో కూడా ఉన్నారు.... అరకు నియోజకవర్గం ఏర్పాటయిన తర్వాత తొలిసారి 2009 లో మాత్రమే అక్కడ టీడీపీ గెలిచింది. ఎస్టీ నియోజకవర్గం కావడంతో అక్కడ 2009లో సివేరి సోమ గెలుపొందారు. తర్వాత 2014లో కిడారి సర్వేశ్వరరావు వైసీపీ నుంచి విజయం సాధించారు. అయితే మావోయిస్టుల దాడిలో మరణించారు. తర్వాత ఆ కుటుంబం నుంచి ఎవరిని అరకు నియోజకవర్గ ప్రజలు ఆదరించలేదు. కిడారి శ్రావణకుమార్ ను మంత్రిని చేసి తర్వాత వారికి రాజకీయ జీవితం లేదు. కిడారి సర్వేశ్వరరావు కూడా వైసీపీ నుంచి టీడీపీలోకి మారారు. ఇప్పటి వరకూ ఆ కుటుంబం రాజకీయంగా ఎదగలేకపోయింది. 2019, 2024 ఎన్నికల్లోనూ వైసీపీ అక్కడ గెలిచింది. 2019లో చెట్టి ఫాల్గుణ, 2024లో రేగం మత్స్యలింగం వైసీపీ నుంచి పోటీ చేసి విజయం సాధించారు ఇప్పుడు వైసీపీ ప్రతిపక్షంలో ఉంటుంది. సహజంగా అధికార పార్టీపై వచ్చే ఎన్నికల్లో వ్యతిరేకత తప్పనిసరిగా ఉంటుంది. ఇప్పుడు పార్టీ మారి రాజకీయ భవిష్యత్ ను తనకు తానుగా సమాధి చేసుకోవడం ఎందుకన్న ఆలోచనలో ఆయన ఉన్నట్లు కనపడుతుంది. అయితే వైసీపీ పిలుపు నిచ్చిన కార్యక్రమాలకు దూరంగా ఉండటం మాత్రం చర్చనీయాంశమైంది. అందుకే ఆయన పార్టీ మారతారన్న ప్రచారం జోరుగా సాగుతుంది. ఈ ప్రచారాన్ని కూడా ఆయన ఖండించకపోవడం మరింత ప్రచారానికి ఊతమిస్తుంది. గిరిజనుల్లో జనసేన నేత దూసుకు వెళుతుండటంతో తనకు ప్లస్ గా మారి వచ్చే ఎన్నికల్లో గెలుపు అవకాశాలుంటాయన్న అంచనాలు కూడా ఆయన వేసుకుంటున్నారు. అయితే ఇప్పటి వరకూ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని అరకు ఎమ్మెల్యే మత్స్యలింగం సన్నిహితులు చెబుతున్నారు. చూడాలి మరి ఏం జరుగుతుందో?

# వైసీపీకి మరో తలనొప్పి

## పరకామణి నుంచి నోట్లు అవుట్

తిరుమల, సెప్టెంబర్ 22, తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యుడు మరియు బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పి. భానుప్రకాష్ రెడ్డి, శ్రీవారి హుండీ డబ్బు లెక్కించే విభాగం పరకామణిలో రూ.100 కోట్లకు పైగా దొంగతనం జరిగినట్లు తీవ్ర ఆరోపణలు చేశారు. 2023 ఏప్రిల్లో జరిగిన ఒక చిన్న దొంగతనం ద్వారా బయటపడిన ఈ కుంభకోణం, గత వైఎస్ఆర్సీపీ హయాంలో కుట్రగా భానుప్రకాష్ రెడ్డి ఆరోపించారు. భానుప్రకాష్ రెడ్డి ఆరోపణల ప్రకారం, 2023 ఏప్రిల్ 29న టీటీడీ విజిలెన్స్ మరియు సెక్యూరిటీ విభాగం సిబ్బంది, పెద్ద జీయర్ మఠంలో క్లర్క్గా పని చేసే సి.వి. రవి కుమార్ను రెడ్హ్యాండ్గా పట్టుకున్నారు. పరకామణి హాల్లో శ్రీవారి హుండీ దానాలు లెక్కించే పనిలో మఠం ప్రతినిధిగా ఉన్న రవి కుమార్, విదేశీ కరెన్సీ 900 డాలర్లు, సుమారు రూ.72,000 ను తన ఇన్నర్ వేర్లో దాచుకుని బయటకు వెళ్తుండగా తనిఖీల్లో పట్టుబడ్డాడు. వెంటనే తిరుమల వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. మే 30, 2023కి చార్జ్షీట్ ఫైల్ చేశారు. తిరుపతిలోని ఎవి అదనపు జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ కోర్టులో విచారణ జరిగింది.అయితే మే 19, 2023కి రవి కుమార్ చెన్నై, తిరుపతిలోని 7 ప్రధాన ఆస్తులను టీటీడీకి రాసిచ్చారు. వీటి విలువ కోట్లలో ఉంటుంది. ఆ తర్వాత, సెప్టెంబర్ 9, 2023న లోక్ అదాలత్లో రాజీ చేసుకుని కేసు క్లోజ్ అయింది. ఈ ప్రాసెస్ టీటీడీ లా డిపార్ట్మెంట్ ద్వారా కాకుండా, మాజీ విజిలెన్స్ ఇన్స్పెక్టర్ సతీష్ కుమార్ చేత జరిగింది. తాను పోలీసు అధికారుల ఒత్తిడికి లొంగి ఈ రాజీ చేశానని సతీష్ కుమార్ వాంగ్మూలం ఇచ్చాడు. ఓ చిన్న క్లర్క్ కు కోట్ల ఆస్తులు ఎక్కడి నుంచి వస్తాయని దీని వెనుక పెద్ద ముఠా ఉందని భానుప్రకాష్ రెడ్డి అంటున్నారు. రవికుమార్ ఆస్తులు కొన్నింటిని టీటీడీకి రాసిచ్చి.. వందల కోట్ల ఆస్తులు వైసీపీ నేతలు రాయించుకున్నారన్న ఆరోపణలు చేస్తున్నారు. నారా లోకేష్ కూడా ఈ అంశంపై స్పందించారు. అధికారం అండతో జగన్ గ్యాంగ్ శ్రీవారికి చేయని అపచారం లేదు. భక్తులు మహా ప్రసాదంగా భావించే లడ్డూని కల్తీ చేశారు. అన్న ప్రసాదాన్ని భ్రష్టు పట్టించారు. తిరుమల దర్శనాలను అమ్మేసి సామాన్య భక్తులకు స్వామివారి దర్శనం దుర్లభం చేశారు. ఏడుకొండల జోలికి వెళ్ళవద్దు, శ్రీవారికి అపచారం తలపెట్టవద్దు అని.. నాడు జగన్మోహన్ రెడ్డికి బతిమాలి చెప్పారు చంద్రబాబు గారు.. అయినా వినలేదు. ఏడుకొండలవాడు చాలా పవర్ ఫుల్ సామీ.. ఆయనకు అపచారం తలపెట్టినా, ఆయన సన్నిధిలో అవినీతికి పాల్పడినా.. ఏం జరుగుతుందో తెలిసినా జగన్, భూమన ఏకంగా పరకామణినే దోచేశారని.. నిందితులే పాపాల చిట్టా విప్పబోతున్నారని ప్రకటించారు.

# పట్టు చీరల కోసం కుస్తీలు

కాకినాడ, సెప్టెంబర్ 22, పట్టు చీరలంటే మహిళలకు విపరీతమైన పిచ్చి.. అలాంటి పట్టు చీరలు ఉచితంగా ఇస్తానంటే ఎవరు వద్దంటారు. అసలే వచ్చేది దసరా.. అమ్మవారి ఆలయానికి పట్టుచీరలో వెళ్లాలని ప్రతి మహిళ అనుకుంటుంది. అలాంటి పట్టు చీరల ఫ్రీగా వస్తున్నాయని తెలియడంతో భారీగాతరలి వచ్చారు అక్కడి మహిళలు. దీంతో అనుకున్నవాటి కంటే ఎక్కువ చీరలు తెప్పించి పంపిణీ చేశారు దాతలుతూర్పుగోదావరి జిల్లా, గోకవరంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త బీజేపీ నాయకుడు కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో దసరా కానుకగా మహిళలకు పట్టు చీరల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ విషయం తెలిసిన స్థానికంగా ఉన్న మహిళలు చీరల కోసం భారీగా తరలి వచ్చారు. అయితే ఇక్కడ 2వేల పట్టు చీరలు పంపిణీ చేయాలనుకున్న ఆయన మహిళలు భారీగా రావడంతో వాటి సంఖ్యను.. మరిన్ని చీరలు తెప్పించి ఐదువేల చీరల వరకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా ఉత్సవాల్లో అమ్మవారి హంసగా ప్రతి ఒక్క మహిళ కూడా పట్టుచీరలు ధరించి భక్తి శ్రద్ధలతో హిందూ ధార్మికతను మరింత పెంపొందించాలనే ఉద్దేశంతోనే ఈ చీరలు పంపిణీ కార్యక్రమానికి ముందడుగు వేశానంటూ కంబాల శ్రీనివాసరావు వెల్లడించారు.గత మూడు రోజుల కిందట ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా కుల మతాలకు అతీతంగా 8,000 మందికి పైగా పట్టుచీరలు పంపిణీ కార్యక్రమం చేశామని, ఇందులో భాగంగానే దసరా ఉత్సవాలకు కూడా మరో రెండు వేల మంది మహిళలకు చీరల పంపిణీ చేయడానికి శ్రీకారం చుట్టామన్నారు. బంగారు వరలక్ష్మి కానుక ద్వారా 600 మందికి బంగారు రూపంలో పంపిణీ చేసిన.. రెండు నెలలు గడవక ముందే మళ్లీ కంబాల కానుక.. వనితల వేడుక అనే కార్యక్రమం ద్వారా పట్టుచీరల పంపిణీ చేశామని తెలిపారు.మహిళల్లో ఆధ్యాత్మికంగా చైతన్యం పెంపొందించేందుకు నిరంతరం సేవ చేసుకుంటానంటూ, వారికి ఏ సహాయం కావాలన్నా కంబాల కార్యాలయం ఎప్పుడూ తెరిచి ఉంటుందని ఆయన అన్నారు. నరేంద్ర మోడీ ఆశయాలకు అనుగుణంగా పేదలకు సేవ చేయడమే తన లక్ష్యం అని ఆయన తెలిపారు. అందులో భాగంగానే ఈ కార్యక్రమాలు చేపడుతున్నానట్టు చెప్పుకొచ్చారు.

# ఉప్పు తెల్లది కాదు నల్లది వాడండి.. నల్ల ఉప్పు అద్భుతాలు చూడండి!



మనం సాధారణంగా వంటలలో ఉప్పును వాడుతాం. అయితే చాలామంది వంటలు తెల్ల ఉప్పునే వాడుతారు. కానీ తెల్ల ఉప్పు కంటే నల్ల ఉప్పు వాడటం చాలా మంచిదని నల్ల ఉప్పుతో ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని చెబుతున్నారు. అసలు నల్ల ఉప్పు, కాలా నమక్ తో ఉండేటువంటి ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటో ప్రస్తుతం తెలుసుకుందాం. నల్ల ఉప్పుతో ఆరోగ్యం నల్ల ఉప్పు ఆరోగ్యానికి చాలా మంచిది. ఆయుర్వేదంలో వివిధ ఆరోగ్య సమస్యలకు చికిత్స చేయడానికి నల్ల ఉప్పును ఉపయోగిస్తారు. భారతీయ వంటల్లో కూడా దీనికి ప్రత్యేకమైన స్థానం ఉంది. రుచిని పెంచడానికి శాకాహార వంటకాలలో ముఖ్యంగా దీనిని ఉపయోగిస్తారు. అటువంటి నల్ల ఉప్పు మన బరువు తగ్గడానికి చాలా ఉపయోగపడుతుంది. జీర్ణక్రియను మెరుగు పరచడంతో పాటు వెయిట్ లాస్ అవ్వడానికి నల్ల ఉప్పు దోహదం చేస్తుంది. నల్ల ఉప్పుతో ఈ అనారోగ్యాలకు చెక్ మన శరీరంలో ఎలక్ట్రోలైట్ సమతుల్యతను నల్ల ఉప్పు నిర్వహిస్తుంది. దీనివల్ల కండరాల నొప్పుల నుండి ఉపశమనం కలుగుతుంది. గ్యాస్, కడుపుబ్బరం మరియు అజీర్ణ సమస్యలను తగ్గించడానికి నల్ల ఉప్పు దోహదం చేస్తుంది. శరీరంలో మలబద్ధకాన్ని తగ్గించి మోషన్ నార్మల్ గా అయ్యేలా చేస్తుంది. మన పేగు కదలికలను సులభతరం చేస్తుంది. నల్ల ఉప్పు జీర్ణ ఎంజైముల విడుదలను ప్రేరేపిస్తుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడానికి సహాయపడుతుంది. వీరు నల్ల ఉప్పును ఎక్కువ వాడటం మంచిది కాదు నల్ల ఉప్పులో ఉండే ఖనిజాలు చర్మ ఆరోగ్యానికి, జుట్టు ఆరోగ్యానికి దోహదం చేస్తాయి. ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్న నల్ల ఉప్పును అధిక రక్తపోటు, మూత్రపిండాల సమస్యలు ఉన్నవారు వాడకుండా ఉంటేనే మంచిది. ఎందుకంటే నల్ల ఉప్పులో సోడియం శాతం ఎక్కువగా ఉంటుంది. దీనిని ప్రతిరోజు నుండి పావు స్పూను నుండి అర టీ స్పూన్ల మధ్య తీసుకుంటే మంచిది. తెల్ల ఉప్పు కన్నా నల్ల ఉప్పు బెస్ట్ నల్ల ఉప్పును ఎక్కువ మోతాదులో తీసుకోవడం మంచిది కాదని చెబుతారు. మనం సహజంగా ఉపయోగించే తెల్ల ఉప్పు కంటే, దీంట్లో మన ఆరోగ్యానికి దోహదం చేసే అనేక ఖనిజాలు ఉంటాయి. అందుకే నల్ల ఉప్పు తెల్ల ఉప్పు కంటే మంచిదని సిఫార్సు చేస్తారు.

# 'కిస్‌మిస్' ను మిస్ చేస్తున్నారా..? ఇలా తీసుకుంటే బోలెడు లాభాలు..!



ఇంట్లో సేమియా, పాయసం, పరమాన్నం.. ఇలా ఏం చేసినా అందులో కిస్‌మిస్(ఎండు ద్రాక్ష) ను వేయడం మనకు అలవాటుగా ఉంటుంది. అయితే వీటిని తింటే బరువు పెరుగుతామేమోనన్న భయంతో కొంతమంది ఉంటారు. అయితే ఇవి ఆరోగ్యానికి ఎంతో అవసరం అని వైద్యులు చెబుతున్నారు. ఎండుద్రాక్షలో ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయని అంటున్నారు. కిస్ మిస్ లో ఫైబర్, ప్రోటీన్లు, మెగ్నీషియం, మాంగనీస్, కాపర్ వంటి పోషకాలు ఉంటాయి.. ఇవి ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయని వైద్యులు చెబుతున్నారు. కిస్ మిస్ లో విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉండంటం ద్వారా ఇవి శరీరానికి తక్షణ శక్తిని అందిస్తాయి అలాగే అనారోగ్యాలను నివారిస్తాయని వైద్యులు చెబుతున్నారు. ఎండు ద్రాక్షను నానబెట్టి తినడం వల్ల గుండె ఆరోగ్యానికి మంచిదని, రోగ నిరోధక శక్తి పెరుగుతుందని నిపుణులు సూచిస్తున్నారు. కిస్ మిస్ సాధారణంగా తీపిగా ఉంటాయి. కాబట్టి వీటిని లడ్డూలు, పాయసం, స్వీట్స్ తయారీలో వాడతారు. అలాగే వీటిని రాత్రి నానబెట్టుకుని పరగడుపున తీసుకోవడం ద్వారా అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని వైద్యులు వివరిస్తున్నారు. కిస్ మిస్ లో ఐరన్ శాతం కూడా ఎక్కువగా ఉంటుంది. అందువల్ల దీన్ని తీసుకోవడం వల్ల హిమోగ్లోబిన్ స్థాయిలు పెరుగుతాయి. ఇక పొటాషియం, ఫైటో న్యూట్రియంట్లు, యాంటీ ఆక్సిడెంట్లూ ఎండ ద్రాక్షలో ఎక్కువగానే ఉంటాయని వైద్యులు చెబుతున్నారు. అలాగే క్రమం తప్పకుండా వ్యాయామాలు చేసే అలవాటు ఉన్న వారు కిస్‌మిస్ తీసుకుంటే అలసట రాదట. ఆకలిగా ఉన్నప్పుడు కిస్‌మిస్ తింటే తక్షణ శక్తిని పొందొచ్చని వైద్యులు వివరిస్తున్నారు.

# పచ్చి పల్లీలను తింటున్నారా? అయితే ఇది మీ కోసమే!



చాలామంది పల్లీలను ఇష్టంగా తింటారు. కొందరు వేరు శనగ గింజలను ఉడకబెట్టుకుని తింటే, కొంతమంది వేయించుకొని తింటారు. మరికొంతమంది పచ్చివే ఇష్టంగా తింటారు. అసలు పచ్చి పల్లీలు తినడం మంచిదేనా? పల్లీలు తింటే ఏమవుతుంది? అనేది ప్రస్తుతం మనం తెలుసుకుందాం. పచ్చి పల్లీల లో బోలెడు పోషకాలు ఉంటాయి. ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. పల్లీలలో ముఖ్యంగా విటమిన్ ఈ ఉంటుంది. మెగ్నీషియం, ఫాస్ఫరస్, ఫైబర్ , యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. పచ్చి పల్లీలు తింటే ఈ లాభాలు పచ్చి పల్లీలను తినడం మంచిదే. పచ్చి పల్లీలను తినడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. పచ్చి పల్లీలను తినడం వల్ల ఇందులో ఉండే మోనోసాచురేటెడ్ ఫ్యాట్స్ చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించి రక్తనాళాలను ఆరోగ్యంగా ఉంచడానికి దోహదం చేస్తుంది. పచ్చి పల్లీలతో ఎముకల బలం పెరుగుతుంది. పల్లీలు మన ఎముకలను లోపల నుండి బలోపేతం చేస్తాయి. పల్లీలతో బరువుకు, ఏజింగ్ సమస్యలకు చెక్ పల్లీలలో ఉండే ఫైబర్ కారణంగా ఆకలి నియంత్రణలోకి వస్తుంది. ఫలితంగా మనం బరువును కూడా తగ్గవచ్చు. పల్లీలు వృద్ధాప్యం దరిచేరకుండా నిత్య యవ్వనం తో ఉండేలా చేస్తాయని కొంతమంది చెబుతారు. వయసు మీద పడ్డట్టు కనిపించకుండా, శరీరం పైన ముడతలు రాకుండా నున్నగా ఉంచేలా పల్లీలు చేస్తాయి. పల్లీలను పరిమిత మోతాదులో తింటే డయాబెటిస్ కంట్రోల్ లోకి వస్తుంది. ముఖ్యంగా ఇది మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఉపయోగపడుతుంది. పల్లీలు ఎక్కువ తింటే అనవసరమైన రోగాలు అయితే పచ్చి పల్లీలను తినడం మంచిదే అయినప్పటికీ వీటిని ఎక్కువ మోతాదులో తినడం మాత్రం మంచిది కాదు . పచ్చి పల్లీలను అధికంగా తింటే అనవసరమైన ఇబ్బందులు వస్తాయి. పచ్చి పల్లీలను అధికంగా తినడం వల్ల బరువు పెరిగే సమస్య వస్తుంది. జీర్ణ సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. పల్లీలు తింటే ఇలానే తినాలి అలర్జీలతో బాధపడేవారు పచ్చి వేరుశనగ గింజలను తినకుండా ఉంటేనే మంచిది. ఒకవేళ తినాలనుకుంటే నానబెట్టి లేదా ఉడికించి తింటే మంచిది. మొత్తం మీద పల్లీలను ఏ రూపంలో తీసుకున్నా ఆరోగ్యమే కాబట్టి నిరభ్యంతరంగా పల్లీలను తినవచ్చు. కాకుంటే పరిమిత మోతాదులో తినడమే ముఖ్యం. పరిమిత మోతాదులో తినకుంటే బరువు పెరిగే ప్రమాదం ఉంటుంది.

# మటన్ పాయ సూప్.. తాగితే మామూలు శక్తి కాదు!

మటన్ తో చేసిన చాలా పదార్థాలు మన శరీరానికి బలాన్ని ఇస్తాయి. మటన్ తో చేసిన సూప్స్ అంతే బలాన్ని ఇస్తాయి. మొఘల్ కాలంలో వారు అధిక ప్రాధాన్యత ఇచ్చిన మటన్ మరాగ్ సూప్ ఎంతయితే మన శరీరానికి బలం ఇస్తుందో.. మటన్ పాయ సూప్ కూడా మన శరీరానికి బలాన్ని ఇస్తుంది. ఈరోజు మనం గొర్రె లేదా మేక ఎముకలతో తయారుచేసే మటన్ పాయ సూప్ గురించి తెలుసుకుందాం. మటన్ పాయా సూప్ లో ఫుల్ పోషకాలు మటన్ పాయ సూప్ యొక్క ఆరోగ్య ప్రయోజనాలను గురించి తెలుసుకుందాం. మటన్ పాయ సూప్ గొర్రె లేదా మేక కాళ్ల నుండి చేసే ఒక సాంప్రదాయమైన వంటకం. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాలలో దీనిని చాలామంది ఇష్టపడతారు. మటన్ పాయ సూప్ లో ప్రోటీన్లు, కొల్లాజిన్, విటమిన్ ఏ, విటమిన్ బి, విటమిన్ సి, మరియు ఖనిజాలు సమృద్ధిగా ఉంటాయి. ఏనుగంత బలం!" మటన్ పాయా సూప్ తో బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు ఇది మనకు అనేక రకాలుగా ఆరోగ్య ప్రయోజనాలను ఇస్తుంది. గొర్రె లేదా మేక కాళ్ళను అల్లం వెల్లుల్లి, పసుపు, ఉప్పు, కారం, గరం మసాలా వంటి వాటితో కలిపి మెత్తగా ఉడికించి ఈ సూప్ ను తయారు చేస్తారు. ఈ



సూప్ మన కీళ్ల ఆరోగ్యానికి ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ సూప్ ని తీసుకోవడం వల్ల మన శరీరంలో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది." మటన్ పాయా సూప్ మటన్ పాయ సూప్ తో మన చర్మ ఆరోగ్యం తో పాటు, జుట్టు ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. దీనిలో కొల్లాజెన్ అధికంగా ఉండటం వల్ల ఇది మన స్కిన్ ముడతలు రాకుండా కాపాడుతుంది. చర్మ ఆరోగ్యానికి దోహదం చేస్తుంది. మన జుట్టును బలంగా చేస్తుంది. మటన్ పాయ సూప్ లో కీళ్ల ఆరోగ్యానికి మేలు చేసే కొల్లాజెన్ ఉంటుంది. దీంతో కీళ్ల నొప్పులు తగ్గడానికి ఇది దోహదం చేస్తుంది. మటన్ పాయా సూప్ తో ఈ లాభాలు అయితే ఇది మీ కోసమే!" మటన్ పాయ సూప్ మన జీర్ణ ఆరోగ్యానికి కూడా ఎంతో మంచిది. మన శరీరానికి శక్తిని అందించడమే కాకుండా జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. బలహీనంగా ఉన్నవారు మటన్ పాయ సూప్ తాగితే వారి బలహీనత తగ్గుతుంది. శరీరానికి సత్వరం శక్తిని అందించి మన శరీరానికి కావలసిన పోషకాలను మటన్ పాయ సూప్ అందిస్తుంది. మటన్ పాయ సూప్ ఎముకలకు బలాన్ని ఇస్తుంది. గొప్ప గుణాలు ఉన్న మటన్ పాయ సూప్ టేస్ట్ చేయండి ముఖ్యంగా బోన్ ఫ్యాక్చర్ అయిన వారు ఈ సూప్ తాగితే త్వరగా కోలుకుంటారని చెబుతారు. అంతేకాదు దగ్గు, జలుబు వంటి సాధారణ అనారోగ్యాల నుండి కూడా ఇది ఉపశమనం కలిగిస్తుంది. శస్త్ర చికిత్సలు చేసిన వారికి కూడా ఈ మటన్ పాయ సూప్ చాలా హెల్దీ అని చెబుతారు. మరి ఇన్ని గొప్ప గుణాలున్న మటన్ పాయ సూప్ మర్చిపోకుండా తయారు చేసుకుని తాగేయండి.

# రంగులు వద్దు.. జుట్టును నల్లబరిచే ఈ ఆయుర్వేదిక్ నూనె తయారు చేసుకుని వాడండి!


చాలామందికి చిన్న వయసులోనే జుట్టు తెల్ల పడిపోతుంది. ఇది ప్రస్తుత సమాజంలో అతిపెద్ద సమస్య. చిన్న పెద్ద తేడా లేకుండా జుట్టు తెల్లబడే సమస్యతో ఇబ్బంది పడుతున్న వారి సంఖ్య రోజు రోజుకి పెరుగుతుంది. ఇక తెల్ల జుట్టు సమస్య వచ్చినవారు మార్కెట్లో దొరికిన రకరకాల రంగులను వినియోగిస్తూ జుట్టు రంగును మారుస్తున్నారు. అయితే జుట్టు రంగు మార్చడానికి మార్కెట్లో దొరికే కలర్స్ ఉపయోగించాల్సిన అవసరం లేదు. జుట్టు కోసం ఇంట్లోనే తయారు చేసుకునే ఆయిల్ ఇంట్లోనే ఒక ఆయుర్వేదిక్ ఆయిల్ తయారు చేసుకుని దానిని ఒక క్రమ పద్ధతిలో వాడితే మంచి రిజల్ట్స్ ఉంటుందని చెబుతున్నారు ఆయుర్వేద వైద్య నిపుణులు. జుట్టు నల్లబడటానికి మనం ఇంట్లోనే కొన్ని వస్తువులతో ఆయిల్ ను తయారు చేసుకోవచ్చు. జుట్టును నల్లబరిచే ఆయిల్ తయారు చేసుకోవడానికి మనకు కరివేపాకు, ఎండిపోయిన ఉసిరికాయ ముక్కలు లేదా ఉసిరి పొడి, బృంగరాజ్, కొబ్బరి నూనె కావాలి. మరిన్ని కనుగొనండి సహజ ఆయిల్స్ నూనె ఆయుర్వేదిక్ హెయిర్ ట్రీట్మెంట్ సహజ హెయిర్ కలరింగ్ వీటితో జుట్టు నల్లబడే ఆయిల్ ముందుగా కొబ్బరి నూనెను తీసుకొని అందులో ఉసిరి పొడి, బృంగరాజ్ చూర్ణం, కరివేపాకు పొడి వేసి నూనెను బాగా మరిగించాలి. కరివేపాకు, బృంగరాజ్, ఉసిరి లోని జుట్టుకు మేలు చేసే మంచి గుణాలన్నీ నూనెలోకి దిగుతాయి. ఆ తర్వాత దీనిని వడపోసి బాటిల్లో స్టోర్ చేసుకోవాలి. ప్రతిరోజు రాత్రి పడుకునే ముందు ఈ నూనెను తలకు రాసుకుని, ఉదయాన తలస్నానం చేయాలి. ఇలా చేస్తే కుదుళ్ల నుండి జుట్టు నల్లబడుతుంది. నూనెలో ఇవి కూడా యాడ్ చెయ్యండి జుట్టుకు నూనెను అప్లై చేసుకునే ముందు కాస్త గోరువెచ్చగా చేసి అప్లై చేస్తే మరింత మెరుగైన ఫలితం ఉంటుంది. తెల్ల జుట్టుని నల్లగా మార్చడంలో ఉసిరి ఎంతో బాగా పనిచేస్తుంది. ఉసిరిలో ఉండే విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు జుట్టుకు తగిన పోషణను ఇచ్చి జుట్టు రంగును పునరుద్ధరిస్తాయి. కరివేపాకులో మెలనిన్ ఉంటుంది. విటమిన్ బి కూడా పుష్కలంగా ఉంటుంది. ఇది జుట్టు కుదుళ్ళు తెల్లబడకుండా కాపాడుతుంది. వీటితో తెల్ల జుట్టు నల్లగా కరివేపాకులో బీటా కెరోటిన్ పుష్కలంగా ఉండటం వల్ల జుట్టు రాలడం కూడా తగ్గుతుంది. ఇక బృంగరాజ్ లో జుట్టుకు మేలు చేసే ఎన్నో ఆయుర్వేద గుణాలు ఉంటాయి. జుట్టు కుదుళ్లను బలోపేతం చేయడానికి, చుండ్రును తగ్గించడానికి, తెల్ల జుట్టును నల్లగా మార్చడానికి బృంగరాజ్ ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ నూనె తయారు చేసుకుని వాడండి కొబ్బరి నూనెలో జుట్టుకు మేలు చేసే ఎన్నో పోషకాలు ఉంటాయి. కొబ్బరి నూనె జుట్టును హైడ్రేటెడ్ గా ఉంచుతుంది. దీనిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు, లారిక్ ఆమ్లం జుట్టుకు మేలు చేస్తాయి. ఇన్ని మంచి లక్షణాలు ఉన్న వీటితో తయారుచేసిన ఈ నూనె మీ తెల్ల జుట్టును నల్లబరచటమే కాకుండా, జుట్టు బాగా పెరగడానికి కూడా దోహదం చేస్తుంది.




# 'నాన్? స్టిక్' పాత్రలు వాడకంపై వైద్యులు ఏం చెబుతున్నారు..?

ప్రస్తుతం పతి ఇంట్లో నాన్ స్టిక్ వంట గిన్నెలు వాడుతున్నారు. నాన్ స్టిక్ లో కూరగాయలు మాడిపోవడం, రుచి తగ్గిపోవడం జరగదు. అలాగే ఈ పాత్రలు శుభ్రం చేసుకోవడానికి కూడా సులువుగా, సౌకర్యవంతంగా ఉంటాయి. అందుకే ఇటీవలి కాలంలో ప్రతి ఇంట్లో నాన్ స్టిక్ పాత్రలు వాడుతున్నారు. అయితే నాన్ స్టిక్ పాన్ లు వాడడం అంత మంచిది కాదని వైద్యులు చెబుతున్నారు. నాన్ స్టిక్ ప్యాన్ ల మీద పాలిటెట్రాఫ్లోరోఎథిలిన్ అనే పదార్థంతో పూత పూసి ఉంటుంది. ఆహారం అంటకుండా, వేడిని తట్టుకోవడానికి ఇది ఉపయోగపడుతుంది. అలాగే టెఫ్లాన్ నేరుగా క్యాన్సర్ కారకం కాదని నిపుణులు చెబుతున్నారు. అధిక ఉష్ణోగ్రతల వద్ద ఈ ఖుఈఇ పెర్ఫ్లోరోక్టానోయిక్ యాసిడ్ తో సహా విషపూరిత పొగలను విడుదల చేస్తుందని స్పష్టం చేస్తున్నారు. ఈ పొగలు "పాలిమర్ ఫ్యూమ్ ఫీవర్" అని పిలిచే ఫ్లూ లాంటి లక్షణాలకు దారితీయవచ్చని చెబుతున్నారు. మరిన్ని కనుగొనండి ఆరోగ్యం వీడియో వార్తా సేవలు జ్యోతిష్యం సేవ ప్రయాణ చిట్కాలు వ్యాపార వార్తా సేవలు ' టెఫ్లాన్?ఖఈూం వాడిన పాన్?లను ఉపయోగిస్తే లివర్, కిడ్నీ, టెస్టిస్ క్యాన్సర్లు, థైరాయిడ్ పనితీరు, పిల్లల్లో ఎదుగుదల వంటి వాటిపై ప్రభావం చూపుతుందని వైద్యులు చెబుతున్నారు. అంతేకాక పాన్ లపై కోటింగ్ ఆహారంలో కలిసి జీర్ణ సమస్యలకు దారి తీసే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు.






# రామ్ లిరిక్స్.. ఎంతో క్యూట్ గా పాడిన భాగ్యశ్రీ!



యంగ్ బ్యూటీ భాగ్యశ్రీ బోర్సే గురించి ఎంత చెప్పినా తక్కువే. యూత్ కలల రాణిగా మారిన అమ్మడు.. మాస్ మహారాజా రవితేజ మిస్టర్ బచ్చన్ మూవీతో మంచి ఫేమ్ సంపాదించుకుంది. సినిమాలో యాక్టింగ్, గ్లామర్ కు అంతా ఫిదా అయ్యారు. తెలుగులో డెబ్యూ మూవీతోనే యువతలో స్పెషల్ క్రేజ్ ఆమె సొంతమైందనే చెప్పాలి. సినిమా అనుకున్నట్లు రాణించకపోయినా.. భాగ్యశ్రీకి ఫేమ్ మాత్రం మామూలుగా రాలేదు. వరుస ఆఫర్స్ ఆమె సొంతమయ్యాయి. రీసెంట్ గా టాలీవుడ్ స్టార్ హీరో విజయ్ దేవరకొండ లీడ్ రోల్ లో వచ్చిన కింగ్ డమ్ లో నటించింది అమ్మడు. కానీ సినిమాలో చేసిన రోల్ కు అంతగా ప్రాధాన్యత లేకపోవడంతో భాగ్యశ్రీ బోర్సేకు కలిసి రాలేదు. ఇప్పుడు ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేనితో ఆంధ్రా కింగ్ తాలూకా మూవీ చేస్తున్న విషయం తెలిసిందే. మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి మూవీ ఫేమ్ పి.మహేష్ బాబు దర్శకత్వంలో భాగ్యశ్రీ ఫిమేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. కాలేజీ అమ్మాయిగా కనిపించనుండగా.. ఇప్పటికే ఆమెకు సంబంధించిన లుక్స్ మంచి రెస్పాన్స్ అందుకున్నాయి. అయితే ఆ సినిమాకు గాను.. రామ్ తనలోని రైటర్ ను పరిచయం చేశారు. 'నువ్వుంటే చాలే' పాటకు లిరిక్స్ అందించగా.. వివేక్, మెర్విన్ ట్యూన్ కంపోజ్ చేశారు. స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ ఆ సాంగ్.. పాడగా ఇప్పటికే చార్ట్ బస్టర్ గా నిలిచింది. మ్యూజిక్ లవర్స్ ను విపరీతంగా ఆకట్టుకుంది. ట్రెండింగ్ లో కూడా నిలిచింది. ఇప్పుడు ఆ పాటను భాగ్యశ్రీ బోర్సే పాడారు. బ్యాక్ గ్రౌండ్ లో ఆ బ్లాక్ బస్టర్ మెలోడీ సాంగ్ ప్లే అవుతుంటే.. లిరిక్స్ ను ఎంతో అందంగా ఆలపించింది. అందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. సో క్యూట్ అని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. ముద్దుముద్దుగా పాడిందని చెబుతున్నారు. అదే సమయంలో రామ్ లిరిక్స్ రాసిన సాంగ్ ను భాగ్యశ్రీ ఆలపించడం గమనార్హం. మొత్తానికి ఈ మ్యాటర్ కూడా నెట్టింట చక్కర్లు కొడుతోంది. ఎందుకంటే రామ్, భాగ్యశ్రీ రిలేషన్ షిప్ లో ఉన్నట్లు కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో ఊహాగానాలు చక్కర్లు కొడుతున్నాయి. దానిపై ఇప్పటి వరకు ఇద్దరూ ఎక్కడా స్పందించి క్లారిటీ ఇవ్వలేదు. ఓసారి భాగ్యశ్రీ పరోక్షంగా రెస్పాండ్ అయ్యారు.



# అభిమానుల కోరిక.. ప్రభాస్ ఏమంటాడో?

'కల్కి 2' నుంచి బాలీవుడ్ నటి దీపికా పదుకొణే నిష్క్రమించిన సంగతి తెలిసిందే. దీంతో అమ్మడు పోషించిన తులసి పాత్రను ఏ నటితో భర్తీ చేస్తారు? అన్నది ఆసక్తికరంగా మారింది. పాన్ ఇండియా ప్రాజెక్ట్ కాబట్టి ఏ నటిని తీసుకున్నా ఆ రేంజ్ నటినే తీసుకోవాలి. కొత్త వారిని తీసుకునే పరిస్థితి లేదు. అలా చూసుకుంటే బాలీవుడ్ నటీమ ణులే కనిపిస్తున్నారు. కానీ మేకర్స్ మాత్రం ఈసారి వాళ్లకంటే బాగా తెలిసిన వారికే ఛాన్స్ ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇది పూర్తిగా దర్శకుడు నాగ్ అశ్విన్ నిర్ణయం మీదనే ఆధారపడి ఉంది. ఈ ప్రాజెక్ట్ కి కర్త, కర్మ, క్రియ అన్నీ ఆయనే. హీరో..నిర్మాత ముఖ్యమే అయినా ఇద్దరు నాగీని దాటి వెళ్లరు. ఆయన మాట కాదనలేరు. కాబట్టి ఏ హీరోయిన్ ని ఎంపిక చేయాలి? అన్నది అతడి నిర్ణయమే. పైగా ఇలాంటి విషయాల్లో ప్రభాస్ కూడా పెద్దగా కల్పించుకోడు. మేకర్స్ నిర్ణయానికే కట్టుబడి పని చేస్తారు. కానీ ఈ సినిమా హీరోయిన్ విషయంలో మాత్రం డార్లింగ్ చొరవ తీసుకుంటేనే బాగుంటుది? అన్న అభిప్రాయం అభిమానుల నుంచి వ్యక్తమవుతోంది. అనుష్క ఓ ఆప్షన్: ప్రభాస్ కి పర్ఫెక్ట్ జోడీగా అనుష్క శెట్టి మాత్రమే సరితూగుతుందని ఇంకెవ్వరు సాటి రాలేరని..ఈ నేపథ్యంలో ఆమెనే తీసుకుంటే బాగుంటుందని ఫ్యాన్స్ కోరుతున్నారు. సినిమాలో సుమతి పాత్ర కూడా గర్భవతిగా కనిపి స్తుంది. ప్రస్తుతం అనుష్క రూపంలో కొన్ని రకాల మార్పులున్న నేపథ్యంలో సుమతి పాత్రకు పక్కాగా సరిపో తుందంటున్నారు. 'బాహుబలి' సినిమాతో పాన్ ఇండియాలో కూడా ఆమెకు గుర్తింపు ఉండటంతో ఆమెని మించిన నటిని



వెతకడం అంటే? సమయం వృదాగానే భావిస్తున్నారు. డార్లింగ్ మాట కాదంటరా: కానీ ఇక్కడ అనుష్క ఎంటర్ అవ్వాలంటే రెండు జరగాలి. ఒకటి నాగీ ఆమె విషయంలో పూర్తి సంతృప్తిగా ఉండి పిలివగలగాలి. అలా కాకపోతే? ప్రభాస్ అనుష్క పేరును సజెస్ట్ చేయాలి. డార్లింగ్ రికమండీషన్ అంటే నాగీ కూడా అంత తేలిగ్గా కొట్టి పారేయలేరు. తాను కూడా పరిశీలనలోకి తీసుకుంటారు. అవసరమైతే లుక్ టెస్టులు చేసి అన్ని రకాలుగా ఫిట్ అనుకుంటే? తీసుకొవొచ్చు. లేదా హోల్డ్ లో పెట్టొచ్చు. ఎవరు సెట్ కాని పరిస్థితుల్లో అనుష్కను మళ్లీ పున:పరిశీలన చేసి తీసుకునే అవకాశం ఉంటుంది.

# కాంతార చాప్టర్ 1 ట్రైలర్: మరో ప్రపంచంలో ఈశ్వర రూపం




దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కాంతార సినిమా 400 కోట్లతో పాన్ ఇండియా లెవెల్లో సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఇక ఆ తర్వాత అదే కథను కొనసాగిస్తూ రిషబ్ శెట్టి కాంతార ప్రపంచాన్ని మరింత లోతుగా కొత్త రహస్యాలను చూపించబోతున్నట్టుకు అర్థమవుతుంది. కాంతార చాప్టర్ 1గా రానున్న కొత్త సినిమా మీద ప్రేక్షకుల్లో అంచనాలు గట్టిగానే ఉన్నాయి. మొదటి భాగం ఊహించని విజయం సాధించడంతో ఈసారి ఏ రేంజ్‌లో చూపిస్తాడోనని అభిమానులందరూ వెయిటింగ్‌లో ఉన్నారు. ఇక లేటెస్ట్ గా రిలీజ్ అయిన ట్రైలర్ మాత్రం ఆ అంచనాలకు రెట్టింపు క్రేజ్ తెచ్చిపెట్టింది. దాదాపు మూడు నిమిషాల నిడివి ఉన్న ఈ ట్రైలర్ మొదలైన దగ్గర నుంచి చివరి వరకు మరో కొత్త ప్రపంచాన్ని హైలెట్ చేసింది. "నాన్న ఎందుకు ఇక్కడే మాయమయ్యాడు?" అనే ప్రశ్నతో మొదలై, ప్రతి షాట్ కూడా ఎమోషన్‌తో ఉండేలా జాగ్రత్త పడ్డట్లు తెలుస్తోంది. లేటెస్ట్ పై కాంట్రవర్సీ ముఖ్యంగా నేటివిటీ టచ్‌తోపాటు ఎమోషనల్ లేయర్స్ యాడ్ చేయడం వలన విజువల్స్ మరింత కనెక్ట్ అయ్యే అవకాశం ఉంది. ఇక అజినిష్ సాలిడ్ బిజీఎమ్ కూడా బాగానే హైలెట్ అయ్యింది. రిషబ్ శెట్టి లుక్, ప్రెజెన్స్ ఈసారి కూడా హైలైట్ అయ్యాయి. లోకల్ కల్చర్, దేవుడిపై నమ్మకం, సామాజిక అన్యాయం, తిరుగుబాటు అన్నీ కలిపి ఒకే ఫ్రేమ్‌లో చూపించారు. చివర్లో ఈశ్వరుడు ఉన్నాడు అంటూ చూపించిన షాట్ మాత్రం వైబ్ క్రియేట్ చేసేలా ఉంది. గతంలో కాంతారలో సాదాసీదా కథకు దైవికతను జోడించి వేరే స్థాయిలోకి తీసుకెళ్లిన రిషబ్ ఈసారి మరింత లోతుగా వెళ్ళాడని అనిపిస్తోంది. ప్రొడక్షన్ విల్యూస్ ఈ ట్రైలర్‌కి మరో లేయర్ జోడించాయి. హంబలే ఫిలింస్ ఖర్చుకు వెనకాడలేదని ప్రతి ఫ్రేమ్‌లో స్పష్టంగా కనిపిస్తోంది. అజనీష్ లోకనాథ్ ఇచ్చిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ కూడా విజువల్స్‌ని మరో లెవెల్‌కి తీసుకెళ్లింది. ఆర్ట్, కెమెరా వర్క్, లైటింగ్ అన్నీ కలిపి ఒక పెద్ద కాన్వాస్‌ను ఆవిష్కరించాయి. తెలుగులో ఈ సినిమాను గీత ఆర్ట్స్ రిలీజ్ చేస్తుండగా, నైజాంలో మైత్రి మూవీ మేకర్స్ డిస్ట్రిబ్యూషన్ బాధ్యతలు చేపట్టారు. సౌత్ మార్కెట్‌తో పాటు నార్త్ ఇండియా, ఓవర్సీస్‌లోనూ ఈ సినిమా సునామీలా దూసుకెళ్తుందని ట్రేడ్ టాక్ వినిపిస్తోంది. ట్రైలర్ ద్వారా సినిమాను గట్టిగానే హైలెట్ చేశారు.

# వెంకీ–గురూజీ డేట్ లాక్డ్!

సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో సీనియర్ హీరో విక్టరీ వెంకటేష్ బ్లాక్ బస్టర్ అందుకున్నారు. ఆ సినిమాతో వెంకీ తన కెరీర్లోనే బిగ్గెస్ట్ హిట్ ను ఖాతాలో వేసుకున్నారు. సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో వచ్చిన సక్సెస్‌ను జాగ్రత్తగా కాపాడుకోవాలని చూస్తున్న వెంకీ, ఈ నేపథ్యంలో తర్వాతి సినిమా విషయంలో ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటున్నట్టు తెలుస్తోంది. త్రివిక్రమ్ తో వెంకీ మూవీ అందులో భాగంగానే వెంకీ, తన తర్వాతి సినిమాను మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ దర్శకత్వంలో చేయడానికి ప్లాన్ చేసుకున్నారు. ఇప్పటికే పూజా కార్యక్రమాలను ముగించుకున్న ఈ సినిమాపై మంచి అంచనాలే ఉన్నాయి. దానికి కారణాలు లేకపోలేదు. గతంలో వెంకీ, త్రివిక్రమ్ కలయికలో నువ్వు నాకు నచ్చావ్, మల్లీశ్వరి లాంటి సినిమాలు వచ్చాయి.. లేటెస్ట్ పై కాంట్రవర్సీ సూపర్ హిట్ కాంబినేషన్ గా వెంకీ– త్రివిక్రమ్ కాంబో ఆ రెండు సినిమాలూ సూపర్‌హిట్లుగా నిలిచిన విషయం తెలిసిందే. అయితే త్రివిక్రమ్ ఆ సినిమాలకు వర్క్ చేసింది నిజమే కానీ అది డైరెక్టర్ గా కాదు. రైటర్ గా మాత్రమే. త్రివిక్రమ్ డైరెక్టర్ అయ్యాక మాత్రం ఇప్పటివరకు వెంకీతో కలిసి సినిమా చేసింది లేదు. మళ్లీ ఇన్నేళ్లకు వారి కాంబినేషన్ లో సినిమా రానుండటం, దానికి త్రివిక్రమ్ దర్శకత్వం వహించనుండటంతో ఈ ప్రాజెక్టుపై అందరికీ మంచి అంచనాలున్నాయి. వెంకీ77 లేటెస్ట్ అప్డేట్ ఏంటంటే.. వెంకీ కెరీర్లో 77వ సినిమాగా తెరకెక్కనున్న ఈ మూవీ గురించి ప్రస్తుతం ఓ అప్డేట్ వినిపిస్తోంది. వెంకీ77 అక్టోబర్ 6 నుంచి సెట్స్ పైకి వెళ్లి రెగ్యులర్ షూటింగ్ జరుపుకోనుందని, మొదటి షెడ్యూల్ హైదరాబాద్ లోనే జరగనుందని సమాచారం. హారికా హాసినీ క్రియేషన్స్ బ్యానర్ నిర్మిస్తున్న ఈ సినిమా ఫ్యామిలీ ఎంటర్టైనర్ గా రూపొందనుండగా, ఈ మూవీలో శ్రీనిధి శెట్టి హీరోయిన్ గా నటించే అవకాశముందని ఇన్‌సైడ్ టాక్. అయితే హీరోయిన్ విషయంలో మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.


# ట్రైలర్ లీక్.. అసలు ప్లాన్ ఏంటీ?

: టాలీవుడ్ పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ లీడ్ రోల్ నటించిన ఓజీ మూవీ ఇప్పుడు రిలీజ్ కు సిద్ధమవుతున్న విషయం తెలిసిందే. ముంబై బ్యాక్ డ్రాప్ లో గ్యాంగ్ స్టర్ డ్రామాగా రూపొందుతున్న ఆ సినిమా.. సెప్టెంబర్ 25వ తేదీన విడుదల కానుంది. ప్రమోషన్స్ లో భాగంగా రీసెంట్ గా మేకర్స్ ఓజీ కాన్సర్ట్ పేరుతో ఈవెంట్ ను నిర్వహించారు. హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో ఆ కార్యక్రమం జరగ్గా.. బీభత్సమైన వర్షం తీవ్రంగా దెబ్బేసింది. దీంతో ఫ్యాన్స్ నిరాశపడ్డారు. కానీ పవన్ మాత్రం తన స్పీచ్ అండ్ స్వాగ్ తో అదరగొట్టారు. అదే సమయంలో తన అభిమానుల కోసం ట్రైలర్ ప్లే చేయించారు. నిజానికి ఓజీ మూవీ ట్రైలర్.. ఆదివారం ఉదయమే విడుదల కావాల్సి ఉంది. లేటెస్ట్ పై కాంట్రవర్సీ కానీ మేకర్స్ రిలీజ్ చేయలేదు. ఈవెనింగ్ ఈవెంట్ లో విడుదల చేస్తారని అంతా అనుకున్నారు. కానీ అందుకు కూడా మేకర్స్ సిద్ధంగా లేరు. దీంతో ఏమైందని పవన్ కళ్యాణ్ వేదికపైనే ఆరా తీయగా.. డీఐ వర్క్ చేయాలని, స్పెషల్ ఎఫెక్ట్స్ ఇంకా కొన్ని పెండింగ్ లో ఉన్నాయని దర్శకుడు సుజీత్, మ్యూజిక్ డైరెక్టర్ తమన్ తెలిపారు. కానీ పవర్ స్టార్ మాత్రం కచ్చితంగా రిలీజ్ చేయాలని పట్టుబట్టి వేదికపై ప్లే చేశారు. అయితే ట్రైలర్ అదిరిపోయిందని చెప్పాలి. ఫ్యాన్స్ తోపాటు సినీ ప్రియులను విపరీతంగా ఆకట్టుకుంది. ముఖ్యంగా చివరి షాట్ అయితే ఓ రేంజ్ లో ఉంది. పవన్ కళ్యాణ్ ఎంట్రీ, ఆయన డైలాగ్స్ అందరినీ కంప్లీట్ గా ఫిదా చేసేశాయి. అయితే ట్రైలర్ ను మేకర్స్ ఇంకా అఫీషియల్ గా మాత్రం రిలీజ్ చేయలేదు. ఎప్పుడు చేస్తారో ఎలాంటి ప్రకటన కూడా ఇవ్వలేదు. కానీ ఇప్పుడు సోషల్ మీడియాలో ట్రైలర్ వీడియోస్ ఫుల్ గా ట్రెండ్ అవుతున్నాయి. నిన్నటి ఈవెంట్ లో ప్లే చేసినప్పుడు.. అనేక మంది తమ మొబైల్స్ లో రికార్డ్ చేసి నెట్టింట లీక్ చేశారు. దీంతో ట్రైలర్ కు సంబంధించిన వీడియోలు తెగ చక్కర్లు కొడుతున్నాయి. ఫుల్ కిక్ ఇచ్చేలా ట్రైలర్ ఉందని చెబుతున్నారు. బ్లాక్ బస్టర్ ట్రైలర్ కట్ అని కొనియాడుతున్నారు. కంప్లీట్ వర్క్ కాకపోవడంతో కాస్త క్వాలిటీ మాత్రం తక్కువగా ఉందని చెప్పాలి. మరి మేకర్స్ హెచ్ డీ క్వాలిటీలో ట్రైలర్ ను సోషల్ మీడియాలో అధికారికంగా ఎప్పుడు రిలీజ్ చేస్తారో వేచి చూడాలి.



# ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి

## తొలిరోజు బాలా త్రిపురసుందరిగా అమ్మవారు
## భారీగా తరలివచ్చిన భక్తులు



విజయవాడ,సెప్టెంబర్22: వియవాడ ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి వేడుకులు అంగరంగ వైభవంగా ప్రారంభం అయ్యాయి. కనకదుర్గమ్మ తొలిరోజు శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవి అలంకారంలో దర్వనమిచ్చారు. సనాతన ధర్మ సంప్రదాయంలో శక్తి ఆరాధనకు ప్రత్యేక స్థానం ఉంది. ఆ శక్తి రూపాల్లో అత్యంత పవిత్రం.. శ్రీ బాలా త్రిపురసుందరి దేవి. అమ్మవారు శ్రీ విద్యా ఉపాసనలో బాలరూపిణి తల్లి స్వరూపంగా, విశ్వాన్ని కాపాడే కరుణామయి శక్తిగా ఆరాధించబడుతున్నారు. బాలా త్రిపురసుందరి దేవి చిన్న వయసులోనూ సర్వజ్ఞత, సర్వశక్తులను కలిగి ఉన్న దివ్యరూపిణి. అమ్మవారి రూపం బాలిక వలె సుందరంగా ఉండటమే కాక, ఆ రూపంలో అంతులేని దైవ గాంభీర్యం నిక్షిప్తమై ఉంటుంది. త్రిపురసుందరి అనే పదమే మూడు లోకాలను తన సౌందర్యం, శక్తి, కరుణతో ఆకర్షించే తల్లిని సూచిస్తుంది. భక్తుల జీవితంలో సౌఖ్యం, ఐశ్వర్యం, జ్ఞానం ప్రసాదించడమే ఈ అమ్మవారి అవతారం లక్ష్యం. ప్రత్యేకంగా బాలరూపంలో దర్శనమివ్వడం ద్వారా నిర్దోషత్వం, పావిత్ర్యం, సులభ సాంద్రతను మానవాళికి బోధిస్తుందని పురాణాలు చెబుతున్నాయి. బాలా త్రిపురసుందరి దేవిని ఆరాధించడం ద్వారా.. విద్యా, బుద్ధి, వాక్చాతుర్యం లభిస్తాయని.. జీవితంలో అడ్డంకులు తొలగిపోతాయని.. కుటుంబంలో సౌఖ్యం, శాంతి నెలకొంటుందని.. ఆధ్యాత్మిక సాధనలో ఉన్నవారికి సత్వర సాఫల్యం వస్తుందని భక్తుల విశ్వాసం.బాలా త్రిపురసుందరి రూపం మనకు ఒక శాశ్వత సందేశం ఇస్తుంది. శక్తి వయసుతో కాక, ఆత్మస్వరూపంతో నిర్ణయించబడుతుంది. చిన్నారి రూపంలోనూ మహా శక్తి దాగి ఉంటుందని తల్లి చూపిస్తుంది. ఇది మానవునికి వినయం, పావిత్ర్యం, శక్తి ఈ మూడు ఒకేసారి ఎలా కలిసివుండగలవో బోధిస్తుంది.భక్తుల హృదయాలను ఆకర్షిస్తూ, కరుణాస్వరూపిణిగా కాపాడే బాలా త్రిపురసుందరి దేవి ఆరాధన, నేటికీ విశేషంగా కొనసాగుతోంది. ఆమె అవతారం భక్తులకు ఆధ్యాత్మిక శక్తిని అందించడమే కాక, నిత్యజీవితంలో సౌభాగ్యానికి మార్గదర్శకంగా నిలుస్తోంది. ఇకపోతే అమ్మవారికి పూలతో అర్చన చేయడం ఆనవాయితీ.నవరాత్రి సమయంలో దుర్గాదేవికి ఎర్ర మందార పువ్వులను అర్పిస్తారు. ఎందుకంటే ఎరుపు రంగు ధైర్యం, బలం, శక్తిని సూచిస్తుంది. మందారాన్ని దుర్గాదేవికి ఇష్టమైన పువ్వుగా భావిస్తారు. ఇంకా, ఇది కోరికలను నెరవేరుస్తుందని, విజయం, శ్రేయస్సును తెస్తుందని నమ్ముతారు. ఎరుపు మందార పువ్వు దుర్గాదేవి ఉగ్ర శక్తిని సూచిస్తుంది. ఈ పువ్వును సమర్పించడం వల్ల అమ్మవారు తమకు శక్తిని ప్రసాదిస్తారని భక్తుల నమ్మకం. దుర్గాదేవికి మందార పువ్వును సమర్పించడం ద్వారా, భక్తుల కోరికలు నెరవేరుతాయి. వారు జీవితంలో విజయం పొందుతారు. మందార పువ్వును సమర్పించడం వల్ల కుటు-ంబంలో ఆనందం, శ్రేయస్సు, సంపద, అదృష్టం పెరుగుతాయి. ఈ పువ్వును సమర్పించడం వల్ల ప్రతికూలత తొలగిపోతుంది. ఇంట్లోకి సానుకూల శక్తి వస్తుంది. మందార పువ్వు ప్రేమ, ఆప్యాయతకు చిహ్నం, కాబట్టి దుర్గాదేవికి మందార పువ్వును సమర్పించడం ద్వారా, ఒక వ్యక్తి నిజమైన ప్రేమ, ఆనందాన్ని పొందుతాడు.అమ్మవారిని దర్శించుకునేందుకు క్యూలైన్లలో భక్తులు భారీగా చేరుకున్నారు... పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు.

# దక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీలో ఉద్రిక్తత



పాలకవీడు, సెప్టెంబర్ 22 : సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం భవానిపురంలో గల దక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీలో ఉద్రిక్తత నెలకొంది. ఫ్యాక్టరీలో బీహార్‌కు చెందిన కార్మికుడు ఆదివారం రాత్రి గుండెపోటుతో మృతి చెందాడు. దీంతో బీహార్ కార్మికులంతా సోమవారం ఉదయం ఫ్యాక్టరీ ఆవరణలో ధర్నా చేపట్టారు. స్థానిక పోలీసులు ఫ్యాక్టరీ ఆవరణకు రాగా కార్మికులు ఒక్కసారిగా తిరగబడ్డారు. ఎస్ఐ కోటేశ్, ఇద్దరు పోలీస్ సిబ్బందిపై దాడికి పాల్పడ్డారు. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.

# బాలీవుడ్ నటి జాక్వెలిన్ ఫెర్నాండెజ్‌కు ఎదురుదెబ్బ..

## ఈసీఐఆర్ రద్దు చేసేందుకు 'సుప్రీం' నో..!

న్యూఢిల్లీ: బాలీవుడ్ బ్యూటీ జాక్వెలిన్ ఫెర్నాండెజ్‌కు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఆర్థిక నేరగాడు సుకేశ్ చంద్రశేఖర్ రూ.200కోట్ల మనీలాండరింగ్ కేసులో దాఖలు చేసిన ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్ ను రద్దు చేయాలని కోరుతూ ఆమె దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. జాక్వెలిన్ తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి వాదనలు వినిపించారు. జస్టిస్ దీపాంకర్ దత్తా, అగస్టిన్ జార్జ్ మాసిహ్‌లతో కూడిన ధర్మాసనం.. ఈ దశలో తాము జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. ఇన్‌ఫోర్స్‌మెంట్ కేసు ఇన్ఫర్మేషన్ రిపోర్ట్‌ని రద్దు చేయాలన్న జాక్వెలిన్ విజ్ఞప్తిని తోసిపుచ్చిన ఢిల్లీ హైకోర్టు జూలై 3న ఇచ్చిన ఉత్తర్వు అమలులో ఉంటుందని కోర్టు స్పష్టం చేసింది.ఢిల్లీ పోలీసులు సుకేశ్ చంద్రశేఖర్‌పై కేసు నమోదు చేయడంతో వివాదం మొదలైంది. ఫార్మాస్యూటికల్ కంపెనీ రాన్‌బాక్సీ మాజీ ప్రమోటర్లు శివిందర్ సింగ్, మల్వీందర్ సింగ్ భార్యలను రూ.200కోట్లకుపైగా మోసం చేసినట్లు సుకేశ్‌పై ఆరోపణలున్నాయి. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇఆ) మనీలాండరింగ్ దర్యాప్తును ప్రారంభించి.. ఈసీఐఆర్ దాఖలు చేసింది. దర్యాప్తు సమయంలో శ్రీలంకన్ బ్యూటీ జాక్వెలిన్ పేరు సైతం వెలుగులోకి వచ్చింది. జాక్వెలిన్‌కు సుకేశ్ ఖరీదైన బహుమతులు ఇచ్చినట్లుగా ఈడీ ఆరోపించింది. ఈ క్రమంలో నటిని ఈ కేసులో నిందితురాలిగా చేర్చింది.జాక్వెలిన్ చాలాసార్లు ఈడీ విచారణకు హాజరైంది. అయితే, ఈడీ దాఖలు చేసిన ఈసీఐఆర్ చట్టబద్ధంగా నిలకడగా లేదని.. ఈ కేసులో తనను అనవసరంగా ఇరికించారని జాక్వెలిన్ తన పిటిషన్‌లో పేర్కొంది. తనపై ఉన్న కేసు బలహీనంగానే ఉందని.. దాన్ని కొట్టివేయాలని కోర్టును కోరింది. ఢిల్లీ హైకోర్టు జులైలో జాక్వెలిన్ దాఖలు చేసిన పిటిషన్‌ను తిరస్కరించగా.. సుప్రీంను ఆశ్రయించింది. తాజాగా సుప్రీంకోర్టులో సైతం ఎదురుదెబ్బ తగిలింది. కేసు నుంచి ఉపశమనం లభించకపోవడంతో జాక్వెలిన్‌కు ఇబ్బందులు మరింత తీవ్రమయ్యే అవకాశాలున్నాయి. ప్రస్తుతం విచారణను ఎదుర్కోవాల్సి రానుంది. ఈడీ సేకరించిన ఆధారాల ఆధారంగా నటిపై చచర్యలు తీసుకోనున్నారు. అయితే, జాక్వెలిన్‌కు ఇంకా అప్పీల్, బెయిల్ కోసం కోర్టులను ఆశ్రయించవచ్చని న్యాయ నిపుణులు పేర్కొంటున్నారు.



# 'మీరు వాడుతున్న విదేశీ వస్తువులను వదిలేస్తారా..?'.. ప్రధాని స్వదేశీ వ్యాఖ్యలపై కేజ్రీవాల్ ఫైర్

న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్రమోదీ ఆదివారం సాయంత్రం జాతిని ఉద్దేశించి చేసిన ప్రసంగంలో స్వదేశీ వస్తువులనే వినియోగించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. దీనిపై ఆమ్‌ఆద్మీ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. స్వదేశీ వస్తువులను వినియోగించాలని ప్రజలకు పిలుపు ఇవ్వడానికి ముందు మీరు దాన్ని ఆచరించి చూపాలని వ్యాఖ్యానించారు. ఇప్పుడు మీరు వాడుతున్న విదేశీ వస్తువులను బహిష్కరిస్తారా..? అని ప్రశ్నించారు.ఈ



మేరకు ఆయన తన అధికారిక సోషల్ మీడియా అకౌంట్ ఎక్స్‌లో ఒక పోస్టు పెట్టారు. 'ప్రధాని గారూ, ప్రజలు స్వదేశీ వస్తువులను వినియోగించాలని మీరు కోరుతున్నారు. మీరు మీకుగా స్వదేశీ వస్తువులను వినియోగించడం మొదలుపెడుతారా..? మీరు రోజూ తిరుగుతున్న విదేశీ విమానాన్ని వదిలేస్తారా..? రోజంతా మీరు వినియోగిస్తున్న విదేశీ వస్తువులను విడిచిపెడుతారా..?' అని ప్రశ్నించారు.అంతేగాక.. 'దేశంలో ఉన్న నాలుగు అమెరికా కంపెనీలను మీరు మూసేస్తారా..? డొనాల్డ్ ట్రంప్ భారత్‌ను, భారత ప్రజలను రోజూ అవమానిస్తున్నారు. మీరు ఏమీ చేయలేరా..? ప్రజలు వారి ప్రధాన మంత్రి నుంచి చర్యలు కోరుకుంటున్నారు. ఉపదేశాలు కాదు' అని కేజ్రీవాల్ వ్యాఖ్యానించారు. అంతకుముందు ఆప్ ఎంపీ సంజయ్ సింగ్ కూడా ప్రధాని స్వదేశీ వ్యాఖ్యలపై విమర్శలు చేశారు.ప్రధాని నరేంద్రమోదీ ఇటలీ అద్దాలు, స్విట్జర్లాండ్ గడియారం, అమెరికా ఫోన్, జర్మనీ కార్లు, విదేశీ బ్రాండ్లకు చెందిన దుస్తులు, ఇతర వస్తువులను వాడుతున్నారని.. కానీ ప్రజలకు మాత్రం ఇప్పటికీ ఆయన స్వదేశీ వస్తువులనే వాడాలని చెబుతున్నారని సంజయ్ సింగ్ విమర్శించారు.

# విజయ్ ర్యాలీకి వచ్చిన జనాల గురించి కమల్ హాసన్ కామెంట్స్



చెన్నై: మక్కల్ నీది మయ్యం పార్టీ వ్యవస్థాపకుడు కమల్ హాసన్ తాజాగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాజకీయ నాయకుడు ఎంత పెద్ద జనసమీకరణ చేసినా, ఆ జనం అంతా ఓట్లుగా మారరని అన్నారు. ఈ విషయం తనకూ, ఇటీవల రాజకీయాల్లోకి వచ్చిన నటుడు విజయ్‌కి కూడా వర్తిస్తుందన్నారు. విజయ్ నాయకత్వంలోని తమిళగ వెట్రి కళగం పార్టీ ర్యాలీల్లో కనిపిస్తున్న భారీ జనం గురించి మీడియా అడిగిన ప్రశ్నలకు కమల్ ఈ సమాధానం చెప్పారు.మళ్లీ విజయ్ గురించి అని ప్రత్యేకంగా అడిగితే అందరికీ వర్తిస్తే విజయ్‌ని ఎలా మినహాయించగలమని కమల్ అన్నారు. భారతదేశంలోని అందరు నాయకులకూ ఇది వర్తిస్తుందని స్పష్టం చేశారు. జనాలను ఆకర్షించడం వేరు, ఆ జనం ఓట్లుగా మారడం వేరని కమల్ తనదైన శైలిలో స్పష్టం చేశారు.విజయ్‌కి రాజకీయాల్లో ఎలాంటి సలహా ఇస్తారని అడిగితే, కమల్ చాలా సింపుల్‌గా సమాధానమిచ్చారు. సరైన మార్గంలో నడవండి, ధైర్యంగా ముందుకు సాగండి, ప్రజలకు మంచి చేయాలని సూచించారు. ఇది నా సలహా. ఇది అందరి నాయకులకూ వర్తిస్తుందన్నారు. రాజకీయాల్లోనే కాదు, సినిమా రంగంలోనూ విమర్శలు సర్వసాధారణమని, కొత్తగా వచ్చే నటులను కూడా చాలామంది విమర్శిస్తారని కమల్ గుర్తు చేశారు.ఇదిలా ఉంటే విజయ్ ర్యాలీలపై డీఎంకే పార్టీ నేతలు ఇప్పటికే పెద్ద ఎత్తున విమర్శలు చేశారు. విజయ్ ర్యాలీల్లో కనిపిస్తున్న జనం ఓట్లుగా మారరని అంటున్నారు. ఈ విమర్శలకు విజయ్ తనదైన స్టైల్‌లో సమాధానమిచ్చారు. సెప్టెంబర్ 20న తిరువారూర్‌లో జరిగిన ర్యాలీలో విజయ్ జనాలను ఉద్దేశించి, ఈ గుండెలు ఖాళీగా ఉన్నాయా ఈ జనం ఓట్లు వేయరా అని అడిగారు.దానికి జనం గట్టిగా విజయ్ అంటూ అరుపులు చేశారు. ఈ సందడి చూస్తే జనం ఎంఐకి ఓటేసేందుకు సిద్ధంగా ఉన్నట్టే కనిపిస్తోంది. విజయ్ ఈ సందర్భంగా జనాలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎంఐ లక్ష్యం నిజమైన ప్రజాస్వామ్యంతో కూడిన పాలనను తీసుకురావడమేనని పేర్కొన్నారు.రాజకీయాల్లో జనాలను ఆకర్షించడం ఒక ఎత్తైతే, వాళ్లను ఓట్లుగా మార్చడం మరో ఎత్తు. కమల్ అన్నట్టు, ఈ రూల్ అందరికీ వర్తిస్తుంది. విజయ్ ఈ ఛాలెంజ్‌ని ఎలా అధిగమిస్తాడో చూడాలి మరి. రాజకీయాల్లో కొత్తగా అడుగుపెడుతున్న విజయ్‌కి ఇది ఒక పెద్ద పరీక్షే. దీనిపై మీరు ఏం అనుకుంటున్నారో కామెంట్ రూపంలో తెలియజేయండి మరి.

# ఎక్కని ప్రయాణికుడు.. వెనక్కి వచ్చిన ఎయిర్ ఇండియా విమానం




న్యూఢిల్లీ/ లండన్: బోర్డింగ్ పాస్ జారీ చేసిన ఒక ప్రయాణికుడు విమానం ఎక్కలేదు. ఆ విమానం టేకాఫ్ కోసం ట్యాక్సీవే వద్దకు వెళ్తుండగా సిబ్బంది ఈ విషయాన్ని గమనించారు. ఈ నేపథ్యంలో ఎయిర్ ఇండియా విమానాన్ని తిరిగి వెనక్కి తెచ్చారు. సెప్టెంబర్ 21న లండన్‌లోని హీత్రూ విమానాశ్రయం నుంచి ఢిల్లీ వెళ్లే ఎయిర్ ఇండియా విమానం షెడ్యూల్ కంటే 45 నిమిషాలు ఆలస్యమైంది.కాగా, టేకాఫ్ కోసం ఏఐ 162 విమానం టాక్సీవే వైపు వెళ్లింది. ఇంతలో బోర్డింగ్ పాస్ జారీ చేసిన ఒక ప్రయాణికుడు విమానం ఎక్కలేదని సిబ్బంది దృష్టికి వచ్చింది. దీంతో ఆ విమానాన్ని తిరిగి ఎయిర్‌పోర్ట్ టెర్మినల్ వద్దకు మళ్లించారు.మరోవైపు ప్రామాణిక భద్రతా ప్రోటోకాల్ ప్రకారం ఆ ప్రయాణికుడి లగేజ్‌ను ఆఫ్‌లోడ్ చేయడానికి విమానం వెనక్కి వచ్చిందని ఎయిర్ ఇండియా ప్రతినిధి తెలిపారు. ఆ తర్వాత కొంత ఆలస్యంగా హీత్రూ ఎయిర్‌పోర్ట్ నుంచి బయలుదేరినట్లు చెప్పారు.కాగా, బోర్డింగ్ పాస్ స్కాన్ చేసిన తర్వాత ఆ ప్రయాణికుడు పొరపాటున డిపార్చర్ గేటు వైపు కాకుండా ఎరైవల్స్ గేట్ వద్దకు వెళ్లినట్లు ఎయిర్ ఇండియా ప్రతినిధి వివరించారు. ఈ నేపథ్యంలో ఆ ప్రయాణికుడ్ని ప్రశ్నించేందుకు ఎయిర్‌పోర్ట్ భద్రతా సిబ్బంది అదుపులోకి తీసుకున్నట్లు వెల్లడించారు.

# సొమాలియా వెళ్లే నౌకలో మంటలు.. లోడ్ చేసిన బియ్యం బస్తాలు ఆహుతి



అహ్మదాబాద్: గుజరాత్‌లోని పోర్‌బందర్ నుంచి సొమాలియా వెళ్లే నౌకలో మంటలు చెలరేగాయి. సుభాష్ నగర్ జెట్టీ వద్ద లంగరు వేసిన కార్గో షిప్‌లో సోమవారం ఉదయం మంటలు వ్యాపించాయి. దీంతో మూడు అగ్నిమాపక వాహనాలు అక్కడకు చేరుకున్నాయి. నౌకలో చెలరేగిన మంటలను ఆర్పేందుకు ఫైర్ సిబ్బంది ప్రయత్నించారు.కాగా, జామ్‌నగర్‌లోని హెచ్‌ఆర్‌ఎం అండ్ సన్స్ కంపెనీకి చెందిన ఈ నౌకలో బియ్యం బస్తాలు లోడ్ చేశారు. ఈ బస్తాలకు మంటలు వ్యాపించడంతో తీవ్రమయ్యాయి. ఈ నేపథ్యంలో ఆ కార్గో షిప్‌ను సముద్రంలోకి లాక్కెళ్లారు.మరోవైపు బియ్యం లోడ్ ఉన్న ఆ నౌక సొమాలియాలోని బొసాసోకు వెళ్లాల్సి ఉన్నదని అధికారులు తెలిపారు. అందులో మంటలు చెలరేగిన సంఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. మరోవైపు ఆ నౌక నుంచి మంటలు ఎగసిపడుతున్న వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

# శ్రీశైలం ప్రాజెక్టుకు భారీ వరద- పది గేట్లు ఎత్తివేత

నాగర్ కర్నూల్: శ్రీశైలం ప్రాజెక్టుకు భారీ వరద ప్రవాహం కొనసాగుతోంది. దీంతో రెండు లక్షల 37 వేల క్యూసెక్కుల నీరు శ్రీశైలం ప్రాజెక్టులో చేరడంతో 10 గేట్లను 10 అడుగుల మేర ఎత్తి దిగువ నాగార్జునసాగర్ వైపుకు 2 లక్షల 2 వేల క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. విద్యుత్ ఉత్పత్తి ద్వారా 65 వేల క్యూసెక్కుల నీటితో పాటు మొత్తం సాగర్ వైపుకు మొత్తం 2లక్షల75 వేల క్యూసెక్కుల నీటిని వదిలారు. ఎగువ కర్ణాటక, మహారాష్ట్రలలో భారీ వర్షాలు కురవడంతో కృష్ణా నది పొంగి ప్రవహిస్తోంది. కృష్ణా నది నుంచి జూరాలకు 2 లక్షల ఇరవై వేల క్యూసెక్కుల ఇన్ ఫ్లో కొనసాగుతుంది.జూరాల 29 గేట్లను ఎత్తి శ్రీశైలం వైపుకు రెండు లక్షల పైచిలుకు క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. విద్యుత్ ఉత్పత్తి ద్వారా మరో 24 వేల క్యూసెక్కులను వదులుతున్నారు. సుంకేసుల బ్యారేజ్ కి తుంగభద్రా నది నుంచి పదివేల క్యూసెక్కుల ఇన్ ఫ్లో వస్తుండడంతో రెండు గేటును ఎత్తి 6 వేల700 క్యూసెక్కులను వదులుతున్నారు. శ్రీశైలం జలాశయానికి ఈ ఏడాది మే మాసం నుంచి ఇప్పటివరకు వరద ప్రవాహం కొనసాగుతుంది. దీంతో నిరంతరాయంగా హెచ్చు తగ్గుల మధ్య శ్రీశైలం ప్రాజెక్ట్ గేట్లను ఎత్తి దిగువకు నీటిని వదులుతున్నారు.



# అర్జీ దారులను పదే పదే తిప్పించుకోవద్దు

**చేయగలిగిన సమస్యలను వెంటనే పరిష్కరించాలి**

**ప్రజల నుండి పాజిటివ్ స్పందన వచ్చేలా ప్రభుత్వ సేవలు అందించాలి**

**హాస్టల్స్, స్కూల్స్, అంగన్వాడీ కేంద్రాల్లో మెనూ ప్రకారం ఆహారాన్ని అందించాలి**



కర్నూలు(విజయసారథి):అర్జీ దారులను పది సార్లు తిప్పించుకోవద్దని, చేయగలిగిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ – పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు.ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్థిక సంబంధం కాని సమస్యలు, చేయగలిగిన సమస్యల పరిష్కారం లో ఏ మాత్రం జాప్యం చేయకూడదని అధికారులను ఆదేశించారు. ఎంతో దూరం నుండి వస్తారని, ఒక రోజు కూలీ వదులుకుని వచ్చే వారు ఉంటారు కాబట్టి అధికారులు సమస్యల పరిష్కారం లో శ్రద్ధ చూపించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఎక్కువ కేసులు రీ ఓపెన్ అవుతున్నాయని, అర్జీ దారునితో వ్యక్తిగతంగా మాట్లాడితే సమస్య నాణ్యతగా పరిష్కారం అవుతుందని, రీ ఓపెన్ కాదని సూచించారు. ఎప్పటికప్పుడు వచ్చిన అర్జీలను వెంటనే ఓపెన్ చేసి చూడాలని, వచ్చిన అర్జీలను గడువు లోపు నాణ్యతతో పరిష్కరించి ఎండార్స్మెంట్ సంబంధిత అర్జీదారుడుకి అర్థమయ్యే రీతిలో వివరంగా చెప్పాలని సూచించారు. కింద స్థాయి అధికారులకు





వదలిపెట్టకుండా, జిల్లా అధికారి స్వయంగా అర్జీ దారులతో మాట్లాడి విషయం వివరిస్తే కేసులు రీఓపెన్ అవ్వవు అని కలెక్టర్ తెలిపారు.వివిధ ప్రభుత్వ సేవలకు సంబంధించి జిల్లాలో ఐవిఆర్ఎస్ ఫీడ్ బ్యాక్ బాగోలేదని, ఇందులో పురోగతి తీసుకొని రావాలన్నారు. ప్రజలు సంతృప్తి చెందే విధంగా సర్వీస్ లు బాగా ఇవ్వాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఎక్కడైనా ఏదైనా ఫిర్యాదులు వస్తే వాటిని వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.సీఎంఓ, డిప్యూటీ సీఎం, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ గారి నుండి వచ్చే ఫిర్యాదులను గడువు లోపు పరిష్కరించాలన్నారు.పాఠశాలలో, వసతి గృహాలలో, అంగన్వాడీ కేంద్రాలలో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం నాణ్యతతో పెట్టాలన్నారు. ఏఎన్ఎమ్ లు విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు చేయడం లాంటివి పక్కాగా జరగాలన్నారు..వసతి గృహాల డోర్లకి మెష్ లు వేయించాలన్నారు. టాయిలెట్స్ ఏమైనా మరమ్మతులు ఉంటే అందుకు సంబంధించిన ప్రతిపాదనలను వెంటనే సిద్ధం చేసి పంపాలని కలెక్టర్ వసతి గృహాల అధికారులను ఆదేశించారు. వసతి గృహాల వద్ద ముళ్ళ పొదలు లేకుండా క్లీన్ చేయించాలని కలెక్టర్ డిపిఓ ను ఆదేశించారు.వసతి గృహాల బయట లైటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. పిల్లలతో బట్టలు ఉతికించకూడదని, వాషింగ్ మెషీన్ లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.భోజనం నాణ్యతతో లేదు అనే ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలన్నారు.ఓవర్ హెడ్ ట్యాంకులను 15 రోజులకు ఒకసారి శుభ్రం చేయాలన్నారు.శుభ్రం చేసిన తేదీని కూడా సంబంధిత ట్యాంక్ వద్ద బోర్డు లలో రాయాలని కలెక్టర్ తెలిపారు.ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు 24 గంటలు రోగులకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్యం అందించాలన్నారు. ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డ్స్ మెయింటైన్ చేయాలన్నారు. మందులు, పరీక్షలు ఆసుపత్రిలోనే చేయాలని, బయటికి పంపించకూడదన్నారు.తాగు నీటికి క్లోరినేషన్ పరీక్షలు చేయించాలని, త్రాగునీటి పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ని ఆదేశించారు.త్రాగునీటి పైపులైన్ లు గ్రామాల్లో ఏ విధంగా ఉన్నాయి, నీరు కలుషితం అవుతోందా అని వెరిఫై చేసుకోవాలన్నారు.మండల స్పెషల్ అధికారులు గ్రామాలను సందర్శించినప్పుడు అక్కడ ఉన్నటువంటి సమస్యలు ఏ విధంగా పరిష్కరించాలి అనేదానిపైన రెండు రోజులపాటు వర్క్ షాప్ నిర్వహించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ పథకం కింద ఆర్డబ్ల్యూఎస్ వారు టాయిలెట్ కాంప్లెక్స్ లు నిర్మిస్తున్నారన్నారు.. డిఎంహెచ్ఓ, బీసీ, సోషల్ వెల్ఫేర్, టూరిజం, కార్పొరేషన్ తదితర శాఖలు శానిటరీ కాంప్లెక్స్ లు అవసరం అయితే శుక్రవారం నాటికి ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ జిల్లా అధికారులను ఆదేశించారు.వివిధ శాఖల అధికారులు ఇంటర్ డిపార్ట్మెంట్ సమస్యలు లేకుండా కో ఆర్డినేషన్ తో పరిష్కరించుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, స్పెషల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, హౌసింగ్ పీడి చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కొండయ్య, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## కర్నూలు లో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు భవనాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి



కర్నూలు(విజయసారథి):కర్నూలు లో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు భవనాలను జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి పరిశీలించారు.సోమవారం నగరం లోని మారుతి మెగా సిటీ సమీపంలో ఉన్న ప్రతిభ స్కూల్, నన్నూరు టోల్ గేట్ సమీపంలో ఉన్న ఎస్.వి.ఈ.ఎస్ ఒకేషనల్ కాలేజీ భవన సముదాయాన్ని కలెక్టర్ పరిశీలించారు. హైకోర్ట్ బెంచ్ ఏర్పాటు నేపథ్యంలో ప్రతిభ స్కూల్, ఎన్.వి.ఈ.ఎన్ ఒకేషనల్ కాలేజీ లో కలియ తిరిగి భవనాలను పరిశీలించారు.మ్యాపుల ద్వారా ఎన్ని భవనాలు ఉన్నాయి,విస్తీర్ణం ఎంత ఉందని చూశారు. అధికారులతో మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు.ఈ పర్యటన లో కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, ఆర్ అండ్ బి ఎస్ ఈ మహేశ్వర్ రెడ్డి,ఆయా మండలాల తహసీల్దార్ లు పాల్గొన్నారు.

## డీలర్ సోదరులకు ఎరువు మందులు అవగాహన

సి బెళగల్(విజయసారథి):సి బెళగల్ మండలంలోని అన్ని గ్రామాల ఎరువు పురుగు మందుల దుకాణదారులకు మండల వ్యవసాయ అధికారి జి మల్లేష్ కుమార్ ఈ సమావేశాన్ని నిర్వహించడం జరిగినది. డీలర్ సోదరులతో మాట్లాడుతూ తప్పనిసరిగా అందరూ నానో యూరియా మరియు నానో డిఏపి వాడకాన్ని రైతులకు అవగాహన కల్పిస్తూ రైతులకు తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీలర్లకు వ్యవసాయ అధికారి సలహా సూచనలు తెలిపారు. ఎరువు, పురుగు మందులను ఎమ్మార్పీ ధరల కన్నా అధికంగా అమ్మిన వారిపై చర్యలు తీసుకోబడునని తెలియజేశారు. రైతులకు నాణ్యమైన ఎరువులు అందించాలని అదేవిధంగా రైతులు బిల్లు రసీదు తప్పకుండా ఇవ్వాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది మరియు డీలర్ సోదరులు పాల్గొన్నారు.



## ప్రాజెక్టుల కోసం అవసరమైన భూసేకరణ ప్రతిపాదనలు సమర్పించండి

**జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి**

నంద్యాల(విజయసారథి):జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పారిశ్రామిక ప్రాజెక్టులు, విద్యాసంస్థలు, సంక్షేమ వసతి గృహాలు, రోడ్లు?భవనాల నిర్మాణం వంటి పనులకు అవసరమైన భూసేకరణ ప్రక్రియకు సంబంధించి ప్రతిపాదనలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో అర్జీల స్వీకరణ అనంతరం నిర్వహించిన సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ భూసేకరణకు సంబంధించి ప్రతి ప్రాజెక్టుకు ఎంత భూమి అవసరమవుతుందో సంబంధిత శాఖలు స్పష్టమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలన్నారు. ప్రాజెక్టుల వారీగా అవసరమైన భూముల వివరాలను సిద్ధం చేయడంలో ఆలస్యం జరిగితే సంబంధిత శాఖలపై బాధ్యత ఉంటుందన్నరు. భూసేకరణకు సంబంధించి పబ్లిక్ హెల్త్ శాఖకు ఆళ్లగడ్డ, నందికొట్కూర్లలో ఎస్టిపిసి ప్రాజెక్టు యుఐడిఎఫ్ స్కీం కింద రెండెకరాలు, గృహ నిర్మాణాలకు పట్టణ ప్రాంతాలలో వంద ఎకరాలు, బనగానపల్లెలో ఎంజెపి స్కూల్, ఆళ్లగడ్డ పట్టణంలో



బాలుర వసతి గృహానికి 50 సెంట్లు, బాలికల వసతి గృహానికి 50 సెంట్లు, నంద్యాల పట్టణంలోని బీసీ భవన్‌కు 50 సెంట్లు, డోన్, బనగానపల్లె, కోవెలకుంట్ల, శ్రీశైలంలోని ఆరు సంక్షేమ వసతి గృహాలకు ఒక్కొక్కటికి 50 సెంట్లు చొప్పున, ఖజానా శాఖకు ఆర్థిక సమీకృత భవనానికి 50 సెంట్లు, అవుట్డోర్ స్టేడియానికి 15 ఎకరాలు, నియోజకవర్గాలలో పశువుల వసతి గృహాలకు అవసరమైన భూములు, ఆళ్లగడ్డలో వంద పడకల ఆసుపత్రికి రెండు ఎకరాలు, డోన్‌లో వంద పడకల ఆసుపత్రికి మరో రెండు ఎకరాలు, పిన్నాపురం, యు.బల్లవరం, బిల్లేలాపురం, కానాల స్కూళ్లకు ఒక్కో స్కూలుకు 5 ఎకరాలు చొప్పున, రెసిడెన్షియల్ హాస్టళ్లకు అల్లూరులో పది ఎకరాలు అవసరమని సంబంధిత శాఖలు సూచించిన నేపథ్యంలో ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ మేరకు భూకేటాయింపు రిక్విజిషన్ అనెక్సర్-11 రూపంలో సంబంధిత శాఖల ప్రిన్సిపల్ సెక్రటరీల ద్వారా ప్రతిపాదనలు రావాలని ఆమె ఆదేశించారు. భూముల ఫీజిబిలిటీని బట్టి ఆర్డీవోలు, తహసీల్దార్లు తనిఖీలు నిర్వహించి 26 డాక్యుమెంట్లతో కూడిన నివేదికను సమర్పిస్తే ప్రతిపాదనలు ల్యాండ్ మేనేజ్మెంట్ అథారిటీకి పంపిస్తామని కలెక్టర్ తెలిపారు. అనంతరం క్యాబినెట్ ఆమోదం, జీఓ వెలువడిన తరువాత భూములను సంబంధిత శాఖలకు కేటాయిస్తామని వివరించారు. పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలు, కంప్రెస్డ్ బయోగ్యాస్ వంటి ప్రాధాన్యత ప్రాజెక్టులకు అడ్వాన్స్ పొజిషన్ ఇస్తామని, జీఓ వెలువడిన తర్వాతే సంబంధిత భూములను స్వాధీనం చేయడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, డిఆర్ఓ రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సామాన్య భక్తులకు దర్శన భాగ్యం

**క్యూఆర్ కోడ్ ద్వారా సమస్యలు ఆరా**

**ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ**

విజయవాడ,సెప్టెంబర్22: భక్తుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకోవడం కోసం ఏర్పాటు-చేసిన క్యూఆర్ కోడ్ ద్వారా అభిప్రాయాలను... సమస్యలను తెలుసుకుని ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ అన్నారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో తొలిరోజు సోమవారం ఆయన వినాయకుని గుడి ప్రారంభం నుంచి చిన్న ఇంద్రకీలాద్రి రాజగోపురం వరకు కాలినడకన సామాన్య భక్తుల క్యూలైన్ ద్వారా నడిచి వచ్చి భక్తుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పసి పిల్లలకు పాల లభ్యత, మంచినీరు, పారిశుద్ధ్య ఏర్పాట్లు-వంటి అంశాలను పరిశీలించారు. 15 నిమిషాలలో తాను నడక దారిన చిన రాజగోపురం చేరుకున్నానన్నారు. సాధారణ భక్తుల సంతృప్తికర దర్శనం కోసం జిల్లా యంత్రాంగం చేసిన ఏర్పాట్లు- బాగున్నాయని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. ఉదయం ఏడున్నర గంటలకు ప్రారంభమైన దర్శనం మధ్యాహ్నానికి 20,000 మంది పైగా దర్శనం చేసుకున్నారని తెలిపారు. భక్తులు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు పడకుండా చాలా ఆహ్లాదకర వాతావరణంలో, ఆధ్యాత్మిక వాతావరణంలో దర్శనం చేసుకుంటున్నారన్నారు.

## కారుణ్య నియామకాల ఉత్తర్వులను అందజేసిన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



అనంతపురం(విజయసారథి):విధి నిర్వహణలో పలు కారణాలవల్ల మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ ఉత్తర్వుల ను అందజేశారు.సోమవారం కలెక్టరేట్ లో ఐసిడిఎస్ శాఖలో డ్రైవర్ గా మృతి చెందిన వెంకటరమణ కుమారుడు రంగనాథ్ కు జూనియర్ అసిస్టెంట్ గా పోలీస్ శాఖలో ఉద్యోగం కల్పించారు. అలాగే వీఆర్వో గ్రేడ్ 2 గా మృతి చెందిన సుధాకర్ రెడ్డి సతీమణి సుశీలమ్మకు విభిన్న ప్రతిభావంతుల శాఖలో ఓ .ఎస్ .డి. గా ప్రభుత్వ ఉద్యోగం లభించింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఉద్యోగాలు పొందిన వారికి అభినందనలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ ప్రజలకు శాఖపరంగా మంచి సేవలు అందించి వారి మన్ననలు అందుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయన్ శర్మ డిఆర్ఓ మలోలా తదితరులు పాల్గొన్నారు.

## సమాధుల తోటను అభివృద్ధి చేసి చూపిస్తాం

**జిల్లా క్రైస్తవ సంక్షేమ మైనారిటీ కమిటీ**



శ్రీకాకుళం(విజయసారథి):సమాధుల తోటను అభివృద్ధి చేసి చూపిస్తామని, జిల్లా క్రైస్తవ సంక్షేమ మైనారిటీ కమిటీ సభ్యుల బృందం తెలిపారు. కమిటీ సభ్యుల బృందం ఒక ప్రకటనలో మాట్లాడుతూ గత 15 సంవత్సరాలనుండి కమిటీ పేరు చెప్పుకుంటూ, సమాధుల తోటను అభివృద్ధి చేయకుండా, ప్రభుత్వం ఇచ్చిన స్థలాన్ని, నగరంలో అన్ని సంఘాలకు బాధ్యతను అప్పగిస్తే, కొంతమంది స్వార్థపరులు పదివేల రూపాయల నుండి, ఇరవైఐదువేల వరకు వసూలు చేశారని, కనీసం వాటి లెక్కలు కూడా లేకపోవటం ఆచ్చర్యమన్నారు. విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగి, పాస్టర్ నవీన్ సమాధులతోటను ఎటువంటి అభివృద్ధి చేయక కాలయాపన చేసి, సుమారు 300 బారియల్ స్థలాల నుంచి, 25 లక్షలు పెద్ద మొత్తంలో వసూలు చేసి కబ్జా చేశారన్నారు. పాస్టర్ నవీన్ కుమార్ తానే బరియల్ గ్రౌండ్ సెక్రటరీగా, ట్రెజరర్ గా బాధ్యతలు నిర్వహించి పేదవాళ్ళకి కనీసం గౌరవం లేకుండా చేశారని, పేదవానికి ఒకలా, ధనవంతులకు ఒకలా పక్షపాతం చూపిస్తూ సమాజంలో ప్రభుత్వం ఇచ్చిన స్థలాన్ని ఇష్ట రాజ్యానికి వాడుకోవడం వలన, ఈరోజు జిల్లాలో ఉండే క్రైస్తవ సంఘకాపరులు, సంఘస్తులు, సంఘ పెద్దలు, విశ్వాసులు తిరగబడి ప్రశ్నిస్తున్నారన్నారు. అన్నిటిని ఎదురిస్తామని, క్లీన్ అండ్ గ్రీన్ భాగంగా ఈరోజు సుమారు 80 మొక్కలను రోడ్లకి ఇరువైపులా నాటడం జరిగిందని, ముఖ్యమంత్రి ఇచ్చిన పిలుపుమేరకు క్రైస్తవ సహోదరులు అందరం కలిసి చేస్తుంటే దానిని వ్యతిరేఖించటం సరైన పద్ధతి కాదన్నారు. ఈ కార్యక్రమంలో నూతన కమిటీ ప్రెసిడెంట్ డిబిడిబి కుమార్, జిల్లా సంక్షేమ క్రైస్తవ సంక్షేమ మైనారిటీ కమిటీ పెద్దలు డివిడివి కుమార్,పాస్టర్ అధికారిజాకబ్, చల్లా కరుణాకర్ ఫాస్టర్, మోహన్ పాస్టర్, మోషే పాస్టర్, జిల్లాలో ఉండే ఇతర పాస్టర్స్, జిల్లా పాస్టర్ ఫెలోషిప్ పెద్దలు, అన్ని సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## ఇంద్రకీలాద్రి శరన్నవరాత్రికి భారీగా ఏర్పాటు

**యాప్‌ను ఉపయోగించుకోవాలన్న ఇవో**

విజయవాడ,సెప్టెంబర్22: విజయవాడ ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ సన్నిధిలో దసరా ఉత్సవాలు సోమవారం నుంచి ప్రారంభం అయ్యాయి. సెప్టెంబరు 22 నుంచి అక్టోబరు 2 వరకూ జరిగే ఈ వేడుకలకు తెలుగు రాష్ట్రాలతోపాటు- దేశ విదేశాల నుంచి కనీసం 18 లక్షల మంది భక్తులు రావొచ్చని అధికారుల అంచనా. 11 రోజుల్లో.. 11 రూపాల్లో అమ్మవారు దర్శనమిస్తారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా అధికారులు పటిష్ఠ ఏర్పాట్లు చేశారు. ఈ ఏడాది వేడుకల నిర్వహణలో సాంకేతికతను పెద్దఎత్తున వినియోగిస్తున్నట్లు ఆలయ ఈవో వి.కె.శీనానాయక్ తెలిపారు. 'దసరా-2025' యాప్‌ను అందుబాటులోకి తెచ్చామని, భక్తులు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. మూలా నక్షత్రం సందర్భంగా సెప్టెంబరు 29న సోమవారం సరస్వతీ దేవి రూపంలో దర్శనమిచ్చే దుర్గమ్మను ముఖ్యమంత్రి చంద్రబాబు మధ్యాహ్నం 3.30 నుంచి 4.30 గంటల మధ్యలో దర్శించుకుంటారు. అదేరోజు రాష్ట్ర ప్రభుత్వం తరఫున పట్టువస్త్రాలు సమర్పిస్తారు. అమ్మవారు సోమవారం బాలా త్రిపురసుందరీ దేవి రూపంలో దర్శనమిచ్చారు. మొదటి రోజు భక్తులను ఉదయం 9 నుంచి రాత్రి 11 గంటల వరకు దర్శనాలకు అనుమతించారు. రెండో రోజు నుంచి తెల్లవారుజామున 4 గంటల నుంచే భక్తులు అమ్మవారిని దర్శించుకోవచ్చు.

PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT UTTEJITHA PRINTERS, H.No.801, BUDHAWARPETA, KURNOO 518001,A.P, PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com